# మనం ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

www.manamepaper.com ఆదివారం | 18 | అక్టోబర్ | 2026 | పేజీలు : 24




## తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే పండుగ బతుకమ్మ



- కలెక్టర్ అంకిత్
- ఐడీఓసీలో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

22 లో

## సీతారామా ప్రాజెక్ట్ టన్నెల్ పనులను పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యే



**సత్తుపల్లి, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** సత్తుపల్లి మండలం యతాలకుంట వద్ద జరుగుతున్న సీతారామ ప్రాజెక్ట్ టన్నెల్ నిర్మాణ పనులను ప్రజాప్రతి నిధులు, ఉన్నతాధికారులు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామ్‌రెడ్డి, శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, నాయకులు డాక్టం దయానంద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మరియు ప్రభుత్వ సీనియర్ అధికారులు పాల్గొని టన్నెల్ పనుల పురోగతిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఇంజనీర్లు, అధికారులతో మాట్లాడి నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్దేశిత గడువులోగా పూర్తిచేసి సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## సీఎంతో మంత్రి తుమ్మల కీలక భేటీ



- రైతు భూమికి భరోసా.. పంటకు రక్షణ
- సీతారామ కాలువలకు పైపులు..
- ఆయిల్‌పామ్ తోటల్లో కవర్డ్ కండక్టర్లు
- సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలు
- 9,767 ఎకరాల భూమి ఆదా..
- భూసేకరణ వ్యయంలో రూ.2,148.74 కోట్ల తగ్గింపునకు అవకాశం

**ఖమ్మం, అక్టోబరు 17(మనం న్యూస్) :** రైతుల భూమిని కాపాడటం.. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ వ్యయాన్ని తగ్గించడం.. ఆయిల్‌పామ్ తోటల్లో విద్యుత్తు ప్రమాదాలను నివారించడం.. దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద గోదావరి జలాలను నిల్వ చేసుకోవడం.. ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధి పనులకు నిధులు సాధించడం లక్ష్యంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలు ప్రతిపాదనలు చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అక్టోబరు 16న రెండు వేర్వేరు లేఖలు అందజేశారు. సీతారామ ఎత్తిపోతల పథకం పంపిణీ కాలువలను సాంకేతికంగా సాధ్యమైన చోట పైపుల వ్యవస్థగా మార్చాలని ఒక లేఖలో కోరగా.. ఆయిల్‌పామ్ తోటల్లో విద్యుత్తు లైన్లను కవర్డ్ కండక్టర్లుగా మార్చేందుకు రాష్ట్రస్థాయి ఉమ్మడి విధానం రూపొందించాలని మరో లేఖలో ప్రతిపాదించారు. అలాగే, దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద ఇసుక బస్తాలతో నీటిని నిల్వ చేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఆమోదించిన కాలువల వ్యవస్థతో పోలిస్తే పైపుల ద్వారా నీటిని పంపిణీ చేయడం వల్ల భూసేకరణ అవసరాన్ని గణనీయంగా తగ్గించవచ్చని మంత్రి వివరించారు. దీనివల్ల సుమారు 9,767 ఎకరాల భూమి ఆదా కావడంతో పాటు భూసేకరణ వ్యయంలో రూ.2,148.74 కోట్ల వరకు తగ్గింపు సాధ్యమవుతుందని అంచనా వేశారు. మరోవైపు ఆయిల్‌పామ్ తోటల్లో చెట్ల ఆకులు విద్యుత్తు తీగలకు తగలడం వల్ల ఏర్పడుతున్న సరఫరా అంతరాయాలు, ప్రమాదాలను నివారించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

**దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద నీటి నిల్వకు తక్షణ చర్యలు**

దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద గోదావరి జలాలను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు ఇసుక బస్తాలతో తాత్కాలికంగా నీటిని నిల్వ చేసే ప్రతిపాదనను మంత్రి తుమ్మల ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆనకట్టపై సుమారు ఒక మీటరు నుంచి మీటరున్నర ఎత్తు వరకు ఇసుక బస్తాలను ఏర్పాటు చేయడం ద్వారా సుమారు ఒక టీఎంసీ నీటిని నిల్వ చేసే అవకాశం ఉందని వివరించారు. దీనివల్ల ప్రస్తుతం గోదావరిలో ప్రవహిస్తున్న నీటిని సాగు, తాగునీటి అవసరాలకు వినియోగించుకోవచ్చని, మూడు జిల్లాలకు తాగునీరు అందించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సుమారు రూ.30 లక్షల వ్యయంతో ఇసుక బస్తాలను ఏర్పాటు చేయవచ్చని, బస్తాల స్థాయి వరకు నీరు చేరిన తర్వాత కూడా ప్రవాహం

- మిగతా 2లో..

## నిర్ణీత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- అర్హులైన ప్రతి ఓటరు వివరాలు జాబితాలో ఉండాలి
- ఎన్నికల అధికారుల సమన్వయంతో ప్రక్రియను వేగవంతం చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 17 (మనంప్రతినిధి) :** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి

- మిగతా 22లో..

## నవంబర్ నాటికి అభివృద్ధి పనులు పూర్తిచేయాలి

- కలెక్టర్ దివాకర టీఎస్
- వివిధ అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**ఖమ్మం, అక్టోబర్ 17(మనం న్యూస్) :** ఖమ్మం నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచడంతో పాటు నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. శనివారం

- మిగతా 2లో..

# సీఎంతో మంత్రి తుమ్మల కీలక భేటీ

## మొదటిపేజీ తరువాయి

కొనసాగితే అదనపు నీరు వాటిపై నుంచి ప్రవహించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ ప్రతిపాదనపై ముఖ్యమంత్రికి వివరించగా, పనులను వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

**ఖమ్మంకు వరాలు కోరిన తుమ్మల**

ఖమ్మం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను మంజూరు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ముఖ్యంగా ఖమ్మం నగరంలో భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పథకాలకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికలను (డీపీఆర్) ఆమోదించి, అవసరమైన నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబరు 9న కల్లూరిగూడెం ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని, ఖమ్మంలో వెలుగుమట్ల హౌసింగ్ మోడల్ కాలనీని ప్రారంభించేందుకు రావాలని ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. ఖమ్మం నియోజకవర్గ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యలను త్వరగా పరిష్కరించి, అర్హులకు స్థలాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**6.74 లక్షల ఎకరాలకు సాగునీటి లక్ష్యం**

సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా పినపాక, కొత్తగూడెం, అశ్వారావుపేట, సత్తుపల్లి, వైరా, ఖమ్మం నియోజకవర్గాల్లో 3,28,853 ఎకరాలకు కొత్తగా సాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మరో 3,45,534 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించాలని ప్రతిపాదించారు. మొత్తంగా 6,74,387 ఎకరా లకు ప్రయోజనం చేకూర్చే ఈ పథకంలో పంపిణీ కాలువల నిర్మాణానికి అవసరమయ్యే భూసేకరణ ప్రధాన సమస్యగా మారుతోందని తుమ్మల తన లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆమోదించిన పంపిణీ కాలువల నిర్మాణానికి సుమారు 11,162 ఎకరాల భూమి అవసరమవుతుందని అంచనా. ఎకరాకు సగటున రూ.22 లక్షల చొప్పున లెక్కిస్తే భూసేకరణకే దాదాపు రూ.2,455 కోట్లు వెచ్చించాల్సి ఉంటుంది. ఇప్పటికే ఆయిల్‌పామ్ వంటి అధిక పెట్టుబడి అవసరమయ్యే పంటలు సాగు చేస్తున్న రైతుల భూములను సేకరించడం మరింత కష్టంగా మారుతోందని వివరించారు. అటవీ ప్రాంతాల్లో అటవీ హక్కుల చట్టం (ఆర్వోఎఫ్ఆర్), పరిహార అడవుల పెంపకానికి సంబంధించిన నిబంధనలు కూడా సవాళ్లుగా ఉన్నాయని పేర్కొన్నారు.

**పైపుల వ్యవస్థతో భారీగా భూమి ఆదా**

తెరిచిన కాలువలు, గురుత్వాకర్షణ ఆధారిత కాలువల స్థానంలో సాంకేతికంగా అనుకూలమైన చోట పైపుల ద్వారా నీటిని సరఫరా చేసే వ్యవస్థను అమలు చేయాలని మంత్రి ప్రతిపాదించారు. ఈ విధానం ద్వారా భూమి అవసరాన్ని 11,162 ఎకరాల నుంచి 1,395 ఎకరాలకు తగ్గించవచ్చని అంచనా. ఫలితంగా సుమారు 9,767 ఎకరాల భూమి రైతులకు అందుబాటులో ఉండటంతో పాటు భూసేకరణ వ్యయంలో రూ.2,148.74 కోట్ల మేర ఆదా సాధ్యమవుతుందని వివరించారు. నీటిపారుదల శాఖ 157వ సాంకేతిక సలహా కమిటీ కూడా సాధ్యమైన ప్రాంతాల్లో పైపుల ఆధారిత పంపిణీ వ్యవస్థను చేపట్టాలని సూచించిన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. భూసేకరణ అవసరం తగ్గితే రైతుల నుంచి అభ్యంతరాలు తగ్గడంతో పాటు భూముల సేకరణ ప్రక్రియ సులభతరమవుతుందని పేర్కొన్నారు. అటవీ భూములు, పరిహార అడవుల పెంపకానికి సంబంధించిన సమస్యలను కూడా కొంతవరకు అధిగమించవచ్చని తెలిపారు.

**నిర్మాణ వ్యయాల తగ్గింపునకూ అవకాశం**

పైపుల వ్యవస్థను అమలు చేయడం వల్ల భూసేకరణతో పాటు కాలువల నిర్మాణానికి సంబంధించిన పలు పనుల్లోనూ వ్యయాన్ని తగ్గించే అవకాశం ఉందని తుమ్మల పేర్కొన్నారు. ప్రస్తుత అంచనాల ప్రకారం మట్టి పనులకు రూ.413.59 కోట్లు, సీసీ లైనింగ్‌కు రూ.523.02 కోట్లు, క్రాస్ డ్రైనేజీ తదితర సీఎంఅండ్‌సీడీ పనులకు రూ.1,078 కోట్లు అవసరమవుతున్నాయని వివరించారు. ఈ నిర్మాణ విభాగాల్లో మార్పుల ద్వారా సుమారు రూ.1,807.82 కోట్ల వరకు ఆదా చేసే అవకాశం ఉందని ప్రతిపాదనలో పేర్కొన్నారు. పైపుల ద్వారా నీటిని సరఫరా చేస్తే నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేయవచ్చని, ధరల పెరుగుదల కారణంగా ప్రాజెక్టు వ్యయం మరింత పెరగకుండా నియంత్రించవచ్చని మంత్రి అభిప్రాయపడ్డారు. నీటి వృథాను తగ్గించడంతో పాటు విద్యుత్తు వినియోగాన్ని కూడా ఆదా చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. సాగునీటి సరఫరా మరింత సమర్థంగా మారితే రైతులు వరి వంటి పంటలతో పాటు అధిక లాభాలు అందించే వాణిజ్య పంటల సాగువైపు మళ్లేందుకు ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు.

**ఆయిల్‌పామ్ తోటల్లో తీగలతో ఇబ్బందులు**

రాష్ట్రంలో అధిక విలువ కలిగిన ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడంలో భాగంగా ప్రభుత్వం ఆయిల్‌పామ్ విస్తరణకు ప్రాధాన్యం ఇస్తోంది. అయితే, ఇప్పటికే ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులతో పాటు కొత్తగా తోటలు ఏర్పాటు చేయాలనుకునేవారికి విద్యుత్తు లైన్లు సమస్యగా మారుతున్నాయని తుమ్మల ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆయిల్‌పామ్ చెట్లు ఎత్తుగా పెరిగిన తర్వాత వాటి ఆకులు, కొమ్మలు బేర్ కండక్టర్లను తాకుతున్నాయి. దీంతో తరచూ విద్యుత్తు లైన్లు ట్రిప్ అవుతున్నాయని, సంబంధిత ఫీడర్లపై ఆధా ఓరపడిన రైతుల పంపుసెట్లతో పాటు ఇతర వినియోగదారులకూ విద్యుత్తు సరఫరా నిలిచిపోతోందని వివరించారు. తీగలు తగలడం వల్ల విద్యుత్తు షాక్‌లు, అగ్నిప్రమాదాల ముప్పు ఏర్పడుతోందని, రైతు ఓలు, వ్యవసాయ కూలీలు, పశువుల భద్రతకు ప్రమాదం పొంచి ఉంటోందని పేర్కొన్నారు. చెట్ల కొమ్మలను తరచూ తొలగించాల్సి రావడంతో విద్యుత్తు పంపిణీ సంస్థలపై నిర్వహణ భారం, పునరావృత వ్యయం పెరుగుతున్నాయని తెలిపారు. ఈ సమస్యపై రైతుల నుంచి ఫిర్యాదులు ఎక్కువవుతున్నాయని, విద్యుత్తు లైన్ల సమస్య ఆయిల్‌పామ్ సాగు విస్తరణపైనా ప్రభావం చూపుతోందని వివరించారు.

**11 కేవీ లైన్లకు కవర్డ్ కండక్టర్లు**

ఆయిల్‌పామ్ తోటల్లోని 11 కేవీ బేర్ కండక్టర్ల స్థానంలో కవర్డ్ కండక్టర్లు ఏర్పాటు చేయాలని తుమ్మల ప్రతిపాదించారు. అవసరమైన ప్రాంతాల్లో తక్కువ వోల్టేజీ (ఎల్‌టీ) లైన్లకు ఏరియల్ బంచ్‌డ్ కేబుళ్లు వినియోగించాలని సూచించారు. దీనివల్ల చెట్ల ఆకులు, కొమ్మలు తీగలను తాకడం వల్ల ఏర్పడే సమస్యలను తగ్గించడంతో పాటు విద్యుత్తు సరఫరా విశ్వసనీయతను మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు. ఈ మార్పులను విడివిడిగా కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధానంతో చేపట్టాలని కోరారు. ఉద్యాన శాఖ, ఇంధన శాఖ, తెలంగాణ ఉత్తర విద్యుత్తు పంపిణీ సంస్థ (టీజీఎన్‌పీడీసీఎల్), తెలంగాణ దక్షిణ విద్యుత్తు పంపిణీ సంస్థ (టీజీఎస్‌పీడీసీఎల్) సమన్వయంతో పనిచేసేలా విధానం రూపొందించాలని సూచించారు.

**కొత్త తోటల అనుమతితోనే ప్రక్రియ ప్రారంభం**

కొత్తగా ఆయిల్‌పామ్ లేదా ఇతర తోటల సాగుకు అనుమతి ఇచ్చే సమయంలోనే సంబంధిత పొలంలో ఉన్న విద్యుత్తు లైన్ల మార్పిడి అవసరాన్ని గుర్తించాలని మంత్రి ప్రతిపాదించారు. ఉద్యాన శాఖ వెబ్ పోర్టల్ ద్వారా వివరాలను సంబంధిత డిస్కంకు పంపాలి. డిస్కం క్షేత్రస్థాయిలో పరిశీలించి, తోట పరిధిలోని అవసరమైన లైన్లకే పరిమితమై అంచనాలు సిద్ధం చేయాలి. ఇప్పటికే మంచి స్థితిలో ఉన్న విద్యుత్తు స్తంభాలు, ఇతర నిర్మాణాలను వినియోగించుకోవడం ద్వారా వ్యయాన్ని తగ్గించాలని సూచించారు. అంచనాలను అదే పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి, తోటకు మంజూరయ్యే బడ్జెట్‌లో లైన్ల మార్పిడి వ్యయాన్ని చేర్చాలని ప్రతిపాదించారు. ఈ విధానం అమలైతే కొత్తగా ఏర్పాటు చేసే తోటల్లోనే విద్యుత్తు లైన్ల మార్పిడి ప్రక్రియను ముందుగానే చేపట్టే అవకాశం ఉంటుంది. దీనివల్ల రైతులు తోటలు వేసిన తర్వాత ఎదుర్కొనే ఇబ్బందులను నివారించవచ్చని పేర్కొన్నారు.

**పాత తోటల్లో దశలవారీగా మార్పులు**

ఇప్పటికే సాగులో ఉన్న ఆయిల్‌పామ్ తోటల్లోనూ విద్యుత్తు లైన్ల సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తుమ్మల సూచించారు. ఉద్యాన శాఖ, విద్యుత్తు పంపిణీ సంస్థలు సంయుక్తంగా సర్వే నిర్వహించి, అవసరమైన మార్పులను గుర్తించాలి. అనంతరం వ్యయ అంచనాలను రూపొందించి, అనుమతుల కోసం పంపి, కాలపరిమితితో దశలవారీగా పనులు చేపట్టాలని ప్రతిపాదించారు. కొత్త తోటలకు అనుమతుల సమయంలోనే లైన్ల మార్పిడిని ప్రణాళికలో చేర్చడం, పాత తోటల్లో ప్రాధాన్య క్రమంలో పనులు చేపట్టడం ద్వారా సమస్యను క్రమబద్ధంగా పరిష్కరించవచ్చని వివరించారు. అనవసరమైన ఛార్జీలు లేకుండా, ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలను సాధ్యమైనంతవరకు వినియోగించుకుంటూ కనీస వ్యయంతో పనులు పూర్తిచేయాలని సూచించారు.

**రైతు సంక్షేమం.. ప్రజాధనానికి పొదుపు**

సీతారామ ప్రాజెక్టులో పైపుల ఆధారిత పంపిణీ వ్యవస్థ, ఆయిల్‌పామ్ తోటల్లో కవర్డ్ కండక్టర్ల ఏర్పాటు, దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద నీటి నిల్వ, ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధి పనులు.. ఈ ప్రతిపాదనలన్నింటి వెనుక ప్రజాప్రయోజనాలే ప్రధానంగా ఉన్నాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. రైతుల భూమిని అనవసరంగా సేకరించాల్సిన పరిస్థితిని తగ్గించడం, సాగునీటి పనులను వేగవంతం చేయడం, విద్యుత్తు ప్రమాదాలను నివారించడం, అందుబాటులో ఉన్న జలాలను సమర్థంగా వినియోగించడం, ప్రభుత్వ నిధులను పొదుపు చేయడం లక్ష్యమని వివరించారు. ఈ ప్రతిపాదనలు అమలైతే సీతారామ ప్రాజెక్టులో భూసేకరణ సమస్యలు తగ్గడంతో పాటు సాగునీటి సరఫరా మెరుగుపడే అవకాశం ఉంటుంది. దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద నీటి నిల్వ ద్వారా మూడు జిల్లాల తాగునీటి అవసరాలకు ప్రయోజనం చేకూరవచ్చు. మరోవైపు ఆయిల్‌పామ్ సాగుదారులకు విద్యుత్తు సరఫరా అంతరాయాలు, ప్రమాదాల ముప్పు తగ్గడంతో పాటు ఖమ్మం నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

**యాతాలకుంట కుంట టన్నెల్ పనులు త్వరగా పూర్తి చేయాలి...**

యాతాలకుంట కుంట టన్నెల్ పనులను త్వరితగతిన పూర్తి చేసి సత్తుపల్లి, వేంసూరు, అశ్వారావుపేట, దమ్మపేట మండలాలకు సాగునీరు, తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ముఖ్యమంత్రిని కోరారు. ఈ ప్రాంతాల రైతులకు సాగునీటి సదుపాయం కల్పించడంతో పాటు ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని వివరించారు.

**సీతమ్మసాగర్ అనుమతులు, జూలూరుపాడు టన్నెల్ పనులను వేగవంతం చేయాలి...**

సీతమ్మసాగర్ ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులను త్వరితగతిన పొందేలా చర్యలు తీసుకుని, ప్రాజెక్టు పనులను ప్రారంభించాలని మంత్రి తుమ్మల కోరారు. అదేవిధంగా జూలూరుపాడు టన్నెల్ పనులను కూడా వీలైనంత త్వరగా ప్రారంభించి, సంబంధిత సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని వేగవంతం చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

# నవంబర్ చివరికల్లా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## (మొదటిపేజీ తరువాయి)

ఖమ్మం కాల్వొడ్డు వద్ద మున్నేరు నదిపై నిర్మాణంలో వున్న తీగల వంతెన పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రఘునాథపాలెం మండలంలోని ప్రభుత్వ వైద్య కళాశాల, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్‌తో కలిసి ఆయా నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. సంబంధిత అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో మాట్లాడి పనుల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను దశలవారీగా పూర్తి చేసేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. కళాశాల ప్రహరీ గోడ, హాస్టల్ భవనాలు, అంతర్గత రహదారులు, ఇతర మౌళిక సదుపాయాల పనులను సమాంతరంగా చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన పనుల విషయంలో అధికారులు సమన్వయంతో వ్యవహరించి, ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను సమకూర్చి ప్రభుత్వ వైద్య కళాశాలను వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భవన నిర్మాణాలతో పాటు విద్యుత్ సరఫరా, తాగునీరు, పారిశుద్ధ్యం, అంతర్గత రహదారులు తదితర మౌళిక సదుపాయాల పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ముందుగా గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్‌కు సంబంధించిన విద్యుత్ పనులను పూర్తి చేసి వినియోగానికి సిద్ధం చేయాలని సూచించారు. అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌తో పాటు మిగిలిన నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. నవంబర్ చివరి నాటికి వైద్య కళాశాలకు సంబంధించిన అన్ని భవనాలను అవసరమైన వసతులతో సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. బాలికల హాస్టల్ నిర్మాణ తుది పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, విద్యార్థినుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని



కలెక్టర్ సూచించారు. హాస్టల్‌లో అవసరమైన మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేసి, విద్యార్థులకు సురక్షితమైన, అనుకూలమైన వాతావరణం కల్పించాలన్నారు. తుది దశలో ఉన్న పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మున్నేరు నదిపై నిర్మిస్తున్న తీగల వంతెన పనులను పరిశీలించిన కలెక్టర్, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వంతెనకు సంబంధించిన తుది దశ పనులన్నింటినీ నవంబర్ నెలాఖరులోగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యత, భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని అధికారులకు సూచించారు. రఘునాథపాలెంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ప్రధాన భవనం, హాస్టల్ భవనాలు, వంటగది, భోజనశాల నిర్మాణాలను నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని మౌళిక వసతులు కల్పించేలా పనులు చేపట్టాలని, నిర్మాణాల నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. నీటి సరఫరా కు సంబంధించి చర్యలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశించిన గడువులోగా నిర్మాణాలను పూర్తి చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్ అండ్ బీ ఎస్ఈ యుగంధర్, రఘునాథపాలెం తహసీల్దార్ శ్వేత, వైద్య శాఖ అధికారులు, అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మనం



ఖమ్మం

ఖమ్మం కార్పొరేషన్- ఖమ్మం అర్బన్ - రఘునాధపాలెం

# జనగణన-2027 ఫేజ్-2 శిక్షణా కార్యక్రమం

## జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్



**ఖమ్మం, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** జనగణన-2027 ప్రక్రియలో భాగంగా జిల్లా పంచాయతీ రీసోర్స్ సెంటర్ భవనంలో చార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు రెండు రోజులు నిర్వహించిన ఫేజ్-2 శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్ అన్నారు. రాబోయే ఫిబ్రవరి 2027లో జరగనున్న జనగణన క్షేత్రస్థాయి విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మాట్లాడుతూ, శిక్షణా తరగతులకు హైదరాబాద్‌లోని సెన్సస్ డైరెక్టరేట్ కార్యాలయం నుండి సెన్సస్ అధికారులు హిమవర్ష, రాజు ముఖ్య శిక్షకులుగా హాజరై, శిక్షణ ఇచ్చినట్లు అన్నారు. జిల్లా పరిధిలోని అన్ని మండలాల తహశీల్దార్ కార్యాలయాలు, మున్సిపాలిటీలు, ఖమ్మం కార్పొరేషన్ పరిధికి చెందిన చార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు జనగణన విధివిధానాలపై సమగ్ర అవగాహన కల్పించినట్లు తెలిపారు. జనగణన-2027 ప్రక్రియ దేశ ప్రగతికి, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు ఎంతో కీలకమైనదని అన్నారు. ఫిబ్రవరి 2027 లో జరిగే జనగణన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో సేకరించాల్సిన వివరాలు, ఫారాల నమోదు, మొబైల్ యాప్ / పోర్టల్ వినియోగం, చార్జ్ రిజిస్టర్ల నిర్వహణ తదితర సాంకేతిక అంశాలపై శిక్షణ ఇచ్చామన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కా ప్రణాళికతో, గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. విధుల నిర్వహణలో ఏవైనా సందేహాలుంటే ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకుంటూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ప్రణాళిక విభాగ అధికారులు, సంబంధిత మండల, మున్సిపల్ చార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# మూలవిరాట్ స్పర్శ దర్శనంతో అమ్మవారి దీవెనలు



**ఖమ్మం, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** ఖమ్మం నగరంలోని శుక్రవారపేటలో శ్రీనిమిషాంబికా దేవి ఆలయంలో దసరా విజయదశమి పర్వదినాన కల్పించే మూలవిరాట్ స్పర్శ దర్శనం వెనుక ఒక విశిష్టమైన ఆధ్యాత్మిక సాంప్రదాయం, శతాబ్దాల నాటి సంస్కృతి, ఒక బలమైన పురాణ చరిత్ర కలిగి ఉంది. దేవాలయ శాస్త్రం ప్రకారం శరన్నవరాత్రుల 9 రోజులు గర్భగుడిలో పీఠాధిపతులు, వేద పండితులు నిరంతరం జరిపే చండీ హోమాలు, మూల మంత్ర జపాలు, లలితా సహస్రనామ కుంకుమార్చనల వల్ల వెలువడే మంత్ర శక్తి అంతా గర్భగుడిలోని మూలవిరాట్ విగ్రహంలో, ఆమె ముందుండే పవిత్ర శ్రీచక్రంలో నిక్షిప్తమవుతుంది. దసరా రోజున ఈ పూజా ఫలం పరాకాష్ఠకు చేరుకుంటుంది. ఆ సమయంలో భక్తులు నేరుగా వెళ్లి అమ్మవారి పాదాలను లేదా శ్రీచక్రాన్ని తమ చేతులతో తాకినప్పుడు, ఆ విగ్రహంలో ఉన్న అత్యంత శక్తివంతమైన పాజిటివ్ ఎనర్జీ దివ్య శక్తి భక్తుల శరీరంలోకి ప్రవేశిస్తుంది. సాధారణ రోజుల్లో భక్తునికి, దేవునికి మధ్య పూజారి ఒక మాధ్యమంగా ఉంటారు. కానీ విజయదశమి నాటి స్పర్శ దర్శనం ద్వారా భక్తులకు తన కష్టాన్ని, బాధను నేరుగా తల్లి పాదాల చెంత చేర్చి, క్షణ కాలంలోనే నిమిషంలోనే మనశ్శాంతిని, కోరికల నెరవేర్పును. నవరాత్రులలో భాగంగా లక్ష్మీ, సరస్వతి, దుర్గా స్వరూపాలుగా పూజలందుకున్న శ్రీనిమిషాంబికా దేవి విజయదశమి నాటికి విజయ ప్రదాయినిగా మారుతుంది. ఆ విజయ సంకేత దినాన భక్తులు ఆమెను తాకి నమస్కరిస్తే రాబోయే ఏడాది పొడవునా ఎలాంటి ఇబ్బందులు, శత్రు పీడలు ఉండవని శతాబ్దాలుగా వస్తున్న నమ్మకం అని ఆలయ చైర్మన్ నామేపల్లి మోహన్ రావు,మరియు భక్తులు తెలిపారు. స్పర్శ దర్శనం రోజున భక్తులు తమ వెంట తెచ్చుకున్న నిమ్మకాయలను అమ్మవారి పాదాల చెంత లేదా శ్రీచక్రంపై ఉంచి, చేతులతో తాకించి తెచ్చుకున్న నిమ్మకాయను ఇంట్లో ఉంచితే దుష్టశక్తులు దరిచేరవని, వ్యాపార సంస్థలలో ఉంచితే లాభాలు వస్తాయని ఈ ఆలయానికి వచ్చే భక్తులు నమ్ముతారు. భక్తులకు ఆ ఒక్క రోజు లభించే స్పర్శ భాగ్యం కోసం దసరా నాడు ఖమ్మం నగరంలోని శుక్రవారపేట లోని శ్రీనిమిషాంబికా దేవి ఆలయం చుట్టూ భక్తులతో కిక్కిరిసిపోతారు .

# రెండు బంగారు పతకాలతో సత్తా చాటిన వేములకొండ చరణ్ గౌడ్

## హైదరాబాదులో జరిగే జాతీయస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు అర్హత




**ఖమ్మం, అక్టోబర్ 17(మనం న్యూస్) :** ఖమ్మం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 15న ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి 20వ జాతీయ అంతర్ జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో వేములకొండ చరణ్ గౌడ్ ప్రతిభ కనబరిచాడు. పెంటాథ్లాన్, 80 మీటర్ల హర్డిల్స్ పోటీల్లో పాల్గొని రెండు బంగారు పతకాలు సాధించాడు. ఈ విజయంతో జాతీయస్థాయి(నేషనల్ ) జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించాడు. వికారాబాద్ జిల్లా సదాశివపేటలోని వోక్సల్ యూనివర్సిటీ ప్రాంగణంలో నవంబర్ 14 నుంచి 16 వరకు జరగనున్న జాతీయస్థాయి(నేషనల్) జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో చరణ్ గౌడ్ పాల్గొననున్నాడు. ప్రస్తుతం చరణ్ గౌడ్ ఖమ్మంలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ అకాడమీలో, సర్దార్ పటేల్ స్టేడియంలో తెలంగాణ సీనియర్ అథ్లెటిక్స్ కోచ్ మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్నాడు. ఖమ్మంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. జిల్లాస్థాయి పోటీల్లో రెండు బంగారు పతకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు అర్హత పొందిన చరణ్ గౌడ్‌ను కోచ్ మహమ్మద్ గౌస్, కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బంది, గ్రామ పెద్దలు అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లోనూ రాణించి ఖమ్మం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# తిరుమల శ్రీ వారిని దర్శించుకున్న ఎంపీ వద్దిరాజు



**ఖమ్మం, అక్టోబర్ 17(మనం న్యూస్) :** తిరుమలలో శనివారం వేకువ జామున శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తలనీలాలు సమర్పించుకుని.. విఐపీ విరామ సమయంలో ప్రోటోకాల్ దర్శనం ముగించుకుని నవరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆరో రోజు ధనుర్బాణదారి అయి, రామావతారం లో హనుమంత వాహనం పై భక్తులను అనుగ్రహిస్తున్న స్వామివారిని దర్శించుకున్నారు. అంతకుముందు శుక్రవారం సాయంత్రం తిరుమల చేరుకొని.. జోరు వానలో లక్ష్మీకాసుల మాలధారిగా గరుడ వాహనంపై విహరించిన శ్రీ మలయప్పస్వామివారిని దర్శించుకుని రవిచంద్ర భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, కరువు, కాటకాలు లేకుండా కాపాడాలని, ముచ్చటగా మూడో సారి కేసీఆర్ గారు ముఖ్యమంత్రి కావాలని ఎంపీ రవిచంద్ర స్వామి వారిని ప్రార్థించారు. శ్రీవారిని దర్శించుకున్న వారిలో ఎంపీ రవిచంద్ర సతీమణి వద్దిరాజు విజయలక్ష్మి, కుమార్తె డాక్టర్ గంగా భవాని, మనువలు సనవ్, సౌరవ్, ప్రీతమ్, నందన్, రిశ్వంత్, ధీరజ్ తదితరులు ఉన్నారు.

# శ్రీ దేవి నవరాత్రుల సందర్భంగా అన్నదానం

## కార్యక్రమాల్లో పాల్గొన్న టీఆర్ఎస్ జిల్లా నాయకులు తోట రామారావు, గోవిందమ్మ



**ఖమ్మం అక్టోబర్ 17(మనం న్యూస్):** శ్రీ దేవి నవరాత్రుల సందర్భంగా ఖమ్మం నగరంలోని 48వ డివిజన్ పరిధిలో వివిధ అమ్మవారి మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో టీఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్ తోట రామారావు, గోవిందమ్మ దంపతులు పాల్గొన్నారు. స్థానిక గణేష్ నగర్, దానవాయిగూడెం పార్క్, దానవాయిగూడెం గ్రామం, ముస్తఫా నగర్‌తో పాటు పలు ప్రాంతాల్లోని అమ్మవారి మండపాలను సందర్శించిన తోట రామారావు, గోవిందమ్మ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులతో కలిసి భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తోట రామారావు గోవిందమ్మ మాట్లాడుతూ శ్రీదేవి నవరాత్రులు భక్తి, ఆధ్యాత్మికత, ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. పండుగల సందర్భంగా నిర్వహించే అన్నదాన కార్యక్రమాలు సేవాభావాన్ని, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. కార్యక్రమాల్లో స్థానిక భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు, డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ ప్రదేశంలో నిత్యం విష్ణు సహస్రనామ పారాయణం



**ఖమ్మం, అక్టోబర్ 17 (మనం న్యూస్):** నగరంలోని కొత్తగూడెం - - అల్లిపురం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజూ ఉదయం 11 గంటలకు వికాస తరంగిణి ఖమ్మం బృందం ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు పోలా శ్రీనివాసరావు తెలిపారు . ఈ నెల 12న ఆలయ శంకుస్థాపన సందర్భంగా ఉదయం 7 నుంచి 9.30 గంటల వరకు సుమారు 200 మంది భక్తులతో 11 సార్లు సహస్రనామ పారాయణం నిర్వహించినట్లు పేర్కొన్నారు . ఆలయ నిర్మాణం పూర్తై విగ్రహ ప్రతిష్ఠ జరిగే వరకు ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని వెల్లడించారు . భక్తులు , ఆసక్తి ఉన్నవారు ఈ సామూహిక పారాయణంలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని కోరారు . పుట్టినరోజులు , వివాహ వార్షికోత్సవాల సందర్భంగా కుటుంబ సమేతంగా పాల్గొనవచ్చని తెలిపారు . ఆసక్తి ఉన్నవారు ఖమ్మం జిల్లా పరిషత్ సెంటర్‌లోని పోలా జ్యూస్ లేదా వికాస తరంగిణి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు .

మనం



# పాలేరు

కూసుమంచి - నేలకొండపల్లి- ఖమ్మం రూరల్ - తిరుమలాయపాలెం

## నూతన ఎస్సై సురేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన

### కొక్కిరేణి సర్పంచ్ కర్నాటి రాజేంద్రప్రసాద్



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ నూతన సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఎస్సై)గా బాధ్యతలు స్వీకరించిన పోగుల సురేష్‌ను కొక్కిరేణి గ్రామ సర్పంచ్ కర్నాటి రాజేంద్ర ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్‌కు శుభాకాంక్షలు తెలియజేసి, పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ మర్యాదపూర్వక భేటీలో గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలు, గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో కొక్కిరేణి గ్రామ ఉపసర్పంచ్ చిర్ర రాములు, వార్డు సభ్యులు గుంతేటి వెంకటేశ్వర్లు, గద్దల వెంకట్రావు, గుగ్గిళ్ల అంబేద్కర్, సిరిగద్దె ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 26న జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి :

### సిఐటియు మండల కన్వీనర్ పడిశాల శేషయ్య



**కూసుమంచి, అక్టోబర్ 16 ( మనం న్యూస్ ) :** భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాదులోనే ఇందిర పార్క్ వద్ద నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ పడిశాల శేషయ్య పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని జుజ్జుల్‌రావుపేట గ్రామంలో జరిగిన సిఐటియు సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను ప్రైవేట్ ఇన్సూరెన్స్ సంస్థలకు కాకుండా నేరుగా కార్మికులకే ఖర్చు చేయాలని, జీవో నెంబర్ 12 ను సవరించే వివాహ, ప్రసూతి, విద్యా, మరణ, సహాయం తదితర ప్రయోజనాలను పెంచాలని, 60 సంవత్సరాలు పైబడిన ప్రతి భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ. 9000 పెన్షన్ ఇవ్వాలని, కార్మికులకు ఉచిత వైద్యం, ఈ ఎస్ ఐ, పి ఎఫ్, భద్రత పరికరాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మల్లెబోయిన వెంకటేశ్వర్లు నాయకులు భక్కతట్ల రమేష్, మల్లెబోయిన వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రక సుబ్లేడులో వెంటనే పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

### హోం శాఖ సెక్రటరీకి ఈ-మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా వినతిపత్రం

### టీజేపీసీ ఖమ్మం జిల్లా చైర్మన్ మందడి ఇజ్రాయిల్



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలం లోని చారిత్రక గ్రామం సుబ్లేడులో నూతన పోలీస్ స్టేషన్‌ను వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని టీ–జేఏసీ ఖమ్మం జిల్లా చైర్మన్, మాజీ సర్పంచ్ మందాడి ఇశ్రాయిల్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర హోం శాఖ సెక్రటరీకి ఈ–మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా వినతిపత్రం పంపినట్లు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెండేళ్ల క్రితమే సుబ్లేడులో పోలీస్ స్టేషన్ మంజూరైనట్లు ప్రకటించినప్పటికీ, ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదని ఆయన పేర్కొన్నారు. సుబ్లేడు, పరిసర గ్రామాల ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ స్టేషన్‌ను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అమరవీరుడు షోయబుల్లాఖాన్ జన్మించిన సుబ్లేడు గ్రామానికి ఎంతో చారిత్రక ప్రాధాన్యత ఉందని, ఆ ప్రాధాన్యతను గుర్తించి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మందాడి ఇశ్రాయిల్ విజ్ఞప్తి చేశారు.

# గుంతలకు కాంక్రీట్‌తో మరమ్మతులు

- ప్రజల భద్రతే లక్ష్యంగా ముందడుగు..
- ప్రమాదాల నివారణకు ప్రత్యేక చొరవ
- ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగిన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం రాజశేఖర్, సర్పంచ్ వీరదాసు వినోద





**తిరుమలాయపాలెం, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** ఖమ్మం నుంచి వరంగల్ వెళ్లే జాతీయ రహదారిపై దమ్మాయిగూడెం గ్రామ సమీపంలో ఏర్పడిన రహదారి గుంతలకు కాంక్రీట్‌తో మరమ్మతులు చేపట్టారు. రహదారిపై పెద్దఎత్తున గుంతలు ఏర్పడటంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడే పరిస్థితులు నెలకొనడంతో పాటు, ఈ మార్గంలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. కొన్ని సందర్భాల్లో ప్రాణనష్టం కూడా సంభవించడంతో రహదారి మరమ్మతుల అవసరం అత్యవసరంగా మారింది. గతంలో గుంతలను మట్టితో పూడ్చినప్పటికీ, కొద్దిరోజులకే మళ్లీ యథాతథ పరిస్థితి ఏర్పడటంతో సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఈసారి కాంక్రీట్‌తో మరమ్మతులు చేపట్టారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని, మానవతా దృక్పథంతో దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, ఉపసర్పంచ్ ఉన్నం రాజశేఖర్, గ్రామ సర్పంచ్ వీరదాసు వినోద ప్రత్యేక చొరవ తీసుకుని మరమ్మతుల పనులను ముందుండి చేయించారు. ప్రజలు నిత్యం ప్రయాణించే ప్రధాన రహదారిపై గుంతల కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటాన్ని గుర్తించి, సంబంధిత అధికారుల చర్యల కోసం ఎదురు చూడకుండా తమ వంతు బాధ్యతగా మరమ్మతులు చేపట్టడం స్థానికంగా అభినందనలు అందుకుంటోంది. రహదారిపై ప్రయాణించే వాహనదారులకు ఇబ్బందులు తగ్గించడంతో పాటు, ప్రమాదాల ముప్పును నివారించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని, ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి దోహదపడతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అయితే, జాతీయ రహదారిపై ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు శాశ్వత మరమ్మతులు చేపట్టి, రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని వాహనదారులు కోరుతున్నారు. ఈ మరమ్మతుల కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వడ్డెబోయిన నరసయ్య, బత్తుల వెంకన్న, పల్లి ఉపేందర్, వినుకొండ గోపాల్, యువజన కాంగ్రెస్ నాయకులు బత్తుల రమేష్, షేక్ నాగుల్ మీరా, మోహన్, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి, వారి భద్రత కోసం స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రజా సేవే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగాలని ఆకాంక్షిస్తున్నారు.



## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలం లోని సుద్దవాగు తండాలో నిర్వహించిన నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ మహోత్సవం, చిన్నారుల చెవులు కుట్టించే వేడుకకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. తండాకు చెందిన బాణోత్ వెంకన్న కుమారుడు చిన్న, కళమ్మ కుమార్తెల చెవులు కుట్టించే వేడుకతో పాటు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను అభినందించి, నూతన గృహంలో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. సొంతింటి కల సాకారం కావడం ప్రతి పేద కుటుంబానికి ఎంతో సంతోషకరమైన విషయం అని, నూతన గృహప్రవేశం కుటుంబంలో కొత్త ఆశలు, ఆనందాలను నింపుతుందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తుల సమక్షంలో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. ఈ కార్యక్రమంలో బాణోత్ రవి (డీలర్), మాల్సూర్, కిషన్, సోమన్న, భాష, జాను, శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ కమిటీ కార్యదర్శి కొత్తపల్లి మల్లయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు దామెర్ల కృష్ణ, గుండాల మహేష్, నల్లగట్టు చంద్రకిరణ్, దోనెపల్లి వినోద్, బండారు గంగరాజు, తవడబోయిన నవీన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే తండా గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకల్లో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం పండుగ వాతావరణంలో సంతోషంగా సాగింది.

## కనకం చిన్న గురవయ్య మృతి..

### పలు పార్టీల నాయకుల నివాళులు

**కూసుమంచి, అక్టోబర్ 17 ( మనం న్యూస్ ) :** ఖమ్మం జిల్లా, కూసుమంచి గ్రామానికి చెందిన కనకం చిన గురవయ్య (85) మృతి చెందారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తుల్లో విషాదం నెలకొంది. చిన గురవయ్య మృతి విషయం తెలుసుకున్న పలు పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కనకం చిన గురవయ్య మనవడు ఆకారపు రవిచంద్ర రాజకీయ, విద్యార్థి ఉద్యమ రంగాల్లో గుర్తింపు పొందారు. గతంలో పీడీఎస్‌యూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన రవిచంద్ర, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఆయన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అనుచరుడిగా ఉన్నారు. తాత కనకం చిన గురవయ్య మృతి రవిచంద్ర కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు సంతాపం వ్యక్తం చేస్తూ, మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# జక్కేపల్లిలో ఘనంగా జరిగిన నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్ ప్రోగ్రాం







**కూసుమంచి, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** భారత ప్రభుత్వం మేరా యువభారత్ ఖమ్మం, ప్రజ్వల యువజన సంఘం ఆధ్వర్యంలో జెక్కేపల్లి గ్రామంలో నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్ ప్రోగ్రాం ఘనంగా జరిగింది, దానిలో భాగంగా ముందుగా స్వామి వివేకానంద ఫోటోకి పూలమాల వేసి వాళ్లను స్మరించుకుంటూ నివాళులర్పించినారు, అనంతరం వక్తలు మాట్లాడుతూ, నేటి యువత మత్తు పదార్థాలు, మారకద్రవ్యాలకు బానిస కాకుండా వాటి బారిన పడి ఇబ్బంది పడే వారికి రియాబిటేషన్ సెంటర్స్ గురించి తెలియ జేసినారు, గ్రామాల్లో యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సామాజిక సేవా కార్యక్రమాలకు ముందుండాలని వక్తలు పిలుపునిచ్చారు, బెల్ట్ షాప్ లేని గ్రామ పంచాయతీగా మన గ్రామాన్ని ముందుకు తీసుకెళ్దామని సర్పంచ్ మాట్లాడారు, యువత అందరూ కూడా మై భారత్ ప్రోగ్రాంలో చురుగ్గా పాల్గొని యువతకు అందిస్తున్నటువంటి పథకాలు కార్యక్రమాలు అన్నిట్లో కూడా ముందుండాలని పిలుపునిచ్చారు, యువతకి వేరే రాష్ట్రాలు, వేరే దేశాలు యూత్ సెక్షన్స్ ప్రోగ్రాం, యూత్ ఇంటర్నేషనల్, యూత్ ఎక్స్ ఎన్ ప్రోగ్రాం అని నైపుణ్యం గల యువతను పంపించడం జరుగుతుంది అన్నారు, వ్యాసరచన అనేక రకాలైనటువంటి యువత కోసం భారత ప్రభుత్వం నిర్వహిస్తుందని, అందులో కూడా 15 సంవత్సరాల నుంచి 29 సంవత్సరాలు లోపు ఉండాలి, యువజన మహిళా సంఘాలకు గూగుల్ లేదా క్రోమ్ లో మై భారత్ రిజిస్ట్రేషన్ చేపించుకోవాలని కోరారు, తద్వారా మై భారత్ డిపార్ట్మెంట్ యువత కోసం ఏమేమి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలుసుకోవడానికి ఇంకా సులువుగా ఉంటుందని తెలిపినారు, డివైఓ డిస్టిక్ యూత్ ఆఫీసర్ యం వెంకట్ రాంబాబు తెలిపారు, యువజన మహిళ సంఘాలు కమ్యూనిటీ సభ్యులు అందరు భాగస్వామిలై మత్తు పదార్థాల వినియోగం వల్ల జరిగే ఆర్థిక, ఆరోగ్య నష్టాన్ని అవగాహన కల్పించే విధంగా ఉండాలని, ఆర్గనైజర్ ప్రజ్వల, యువజన సంఘం అధ్యక్షులు చింతమల పాపయ్య మాట్లాడారు, మత్తు పానీయాలు పదార్దాలు మారకద్రవ్యాలు వినియోగించమని ప్రతిజ్ఞ చేయించి ఫిజికల్ గా పెట్ ఉండాలని, యోగ అలవర్చుకోవాలని, యోగ వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయి అని తెలిపారు, సర్పంచ్, ఉప సర్పంచ్ ని సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఓఎంవెంకట రాంబాబు, గ్రామ సర్పంచ్ తంగెళ్ళ లక్ష్మయ్య , ఉప సర్పంచ్ కె నాగరాణి, పి ఏ సి ఎస్ చైర్మన్ దారా.జయశ్రీ,, ప్రజ్వల, యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య, స్పార్క్ యూత్ అధ్యక్షులు దారా.సందీప్ కుమార్ , యువ సేన యూత్ అధ్యక్షులు దార నరేష్, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ లు ,మాజీ ఎం పి టీ సి , గ్రామ సెక్రెటరీ ,డాక్టర్ ,ఏ ఎన్ ఎం ,అంగన్వాడీ టీచర్ ,గ్రామ దీపిక, ఆశ వర్కర్లు, కె.వెంకటరత్నం ,గ్రామ పెద్దలు ,యువతి, యువకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మనం

పాలేరు

కూసుమంచి - నేలకొండపల్లి- ఖమ్మం రూరల్ - తిరుమలాయపాలెం



## బ్రెయిన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న బాలుడి కల నెరవేర్చిన కేటీఆర్, కందాళ



**కూసుమంచి, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** కూసుమంచి మండలం నరసింహులగూడెం గ్రామానికి చెందిన కర్నె ఆదినారాయణ, అనిత కుమారుడు 13 ఏళ్ల వినయ్ (బ్రెయిన్ క్యాన్సర్) అనారోగ్యంతో బాధపడుతున్నాడు. తన అభిమాన నాయకుడు కేటీఆర్ ని కలిసి ఫోటో దిగాలన్న తన కోరికను కుటుంబ సభ్యుల ద్వారా పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి తెలియజేశారు. శనివారం నాడు హైదరాబాదులోని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి నివాసంలో వినయ్‌ను కేటీఆర్ కలిసి, ఆప్యాయంగా మాట్లాడి, అతని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అవసరమైన వైద్య సహాయం అందించేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. తన అభిమాన నాయకుడిని కలుసుకుని ఫోటో దిగాలన్న కోరిక నెరవేరడంతో వినయ్, అతని కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి, కేటీఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





# మానవత్వం చాటుకున్న వెంపటి జీవనజ్యోతి

- **రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి రక్తంలో కొట్టుమిట్టాడుతుండగా సహాయకరంగా సేవలు**
- **యువ డాక్టర్ మానవత్వాన్ని కొనియాడిన అక్కడి ప్రజలు**



**ఖమ్మం రూరల్, అక్టోబర్ 17(మనం న్యూస్) :** రోడ్డు ప్రమాదం సంభవించినప్పుడు సహజంగా ఎవరైనా తక్షణమే అక్కడికి వెళ్లి వారికి వైద్య సేవలు అందించేలా తోడ్పాటును అందించే ప్రయత్నం చేస్తారు. అలాగే ధైర్యంగా ఉండాలని ఎటువంటి ప్రమాదం జరగదు అనే భరోసాను కల్పిస్తారు. కానీ ఓ యువ డాక్టర్ గాయపడి రక్త మోడుతున్న వ్యక్తిని తన చేతులతో అక్కున చేర్చుకుని ధైర్యం ఇచ్చిన తీరు ప్రశంసనీయంగా మారింది. ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఖమ్మం వరంగల్ బైపాస్ రోడ్డు సమీపంలోని లక్ష్మీ బృందావనం వద్ద ఆటో కారు ఢీకొని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో ఆటోలో ప్రయాణిస్తున్న పిల్లలు పెద్దవాళ్లకు ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ క్రమంలో తన తండ్రి సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేంద్ర తో కలిసి వెళుతున్న డాక్టర్ వెంపటి జీవనజ్యోతి ఆ ఘటనను చూసి చలించిపోయింది. వెంటనే క్షతగతులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని వారికి భరోసా కల్పించడంతోపాటు వైద్య చికిత్స కోసం ఖమ్మం తరలించడంలో కృషి చేసింది. ఈ సందర్భంగా ఆ యువ డాక్టర్ చూపిన మానవత్వానిపై అక్కడే ఉన్న ప్రజలు అభినందించారు. అలాగే ఈ నేపథ్యంలో అటుగా వెళుతున్న సిపిఐ అనుబంధ సంఘమైన రైతు సంఘం నాయకులు మెడకనిచ్చిన వెంకటరెడ్డి రామకోటి వెన్నం భాస్కర్ తోపాటు కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకులు కూడా క్షతగ్రతలకు సహాయార్థంగా నిలవడం ఆదర్శంగా నిలిచింది. ప్రమాద సమయంలో స్పందించి బాధితులకు అండగా నిలిచిన డాక్టర్ వెంపటి జీవనజ్యోతితో పాటు సహాయం అందించిన నాయకుల తీరుపై స్థానికులు అభినందనలు వ్యక్తం చేశారు. కష్టంలో ఉన్న మనిషికి ధైర్యం చెప్పడం, అవసరమైన సమయంలో తోడుగా నిలవడమే నిజమైన మానవత్వమని ఈ ఘటన మరోసారి గుర్తుచేసింది.

## గరుడ సేవకు బయలుదేరిన వెంకటేశ్వరస్వామి



**నేలకొండపల్లి, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** నేలకొండపల్లి దసరా ఉత్సవాల సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారీ బ్రహ్మోత్సవాలు సందర్భంగా కల్యాణం అనంతరం ఈరోజు గరుడ సేవకు బయలుదేరిన వెంకటేశ్వర్ల స్వామి ఈ కార్యక్రమంలో తూపు రాణి మధుసూదనాచార్యులు పూజారి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రధాన కూడళ్ల సుందరీకరణ పనుల పరిశీలన

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** ఎదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే లక్ష్యంతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మార్గదర్శకత్వంలో పట్టణంలోని ప్రధాన కూడళ్ల అభివృద్ధి, సుందరీకరణపై అధికారులు దృష్టి సారించారు. ఇందులో భాగంగా శనివారం నాయుడుపేట సర్కిల్, కోదాడ క్రాస్ రోడ్, వెంకటగిరి ఎక్స్ రోడ్‌లలో చేపడుతున్న సుందరీకరణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని సమీక్షించిన చైర్‌పర్సన్.. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పట్టణంలో మెరుగైన మౌలిక వసతుల కల్పనతోపాటు పరిశుభ్రమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసి, ప్రధాన కూడళ్లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారం, మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి మార్గదర్శకత్వంలో మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన సదుపాయాలను మెరుగుపరుస్తూ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ అప్పారావు, కాంగ్రెస్ కౌన్సిలర్లు సోము వెంకటరెడ్డి, బుర్ర మహేష్, కడవ నవీన్, బానోతు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ మున్సిపాలిటీగా ఎదులాపురం



# జాతీయ పత్తి ఉత్పాదకత మిషన్‌పై రైతులకు శిక్షణ

### – యాసంగి సాగుపై అవగాహన




**మధిర, అక్టోబర్ 17 (మనం న్యూస్):** జాతీయ పత్తి ఉత్పాదకత కార్యక్రమంలో భాగంగా మధిర మండల పరిధిలోని రాయపట్నం గ్రామంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయిదీక్షిత్ రైతులకు పత్తి పంటలో ఆధునిక సాగు పద్ధతులు, ఉత్పాదకత పెంపు, సమగ్ర సస్యరక్షణ మరియు యాసంగి పంటల సాగుకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు.

**అధిక సాంద్రత పత్తి సాగు**

ఈ విధానంలో పత్తిని 90 ఐ 15 సెం.మీ. దూరంతో సాగు చేయడం ద్వారా నిర్ణీత విస్తీర్ణంలో మొక్కల సంఖ్యను పెంచవచ్చని మండల వ్యవసాయ అధికారి వివరించారు. మొక్కల ఎత్తు, పెరుగుదలను నియంత్రించేందుకు పంట దశను బట్టి 40 మరియు 60 రోజుల సమయంలో వ్యవసాయ శాఖ సిఫార్సుల మేరకు వృద్ధి నియంత్రకాల వినియోగం గురించి వివరించారు. పంటను ఒకేసారి కోతకు అనుకూలంగా నిర్వహించడం ద్వారా కోత ఖర్చులను తగ్గించుకునే అవకాశం ఉందని తెలిపారు.

**యాసంగి సాగు పై అవగాహన**

ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులు సంభవించే అవకాశం ఉన్నందున రైతులు యాసంగి సాగుకు ముందస్తు ప్రణాళికతో సిద్ధం కావాలని మండల వ్యవసాయ అధికారి సాయిదీక్షిత్ సూచించారు. అధిక నీటి అవసరం ఉన్న పంటల సాగును నీటి లభ్యతకు అనుగుణంగా పరిమితం చేసుకొని, తక్కువ నీటితో పండించే పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. రైతులు తమ భూముల స్వభావం, అందుబాటులో ఉన్న నీటి వనరులు మరియు స్థానిక వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని శనగ, పెసర, మినుము వంటి తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను అనుకూలతను బట్టి సాగు చేయాలని సూచించారు. నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ సాగు ఖర్చులను తగ్గించుకోవాలని, పంటల ఎంపికలో వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోపి, మండల వ్యవసాయ అధికారి సాయిదీక్షిత్, వ్యవసాయ విస్తరణ అధికారి , ఆత్మ కమిటీ డైరెక్టర్ అల్లడి గోపి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కోర్టుల నూతన రికార్డు రూమ్ ప్రారంభోత్సవం





**మధిర, అక్టోబర్ 17 (మనం న్యూస్):** మధిర కోర్టుల నూతన రికార్డు రూమ్ ను తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి మరియు ఖమ్మం జిల్లా కోర్టుల పరిపాలన న్యాయమూర్తి సూరేపల్లి నంద ,ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం నాగరాజు శనివారం ప్రారంభించారు. ప్రారంభోత్సవం సందర్భంగా విచ్చేసిన జడ్జిలకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు మధిర జడ్జ్ దీప్తి వేముల, అధికారులు మరియు బార్ అసోసియేషన్ అధ్య క్షులు చావల రామరాజు. పురాతన కోర్టు భవన స్థానంలో అధునాతన అంగులతో నూతన కోర్టు భవనాల సముదాయాన్ని నిర్మిస్తున్న సందర్భంలో కోర్టులకు సంబంధించిన రికార్డులను భద్రపరిచేందుకు ఏర్పాటు చేసిన నూతన రికార్డు రూమ్ ను ప్రారంభించడం ఆనందదాయకమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, వైరా ఏసిపి సారంగపాణి, పోలీస్ అధికారులు, రోడ్డు భవనాల శాఖ అధికారులు తో పాటుగా ఈ విధంగా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఎర్రుపాలెం,అక్టోబర్ 16 (మనం న్యూస్):**మండల పరిధిలో కాచవరం గ్రామంలోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి మండపంలో ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి వెంకటాపురం సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి ఎర్రుపాలెం మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కర్నాటి సుధాకర్ రెడ్డి మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ జాన్ బాషా ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు క్లస్టర్ ఇన్‌చార్జి గుడేటి బాబురావు దేవరాల గోపాలరావు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో డీఈఈకి ఘన సన్మానం

### – యూనియన్ జిల్లా అధ్యక్షులు బజ్జూరి రమణారెడ్డి.





**బోనకల్ అక్టోబర్ 17 (మనం న్యూస్):** బోనకల్ ఇరిగేషన్ సబ్ డివిజన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈఈ) ఎం. రత్నా గీతను టీఎన్జీవో ఇరిగేషన్ ప్రాజెక్టు ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు, ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి సత్కరించి, పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూనియన్ జిల్లా అధ్యక్షులు బజ్జూరి రమణారెడ్డి,ఏఈ సాంబరాజు లు మాట్లాడు తూ.. ఇరిగేషన్ శాఖ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. శాఖలో విధులు నిర్వహిం చే అధికారులు,సిబ్బంది పరస్పర సహకారంతో పనిచేస్తూ, ప్రజలకు మరియు రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో ఇరిగేషన్ ప్రాజెక్టు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బజ్జూరి రమణారెడ్డితో పాటు బోనకల్ మండల బ్రాంచ్ నాయకులు మదర్,నవీన్, కృష్ణ, తిరుపతిరావు, వంశీ, సతీష్,ఇంతియాజ్,రెహానా సుల్తానా, విజయ రాణి, తోటపల్లి రాణి తదితరులు పాల్గొన్నారు.





# మధిర



## దుర్గా యూత్ ఆధ్వర్యంలో భారీ అన్నప్రసాద వితరణ.

### – భక్తులకు అన్నప్రసాదం అందించిన సర్పంచ్ నారగాని రాంబాయి.



**చింతకాని 17( మనం న్యూస్):** శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరి ంచుకుని మండల పరిధిలోని నాగుల వంచ గ్రామంలో దుర్గా యూత్ ఆధ్వ ర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారి నవరాత్రి వేడుకల్లో భాగంగా భక్తిశ్రద్ధలతో కచ్చిర్ సెంటర్‌లో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాల ని, గ్రామం సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తి పారవశ్యా న్ని నింపింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి హాజరై మహా అన్నదాన కార్యక్ర మాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని అందజేశారు. శ్రీదేవి నవరాత్రుల పవిత్ర సమయంలో అమ్మవారి సేవలో భాగంగా అన్నదానం నిర్వహిం చడం విశేషమని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం దైవసేవతో సమానమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

**అన్నదానం మహాదానం..**

అన్నం పెట్టడం ఆ దేవుడికి చేసే సేవతో సమానం అనే సందేశాన్ని చాటుతూ దుర్గా యూత్ సభ్యులు అన్నప్రసాద వితరణ చేపట్టారు. భక్తి, సేవాభావం, మానవత్వాన్ని ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. శ్రీదేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలోవంకాయలపాటి లచ్చయ్య,నారగాని శ్రీనివాసరావు, తోటకూరి చిన్న,అంబటి శాంతయ్య, సామినేనిఅప్పారావు,కొమ్మినేని వెంకటేశ్వర్లు,మద్దినేని వెంకటేశ్వర్లు,బయ్యారు శ్రీరాములు,కొండ గోపి,రౌతు అప్పారావు,బీజేపీ రామారావు, సామినేని బాబురావు,బయ్యారు శ్రీరాములు,సామినేని బాబురావు,కందరబోయిన కొండలరావు,నిర్వాహకులు, కమిటీ సభ్యులు,భవాని మాలదారులు,భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. నిర్వాహకులు చక్కటి అన్న ప్రసాదాన్ని అందించినందుకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## భట్టి విక్రమార్క అభివృద్ధికి మద్దతుగా చిరునోముల కాంగ్రెస్ శ్రేణుల భారీ బైక్ ర్యాలీ

### – మోటార్ సైకిళ్లతో తరలివచ్చి తమ సంఘీభావం వ్యక్తం...



**బోనకల్,అక్టోబర్ 17 (మనం న్యూస్):** బోనకల్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతుగా నిర్వహించిన చైతన్య బైక్ ర్యాలీలో చిరునోముల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. బోనకల్ మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో చిరునోముల గ్రామం నుంచి కాంగ్రెస్ నాయకులు,యువకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మోటార్‌సైకిళ్లతో తరలివచ్చి తమ సంఘీభావాన్ని చాటారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు బోనకల్ మండల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ రహదారులు, విద్యుత్, విద్య, మౌలిక సదుపాయాలు,ప్రజా సంక్షేమం వంటి పలు రంగాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ బైక్ ర్యాలీలో పాల్గొన్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు,చిరునోముల గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తల ఐక్యత,ఉత్సాహంతో భారీగా బైక్ ర్యాలీలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి,ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు మరింత చురుకుగా పనిచేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిరునోముల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మనం




# సత్తుపల్లి

సత్తుపల్లి మున్సిపాలిటీ - సత్తుపల్లి మండలం - వేంసూరు - పెనుబల్లి

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రామిరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**– సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, నాయకులు**





**సత్తుపల్లి, అక్టోబర్ 17 (మనం న్యూస్):** రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామిరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి పిలుపునిచ్చారు. శనివారం సత్తుపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ పాల్గొని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు యువతకు పలు ముఖ్యమైన సలహాలు, సూచనలు అందించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు సూచించారు. ప్రతి గ్రామం, వార్డు మరియు పట్టణాల్లో అర్హులైన వారందరినీ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లుగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేయించే బాధ్యతను కాంగ్రెస్ శ్రేణులు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు కి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, ఎంపీ రఘురామ్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో సత్తుపల్లి నియోజకవర్గానికి చందిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**– 40 సంవత్సరాల తరువాత ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు**



**మధిర , అక్టోబర్ 17 (మనం న్యూస్):** నాలుగు దశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆ యువ స్నేహితులంతా ఒకే వేదికపై కలుసుకున్నారు. ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందోత్సాహాల మధ్య ఒక రినొకరు ఆప్యాయంగా పలుక రించుకొని పరవశించిపోయారు. మధిరలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1986-88 విద్యా సంవత్సరపు ఇంటర్ బైపీసీ చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం మధిర లోని రెడ్డి గార్డెన్లో వైభవంగా నిర్వహించారు. కళాశాల విద్య పూర్తి చేసుకుని నేడు వివిధ రంగాలలో ఉన్న వారు ఒకే వేదికపై పాత రోజులను గుర్తు చేసుకుని యోగ క్షేమాలు తెలుసుకొని అందరు పరిచయం చేసుకున్నారు. ఆనాటి కళాశాల గురువులు కర్నాటి రాంమోహనరావు ,రాఘవయ్య , నాగేశ్వం రావు లను ఆహ్వానించి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి నేటి కాలంలో జరుగు తున్న పరిణామాలను గమనిస్తూ మంచి మార్గదర్శకు లుగా మెలగాలని మీ జీవితానికి సుఖ సంతోషాలను కలిగి ఉండాలని ఆశీర్వాదించారు. అనంతరం ఆట పాటలతో సరదాగా గడిపారు. అందరి కలయికకు కృషి చేసిన సహకరించిన, హాజరైన మిత్రులను తోటి మిత్రులు ఒకరినొకరు అభినందించుకున్నారు.

## నీటి సంరక్షణ ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన ర్యాలీ



**ఎర్రుపాలెం,అక్టోబర్ 17 (మనం న్యూస్):** ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో నీటి వనరులను సంరక్షిస్తూ తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని రైతులకు అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తక్కెళ్ళపాడు గ్రామం లో అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా నీటిని పొదుపుగా వినియోగించుకోవడం అందుబాటులో ఉన్న నీటి వనరులను సంరక్షించడం వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై అధికారులు నాయకులు రైతులకు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వర రెడ్డి సర్పంచ్ ముక్కర రామకృష్ణ రెడ్డి పీసీసీ సభ్యులు శీలం ప్రతాప్ రెడ్డి ఉపసర్పంచ్ కూరపాటి రమేష్ ఏఈఓ సిందూర్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గ్రామ పరిపాలన అధికారి రమేష్ మాజీ ఎంపీటీసీ ముక్కర చిన్న లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అయిలూరి రవీంద్ర రెడ్డి వార్డు సభ్యులు తలపురెడ్డి వెంకటేశ్వర రెడ్డి తలుపుల విజయ్ బాబు వరుణ్ కుమార్ రైతు నాయకులు పంచాయతీ సిబ్బంది సొసైటీ డైరెక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా డైరీ పథకంలో ప్రతి మహిళకు రెండు పాడి గేదెలు పంపిణీ చేస్తున్న తెలంగాణ ప్రజా ప్రభుత్వం



**ఎర్రుపాలెం,అక్టోబర్ 16 (మనం న్యూస్):** మండల పరిధిలోని పెద్ద గోపవరం గ్రామంలో బాజినేని లక్ష్మికి రెండు యూనిట్లు. ఇనపనూరి ప్రకాశనీకి. ( చిన్నస్వామి) ఇవ్వడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్ద పీఠ వేస్తూ తెలంగాణ రాష్ట్రంలో మోడల్ నియోజకవర్గం గా మధిర నియోజకవర్గాన్ని ఎంపిక చేసి మహిళలకు సబ్సిడి కింద పాడి పశువులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కి తెలంగాణ మంత్రి మండలికి ధన్యవాదాలు తెలియజేసిన పెద్ద గోపవరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. లక్కిరెడ్డి కృష్ణారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు ఓబుల్ రెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పొంగుతున్నా.. చెరువులు ఎండిపోతున్నాయ్

**– వేంసూరు మండల రైతుల ఆవేదన.. చెరువులు నింపని ఎత్తిపోతల పథకం**

**– సాంకేతిక లోపాలు సవరించి, సాగునీరు అందించాలని అధికారులకు విజ్ఞప్తి**



**వేంసూరు అక్టోబర్ 17, (మనం న్యూస్):** కళ్లముందే గోదావరి జలాలు సమృద్ధిగా ప్రవహిస్తున్నప్పటికీపంట పొ లాలకు జీవనాధారమైన చెరువులు మాత్రం వెలవెలబోతున్నాయి. నీటి లభ్యత తగినంత ఉన్నా, ఎత్తిపోతల ప థకం ద్వారా చెరువులకు నీటిని మళ్లించకపోవడంతో వేంసూరు మండల రైతాంగం తీవ్ర ఆందోళన వ్యక్తం చ ేస్తోంది. ముఖ్యంగా వేంసూరు, లింగపాలెం, మర్లపాడు, రాయుడుపాలెం గ్రామాల పరిధిలోని ఆయకట్టు రైతు లు సాగునీటి కోసం నిత్యం ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొంది. లక్షలాది రూపాయలు వెచ్చించి చేపట్టిన లిఫ్ట్ ఇరి గేషన్ పథకం రైతులకు పూర్తిస్థాయిలో ప్రయోజనం అందించలేకపోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చెరువులు నిండితేనే భూగర్భ జలాలు...**

పంటల సాగుకే కాకుండా, ప్రాంతీయంగా భూగర్భ జలమట్టాలు పెరగాలంటే చెరువులను నీటితో నింపడం అత్యంతావశ్యకమని రైతులు చెబుతున్నారు. చెరువుల్లో నీరు నిల్వ ఉంటే బోర్లలో నీటిమట్టం పెరిగి చుట్టుపక్కలా ఉన్న మిగతా పొలాలకు కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది. కానీ ప్రస్తుతం లిఫ్ట్ ఇరిగేషన్ నీరు రాకపోవడంతో, సాగు చేసిన పంటలను కాపాడుకోవడం కష్టంగా మారిందని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

**సాంకేతిక సమస్యలా...? అధికారుల నిర్లక్ష్యమా...?**

పథకం ఉన్నా నీరు ఎందుకు రావడం లేదనే దానికి సంబంధించి నీటిపారుదల శాఖ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పంపులు, మోటార్లలో ఏవైనా సాంకేతిక లోపా లు ఉన్నాయా లేదా నిర్వహణ లోపమా అన్నది అధికారులు తేల్చాల్సి ఉంది. నీళ్లు అందుబాటులో ఉన్నా చెరువు లు నింపలేకపోవడం అధికారుల పర్యవేక్షణా లోపానికే నిదర్శనమని రైతులు మండిపడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, ఎత్తిపోతల పథకంలోని సాంకేతిక లోపాలను సవరించాలి. గోదావరి జలాలను చెరువులకు మళ్లించి, వేంసూరు, లింగపాలెం, మర్లపాడు, రాయుడుపాలెం గ్రామాల రైతాంగాన్ని సాగునీటి కష్టాల నుంచి గట్టెక్కించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జగన్నాథపురంలో ఎల్ నినో ప్రభావంపై అవగాహన సదస్సు

**మధిర, అక్టోబర్ 17 (మనం న్యూస్):** చింతకాని మండలం జగన్నాథపురం గ్రామ రైతు వేదికలో శనివారం ఎల్ నినో ప్రభావంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మధిర ఏడిఏ వాణిశ్రీ , చింతకాని మండల వ్యవసాయ అధికారి పి సతీష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాణిశ్రీ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వలన ఈ సారి వర్షాలు తక్కువగా పడే అవకాశం ఉంది. రైతులు నీటి ఆదా పద్ధతులు పాటించాలి. బోర్లలో నీరు తగ్గుతుంది కాబట్టి, నీటిని ఎక్కువగా వాడే వరి, మొక్కజొన్న పంటలను వేయకూడదు. ప్రభుత్వం సూచించిన ప్రత్యామ్నాయ పంటలు వేస్తేనే కరువు నుండి బయటపడగలరు. రైతులకు అవసరమైన విత్తనాలు, సబ్సిడీ సౌకర్యాలు వ్యవసాయ శాఖ ద్వారా అందజేస్తామని తెలిపారు. సతీష్ గారు మాట్లాడుతూ “ఒక ఎకరం వరి పంటకు 30-35 తడులు నీరు అవసరం, మొక్కజొన్నకు 6-8 తడులు అవసరం. ఈ నీటి కొరత ఉన్న సమయంలో వరి వేయడం వల్ల బోర్లు అడుగంటి పోతాయి. దానికి బదులుగా పెసర, మినుము, జొన్న, సజ్జ, రాగి వంటి చిరుధాన్యాలు వేస్తే 1-2 తడులతోనే పంట చేతికి వస్తుంది. తక్కువ పెట్టుబడి, తక్కువ నీరు, ఎక్కువ లాభం ఉంటుంది. నీటిని ఆదా చేస్తేనే రాబోయే కాలంలో బోర్లు బ్రతుకుతాయి” అని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ ఏ ఈ శ్రీకాంత్ , ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు మరియు జగన్నాథపురం సర్పంచ్ తాళ్ళూరి స్వప్న మాథ్కేపల్లి సర్పంచ్ కంచం ద్రౌపది బొప్పారం, సర్పంచ్ రహమతుల్లా తిర్లాపురం సర్పంచ్ చపలమడు వీరబాబు , తిమ్మినేనిపాలెం సర్పంచ్ కొమ్ము ప్రభు , ఏటీఎం ఏ డైరెక్టర్ తోటకూరి ప్రగతి , మాథ్కేపల్లి పల్లి ఏఎంసి డైరెక్టర్ బందెల నాగార్జున పాల్గొన్నారు,ఏ ఈ ఓ బి కార్తీక్ , అయేషా ఫాతిమా ఎస్.కె రైతులు పాల్గొన్నారు.

# దేవీ నవరాత్రి ఉత్సవాల్లో అన్నదానం..

**– పూజలు చేసిన పిడమర్తి రవి..**

**తల్లాడ, అక్టోబర్17 (మనం న్యూస్):** తల్లాడ కోట మైసమ్మ తల్లి ఆలయంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు అమ్మవారు అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సతీష్ శర్మ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి ఆలయానికి విచ్చేసి కోట మైసమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించా రు.దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల



గకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లగడపాటి నెహ్రూ, మాధవి దంపతులు, ఆలయ అర్చకులు సతీష్ శర్మ,మాజీ ఎంపీపీ సరికొండ లక్ష్మి పద్మావతి కుమారుడు లోకేశ్ రాజు పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో అయ్యప్పల ఇరుముడి..

**–అన్నదానాన్ని ప్రారంభించిన విజయబాబు..**

**తల్లాడ, అక్టోబర్ 17 (మనం న్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో రామాలయం వద్ద గురుస్వామి గోవింద శ్రీనివాసరావు(ట్రాక్టర్), గోవింద సురేష్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు ప్రారంభించారు. తొలుత ఆయనకు సీనియర్ నాయకులు, గ్రామ ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ) సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆయనను గురు స్వాములు శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ), మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావులను ఆయన శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కూచిపూడి వెంకటేశ్వరావు, పొన్నం కృష్ణయ్య, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ యాకుబ్ పాషా, గోవింద నరసింహారావు, తాళ్లూరి ఆది నారాయణ, కందుల నారాయణ, కొత్తపల్లి దానయ్య, పిన్ని హరీష్, తదితరులు పాల్గొన్నారు.





# రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్

**– ముందస్తు పరీక్షతోనేక్యాన్సర్ మహమ్మారికి అడ్డుకట్ట**

**మధిర, అక్టోబర్ 17(మనం న్యూస్):** మధిరలో రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించనున్నారు. ప్రజల్లో క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంతో పాటు, వ్యాధిని ముందస్తుగా గుర్తించి ప్రాణాలను కాపాడాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్యాన్సర్ పేరు వినగానే చాలామంది భయాందోళనకు గురవుతుంటారు. అయితే వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే, సకాలంలో సరైన చికిత్స తీసుకో వడం ద్వారా మెరుగైన ఫలితాలు పొందే అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేస్తూ, ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను వివరించేందుకు రిక్రియేషన్ క్లబ్ ముందుకు రావడం అభినందనీ యం. ముఖ్యంగా మహిళల్లో వచ్చే రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తో పాటు ఇతర క్యాన్సర్లను ముందస్తుగా గుర్తించేందుకు వైద్య పరీక్షలు కీలక పాత్ర పోషిస్తాయి. ఎలాంటి అనుమానాస్పద లక్షణాలు కనిపించినా నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని నిపుణులు సూచి



స్తున్నారు. క్యాంప్ వివరాలు నిర్వాహకులు: మధిర రిక్రియేషన్ క్లబ్ కార్యక్రమం: ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ తేదీ: 18-10-2026, ఆదివారం లక్ష్యం: క్యాన్సర్‌పై అవగాహన, ముందస్తు గుర్తింపు, ఆరోగ్య పరిరక్షణ. క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించేందుకు నిర్వహించే ఇలాంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు. మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే.. నిర్లక్ష్యం వద్దు, ముందస్తు పరీక్షలు ముద్దు అని తెలియజేశారు. క్యాన్సర్‌ను జయిద్దాం.. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం! మరిన్ని వివరములు కొరకు ఫోన్ నెంబర్లు: కొంక రమేష్ 99599 44762 రాయపాటి శ్యామ్ 9949514944 ములకలపల్లి మోహన్ రావు 9177424399 చావా రామకృష్ణ 7671820959 తేళ్ల కొండలరావు 8977210642 సంప్రదించ వలసిందిగా నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఎర్రుపాలెం, అక్టోబర్ 16 (మనం న్యూస్):** మండల పరిధిలో బనిగండ్లపాడు గ్రామంలో లైబ్రరీ సెంటర్ నందు బాబుజి కాలనీ దగ్గర బ్యాంకు బజారులో. ఏర్పాటు చేసినటువంటి బతుకమ్మ అమ్మవారికి మహిళలు పిల్లలు భారీ సంఖ్యలో పాల్గొని. కోలాటంతో డాన్సులతో కోలాహలంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో. గ్రామంలో ఉన్నటువంటి మహిళలు పిల్లలు పెద్దలు ఏర్పాటు చేయడం జరిగింది.



మనం



# కల్లూరు

**కల్లూరు మున్సిపాలిటీ - కల్లూరు మండలం - తల్లాడ**

## ఎస్ఐ నాగరాజుకు కాంగ్రెస్ నాయకుల ఘన స్వాగతం

**కల్లూరు అక్టోబర్ 17 (మనం న్యూస్):** కల్లూరు హౌస్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ నాగరాజును కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొట్రు అర్జున్ రావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రబోయినపల్లి గ్రామ అధ్యక్షుడు ఏగుపాటి రాంబాబు,యువ నాయకుడు పొట్రు చక్రి,నల్లగట్ల పుల్లయ్య,గద్దల నరసింహారావు ఇతర గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## యాసంగికి వరి, మొక్కజొన్న వేయవద్దు..

**– అన్నారుగూడెం ఏఈవో రవి కిరణ్..**

**తల్లాడ, అక్టోబర్ 17 (మనం న్యూస్):** రానున్న యాసంగి పంటకు వరి, మొక్కజొన్న పంటలు వేయవద్దని తల్లాడ మండలం అన్నారుగూడెం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి రవికుమార్ రైతులకు సూచించారు. శనివారం గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో ఆయన రైతులతో మాట్లాడారు. ఎల్ నినో ప్రభావంతో యాసంగి పండుగకు విద్యుత్తు, నీటి కొరత ఉన్నందున వరి మొక్కజొన్న పంటలు వేయవద్దని వెల్లడించారు. వాటికి బదులు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగు చేయాలని పేర్కొన్నారు. పెసర, మినుము, కంది, కూరగాయలు తదితర పంటలను సాగు చేసుకోవాలన్నారు. వర్షాలు తక్కువగా ఉన్నందున ప్రతిరోజు మూడు అడుగులు నీరు వెనక్కి పోతుందని అన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించి ఆరుతడి పంటలు సాగు చేయాలని కోరారు.



## మియాకు నివాళులర్పించిన పిడమర్తి రవి..



**తల్లాడ, అక్టోబర్ 17 (మనం న్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన బలగాని మియా ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పిడమర్తి రవి శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో తెలంగాణ ఉద్యమకారుడు రావుల గోపయ్య గౌడ్, కుటుంబ సభ్యులు బలగాని వీరనారాయణ, కేశవులు, దిలీప్ తదితరులు ఉన్నారు.

## పిడుగుపాటుకు వ్యక్తికి తీవ్ర గాయాలు

**– గేదెలను మేపుకొని వస్తుండగా ఘటన**

**కొణిజర్ల,అక్టోబర్17(మనం న్యూస్):** కొణిజర్ల మండల పరిధిలోని తనికెళ్ల గ్రామానికి చెందిన బానోత్ పుల్లయ్య (62) శనివారం సాయంత్రం పిడుగుపాటుకు గురై తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకి వెళితే.. శనివారం సాయంత్రం అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన వాతావరణం ఏర్పడి చిరుజల్లులు కురిశాయి. ఈ సమయంలో గేదెలను మేపుకొని ఇంటికి తిరిగి వస్తున్న పుల్లయ్య, బోనకల్ బ్రాంచ్ కెనాల్ సమీపంలోని కటమయ్య గుడి వైపు నుంచి వస్తుండగా మార్గమధ్యంలో పిడుగుపాటుకు గురయ్యాడు. ఈ ఘటనలో ఆయన శరీరంలోని పలు భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించడంతో పుల్లయ్యను ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం.

# మనం కొత్తగూడెం

కొత్తగూడెం కార్పొరేషన్ - సింగరేణి

# కార్మికుల బకాయిలు చెల్లించకుంటే కుటుంబాలతో కలిసి ఆందోళన

**- ఎల్ఎస్ఎన్ఓబీ యాజమాన్యంపై కార్మిక సంఘాల జేఏసీ ఆగ్రహం**
**- సింగరేణి హెడ్ఆఫీస్ ఎదుట కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా**




**కొత్తగూడెం, టౌన్ అక్టోబర్ 17 (మనం న్యూస్) :** కోయగూడెం ఎల్ఎస్ఎన్ఓబీ సంస్థలో విధులు నిర్వహించిన కాంట్రాక్ట్ కార్మికులకు రావాల్సిన వేతనాలు, ఈపీఎఫ్, బోనస్ బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. కార్మికులకు సుమారు రూ.4.50 కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నప్పటికీ యాజమాన్యం స్పందించకపోవడంపై సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ రాశుద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో జేఏసీ నాయకులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర నాయకుడు వంగ వెంకట్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాచారి, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు డి.ప్రసాద్, టీయూసీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే యాకూబ్ షావలి తదితరులు పాల్గొని మాట్లాడారు. ఎల్ఎస్ఎన్ఓబీ సంస్థలో పనిచేసిన కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలు, ఈపీఎఫ్, బోనస్ బకాయిల విషయంలో సింగరేణి యాజమాన్యం తక్షణమే జోక్యం చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ సంస్థ యాజమాన్యం బకాయిల చెల్లింపులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం బాధ్యత తీసుకుని కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. పండుగలు సమీపిస్తున్న తరుణంలో కార్మికులకు రావాల్సిన బకాయిలు అందకపోవడంతో వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల శ్రమకు తగిన ప్రతిఫలం అందించాల్సిన యాజమాన్యాలు బకాయిల చెల్లింపులో జాప్యం చేయడం అన్యాయమని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ఇకనైనా నిర్లక్ష్యాన్ని వీడి, పెండింగ్‌లో ఉన్న మొత్తాలను వెంటనే చెల్లించాలని స్పష్టం చేశారు. కార్మికుల బకాయిల చెల్లింపుపై స్థానిక ఎమ్మెల్యే, పోలీసు ఉన్నతాధికారులకు ఇచ్చిన హామీలను సైతం ఎల్ఎస్ఎన్ఓబీ కంపెనీ యాజమాన్యం విస్మరించిందని నాయకులు ఆరోపించారు. పలుమార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం లభించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.

**హామీలు అమలు చేయకుంటే కుటుంబాలతో కలిసి పికెటింగ్**

కార్మికులకు చెల్లించాల్సిన సుమారు రూ.4.50 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, లేనిపక్షంలో కార్మిక కుటుంబాలతో కలిసి సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట పికెటింగ్ నిర్వహిస్తామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ ధర్నాలో సీఐటీయూ నాయకులు ఎస్.ఎ.నభి, భూక్యా రమేష్, ఏఐటీయూసీ నాయకులు దేవరకొండ శంకర్, జి.వీరస్వామి, కిష్టాపర్, ఐఎఫ్‌టీయూ నాయకుడు ఎన్.సంజీవ్, టీయూసీఐ నాయకులు పాయం వెంకన్న, పెద్దబోయిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రామవరంలో ఘనంగా మహా అన్నదానం

**- 30 ఏళ్లుగా కులమతాలకు అతీతంగా కనకదుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు**



**రామవరం, అక్టోబర్ 17 (మనం న్యూస్) :**
రామవరం ఆటో స్టాండ్‌లో శ్రీ కనకదుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని ప్రతిష్ఠించి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తూ 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా, టూ టౌన్ ఎస్‌హెచ్‌ఓ యాసిన్, మేయర్ మూడ్ గణేష్ ముఖ్య అతిథులుగా హాజరై అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా షాబీర్ పాషా మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు మూడు దశాబ్దాలుగా కులమతాలకు అతీతంగా ఉత్సవాలు నిర్వహిస్తూ సేవాభావాన్ని చాటుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ప్రెస్ మిత్రులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కంచర్ల జమలయ్య, ఆలయ కమిటీ సభ్యులు నింద్ర కృష్ణ, నరేందర్, గుబ్బల శ్రీను, కోటేశ్వరరావు, ఎస్కే అమిత్, మోహన్‌రావు, సీపీఐ నాయకులు మండల రాజేశ్వరరావు, వంగా వెంకట్, తనికెళ్ల వీరస్వామి, కార్పొరేటర్లు కంచర్ల హేమశ్రీ, మునిగడప పద్మ తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల కానుకలు ఏమవుతున్నాయి?



- శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో నిర్వహణపై అనేక అనుమానాలు!
- లక్షలాది రూపాయల విరాళాలు.. వినియోగంపై భక్తుల ప్రశ్నలు
- ఆలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకోవాలని స్థానికుల డిమాండ్

**కొత్తగూడెం టౌన్ అక్టోబర్ 17(మనం న్యూస్):** భక్తుల విశ్వాసమే దేవాలయాలకు బలం. తమ కష్టాలు తీరాలని, కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు అమ్మవారిని నమ్ముకుని కానుకలు సమర్పిస్తారు. అయితే భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో అందజేస్తున్న కానుకలు, విరాళాల వినియోగంపై ప్రశ్నలు తలెత్తితే సంబంధిత నిర్వాహకులు సమాధానం చెప్పాల్సిన బాధ్యత లేదా? కొత్తగూడెం నియోజకవర్గంలోని బాబు క్యాంపు ప్రాంతంలో ఉన్న శ్రీ కనకదుర్గమ్మ మందిరం నిర్వహణపై స్థానిక భక్తులు లేవనెత్తుతున్న ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతున్నాయి.

**నెలనెలా విరాళాలు.. లెక్కలపై స్పష్టత ఏది?**

స్థానికుల కథనం ప్రకారం, ఆలయం చుట్టుపక్కల నివసిస్తున్న సుమారు 400 కుటుంబాలు ప్రతి నెలా ఒక్కో కుటుంబం నుంచి రూ.1,000 చొప్పున ఆలయానికి విరాళంగా అందజేస్తున్నాయి. ఈ లెక్కన నెలకు సుమారు రూ.4 లక్షలు, ఏడాదికి రూ.48 లక్షల వరకు విరాళాలు సమకూరే అవకాశం ఉంది. ఇవి కాకుండా ఇతర భక్తులు సమర్పించే నగదు, బంగారు వస్తువులు, ఇతర కానుకలు అదనం. ఇంతటి మొత్తంలో విరాళాలు, కానుకలు అందుతున్న ఆలయంలో వాటిని ఏయే కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు? ఆలయ అభివృద్ధికి ఎంత ఖర్చు చేస్తున్నారు? పూజా కార్యక్రమాలకు ఎంత వెచ్చిస్తున్నారు? ఆదాయ, వ్యయాల వివరాలను భక్తులకు తెలియజేస్తున్నారా? అనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆదాయ వివరాలను అధికారిక రికార్డులతో పరిశీలించాల్సి ఉంది.



**అమ్మవారికి సమర్పించిన కానుకల మాటేమిటి?**

మహిమగల అమ్మవారిపై అపారమైన విశ్వాసంతో భక్తులు వివిధ రకాల బంగారు వస్తువులు, విలువైన కానుకలు సమర్పిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఒక భక్తుడు తన ఇంటి కులదైవంగా అమ్మవారిని భావించి, గతంలో సుమారు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు నగదు రూపంలో, ఇతర రూపాల్లో విరాళాలు అందించినట్లు తెలిపాడు. అయితే తాము సమర్పించిన వస్తువులు పూజా కార్యక్రమాల్లో వినియోగించడం లేదని, వాటి పరిస్థితిపై తమకు స్పష్టత లేదని కొందరు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భక్తులు సమర్పించిన కానుకలు ఎక్కడ ఉన్నాయి? వాటిని ఎలా భద్రపరుస్తున్నారు? ఆలయ అవసరాలకు వినియోగిస్తున్నారా? అనే అంశాలపై నిర్వాహకులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

**చీరల అలంకరణలోనూ వివక్ష ఉందా?**

అమ్మవారిపై భక్తితో మహిళలు వివిధ రకాల చీరలను సమర్పిస్తున్నప్పటికీ, తాము అందించిన చీరలను అమ్మవారి అలంకరణలో ఉపయోగించడం లేదని కొందరు స్థానిక మహిళలు ఆరోపిస్తున్నారు. తమకు నచ్చిన చీరలనే అలంకరణకు ఎంపిక చేస్తున్నారనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు. భక్తులు సమర్పించే కానుకల విషయంలో పారదర్శకత ఉండాలని, ప్రతి భక్తుడి విశ్వాసానికి తగిన గౌరవం ఇవ్వాలని మహిళలు కోరుతున్నారు. ఈ ఆరోపణలపై ఆలయ నిర్వాహకులు స్పందించి వాస్తవాలను వెల్లడించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**శ్రీ నిర్వహణపై విచారణ జరిపించాలి!**

ఆలయ నిర్వహణకు సంబంధించి శ్రీ వినుడికే తెలవాలి వ్యవహరిస్తున్న తీరుపై స్థానిక భక్తులు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. భక్తులు సమర్పించే విరాళాలు, కానుకల వివరాలు బహిరంగంగా వెల్లడించాలనే డిమాండ్ వినిపిస్తోంది. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తి వివరణ, ఆలయ ఆదాయ వ్యయాల అధికారిక రికార్డులు అందుబాటులో లేనందున ఆరోపణల వాస్తవాలను సంబంధిత అధికారులు పరిశీలించాల్సి ఉంది.

**దేవాదాయ శాఖ ఆధీనంలోకి తీసుకోవాలి**

ఆలయానికి వస్తున్న విరాళాలు, కానుకలకు తగిన లెక్కలు ఉండాలని, భక్తులకు జవాబుదారీతనంతో కూడిన నిర్వహణ అందించాలని స్థానిక మహిళలు, భక్తులు కోరుతున్నారు. ఆలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకొచ్చి, నిబంధనల ప్రకారం పూజా కార్యక్రమాలు నిర్వహించాలని, ఆదాయ వ్యయాల వివరాలను పారదర్శకంగా వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. భక్తుల విశ్వాసం వ్యక్తిగత ప్రయోజనాలకు అతీతంగా ఉండాలి. దేవుడి పేరుతో సమకూరే ప్రతి రూపాయికి లెక్క ఉండాలి. భక్తులు సమర్పించే ప్రతి కానుకకు తగిన భద్రత ఉండాలి. శ్రీ కనకదుర్గమ్మ ఆలయ నిర్వహణపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో సంబంధిత అధికారులు స్పందించి సమగ్ర విచారణ చేపడతారా? భక్తుల సందేహాలకు సమాధానం చెబుతారా? అన్నది వేచి చూడాలి.

# వైభవంగా వాసవి అమ్మవారి ఉత్సవాలు నిర్వహించాం

**– 2015లో ఆర్యవైశ్యుల సహకారంతో నవరాత్రి వేడుకలు విజయవంతం**
**– శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం మాజీ అధ్యక్షుడు వందనపు సూర్య ప్రకాష్ రావు**

**కొత్తగూడెం టౌన్ అక్టోబర్ 17 మనం న్యూస్ :** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో 2015లో తన అధ్యక్షతన కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య కుటుంబ సభ్యుల సహకారంతో శరన్నవరాత్రి ఉత్సవాలు, అమ్మవారి జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించినట్లు దేవాలయం మాజీ అధ్యక్షుడు వందనపు సూర్య ప్రకాష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1990 ఏప్రిల్ 11వ తేదీ ఉదయం 8.40 గంటలకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభము ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. భవిరిశెట్టి బుచ్చయ్య, వీరలక్ష్మి జ్ఞాపకార్థం అయితా ధనలక్ష్మి విరాళం అందించగా, ధారా రామ్ నరసింహారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు పూర్తయ్యాయని వివరించారు. అనంతరం ధారా రామ్ నరసింహారావు అధ్యక్షతన దసరా శరన్నవరాత్రులు, అమ్మవారి జన్మదిన వేడుకలు, అగ్నిగుండ ప్రవేశం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. 2015లో దేవాలయానికి ఎన్నికలు నిర్వహించిన అనంతరం తాను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సూర్య ప్రకాష్ రావు తెలిపారు. కమిటీలో కార్యదర్శిగా కొయ్యాడ నగేష్, కోశాధికారిగా చిట్టూరి నాగరాజుతో పాటు పలువురు సభ్యులను నియమించుకున్నట్లు చెప్పారు. ఆ ఏడాది శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బ్రహ్మశ్రీ ఇంద్రగంటి సుబ్రహ్మణ్య శర్మ, బ్రహ్మశ్రీ ఇంద్రగంటి శివశంకర వరప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితుల సహకారంతో నిత్యం శ్రీ చక్ర అర్చన మరి మహా లింగార్చన మరి అమ్మవారికి పీట పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య పెద్దలు, మహిళలు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారని పేర్కొన్నారు. అమ్మవారి పల్లకీ సేవ కోసం కొయ్యాడ నగేష్ సహకారం అందించగా, ఉయ్యాల సేవను తనతో పాటు తన సతీమణి విజయ సమర్పించినట్లు తెలిపారు. శివకల్యాణం నిర్వహణలో భాగంగా పార్వతీదేవి విగ్రహాన్ని బిక్కుమల్ల శ్రీనివాస్ దంపతులు అందజేసినట్లు వివరించారు. నవరాత్రుల్లో నిర్వహించిన కుంకుమ పూజ కోసం సుమారు 400 పంచలోహ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి విగ్రహాలను తెప్పించి, పూజ అనంతరం భక్తులకు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. అదే సంవత్సరం అమ్మవారి జన్మదిన వేడుకల్లో భాగంగా నగర సంకీర్తన కార్యక్రమాన్ని కూడా ఘనంగా నిర్వహించామని గుర్తుచేశారు.



**2016 నుంచి పూర్వ వైభవం కనిపించడం లేదు**

2016 నుంచి ఇప్పటివరకు గతంలో నిర్వహించిన స్థాయిలో అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు జరగకపోవడం బాధాకరమని వందనపు సూర్య ప్రకాష్ రావు అన్నారు. గతంలో కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య కుటుంబాలు, మహిళలు, పెద్దల సహకారంతో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాల తరహాలో మళ్లీ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

**అన్నదాన సత్రం అంశంపై వివరణ**

1956లో దేవాదాయ శాఖ పరిధిలో ఆర్యవైశ్య అన్నదాన సత్రం ఆస్తికి సంబంధించిన అంశాలను అప్పటి అధికారులు పరిశీలించిన సందర్భంలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కమిటీకి సూచించినట్లు ఆయన పేర్కొన్నారు. అప్పట్లో ఆర్యవైశ్య సోదరుల నుంచి అభ్యంతరాలు వ్యక్తం కాకపోవడంతో అన్నదాన సత్రం దేవాదాయ శాఖ రికార్డుల్లో అధికారికంగా నమోదైనట్లు తనకు తెలిసిన వివరాలను వెల్లడించారు. దేవాలయానికి సంబంధించిన ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడుతూ, గతంలో నిర్వహించిన విధంగా ఉత్సవాలను భక్తుల సహకారంతో ఘనంగా నిర్వహించాలని వందనపు సూర్య ప్రకాష్ రావు ఆకాంక్షించారు.

# నకిలీ విత్తనాలతో రైతుకు రూ.2 లక్షలకు పైగా నష్టం

**– మొక్కలు ఏపుగా పెరిగినా..**
**పత్తి మాత్రం రాని వైనం**

**సుజాతనగర్, అక్టోబర్ 17 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం మర్రితండకు చెందిన ఓ రైతు నకిలీ విత్తనాల కారణంగా తీవ్రంగా నష్టపోయినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. జూలై నెలలో సుమారు మూడు ఎకరాల్లో పత్తి విత్తనాలు సాగు చేయగా, మొక్కలు ఏపుగా పెరిగినప్పటికీ ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో పత్తి కాయలు కనిపించకపోవడంతో ఆందోళన చెందుతున్నాడు. ఈ పంటపై పెట్టుబడులు, కూలీ ఖర్చులు, ఎరువులు, పురుగుమందులు తదితర వ్యయాలు కలిపి రూ.2 లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని రైతు చెబుతున్నాడు. పత్తి మొక్కలు ఆరోగ్యంగా కనిపిస్తున్నప్పటికీ కాయలు రాకపోవడం గమనార్హం. అదే ప్రాంతంలోని మరో పొలంలో వేరే కంపెనీకి చెందిన విత్తనాలను ఉపయోగించగా పంట దిగుబడి ఆశాజనకంగా ఉండటంతో పాటు పత్తి కాయలు కూడా విస్తారంగా కనిపిస్తున్నాయని రైతు పేర్కొన్నాడు. రెండు పొలాల పంటల్లో స్పష్టమైన వ్యత్యాసం కనిపిస్తుండటంతో



విత్తనాల నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విత్తనాల నాణ్యతపై వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, పంట నష్టాన్ని అంచనా వేయాలని రైతు కోరుతున్నాడు. నకిలీ లేదా నాసిరకం విత్తనాలు విక్రయించినట్లు తేలితే సంబంధిత వారిపై చర్యలు తీసుకుని, నష్టపోయిన రైతుకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాడు. అధికారులు వెంటనే పంటను పరిశీలించి తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# కవితక్క ముఖ్యమంత్రి కావాలని ముస్లిం యువకుడి భవానీ మాల దీక్ష!

**– కవితక్కకి తెలిసి ఎమ్మటే హైదరాబాద్ పిలిపించుకొని కలిసి మాట్లాడిందని ముస్లిం యువకుడు తెలిపాడు**

**కొత్తగూడెం టౌన్ అక్టోబర్ 17 మనం న్యూస్ :** తెలంగాణ రాజకీయ నాయకురాలు కవితక్కపై తనకున్న అభిమానాన్ని చాటుకుంటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఎం.డి. అస్గర్ హుస్సేన్ భవానీ మాల ధరించడం ప్రత్యేకంగా నిలిచింది. కవితక్క భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ, ఆమెపై ఉన్న అభిమానంతో ఎం.డి. అస్గర్ హుస్సేన్ భవానీ మాల ధరించి తన భక్తిని, అభిమానాన్ని చాటుకున్నారు. మతాలకు అతీతంగా నాయకులపై అభిమానం, ప్రజాసేవ పట్ల ఆకాంక్ష ఉండవచ్చనే సందేశాన్ని ఈ సంఘటన ప్రతిబింబిస్తోంది. కవితక్క నాయకత్వంలో తెలంగాణ ప్రజలకు మంచి జరగాలని, ఆమె ఉన్నత స్థాయికి ఎదగాలని అస్గర్ హుస్సేన్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మహిళా విభాగం చైతన్య



కొత్తగూడెం ఇన్‌చార్జి జగదీష్ ప్రస్తావించబడ్డారు.
జై తెలంగాణ!జై కవితక్క!.

మనం



# కొత్తగూడెం నియోజకవర్గం

కొత్తగూడెం కార్పొరేషన్ - చుంచుపల్లి - లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్

# విజయవాడ ధరలకే పూలమాలలు..

***– కొత్తగూడెంలో రాయల్ విజయవాడ ఫ్లవర్ షాప్!***
**– దసరా నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక పూలమాలలు అందుబాటులో.. భక్తులకు ఆహ్వానం**




**చుంచుపల్లి అక్టోబర్ 17(మనం న్యూస్):** భక్తులకు నాణ్యమైన పూలమాలలను విజయవాడ ధరలకే అందించాలనే లక్ష్యంతో కొత్తగూడెం--ఖమ్మం ప్రధాన రహదారిలో రామరాజు కాటన్ షాప్ ఎదురుగా రాయల్ విజయవాడ వారి పూల షాప్ అందుబాటులో ఉంది. వివిధ రకాల పూలమాలలు, ప్రత్యేక అలంకరణలకు అవసరమైన పూలదండలను ఇక్కడ తయారు చేసి అందిస్తున్నారు. ఇటీవల వినాయక చవితి సందర్భంగా ఈ షాప్ ద్వారా అనేక పూలమాలలను భక్తులు కొనుగోలు చేశారు. ప్రస్తుతం దసరా శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో అమ్మవారికి సమర్పించేందుకు ప్రత్యేకమైన పూలమాలలు కావాల్సిన భక్తులు తమను సంప్రదించాలని షాప్ యజమాని కోరారు. విజయవాడలో ఏ ధరలకు పూలమాలలు లభిస్తాయో, అదే ధరలకు కొత్తగూడెంలోనూ అందిస్తున్నామని యజమాని తెలిపారు. నాణ్యతతో పాటు అందుబాటు ధరలకు పూలమాలలు అందించడం తమ ప్రత్యేకత అని పేర్కొన్నారు. కొత్తగూడెం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి అలంకరణకు అవసరమైన పూలమాలల కోసం రాయల్ విజయవాడ వారి పూల షాప్‌ను సంప్రదించాలని షాప్ యజమాని విజ్ఞప్తి చేశారు. మీ ఆర్డర్లపై పూలమాలలు రెడీ చేయడానికి మీరు సంప్రదించాల్సిన అబ్దుల్ గని ఫోన్ నెంబర్ 9849265440 మీకు ఎలాంటి రకమైన దండలు కావాలంటే ఈ నెంబర్ కి కాల్ చేయగలరు



# రామవరంలో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం

**– 14 నెంబర్ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ**

**కొత్తగూడెం టౌన్ అక్టోబర్ 17 (మనం న్యూస్) :** రామవరం 14 నెంబర్ ఏరియాలో కొలువుదీరిన శ్రీ విజయ దుర్గాదేవి అమ్మవారి మహోత్సవాల్లో భాగంగా దేవీ శరన్నవరాత్రుల ఏడవ రోజు మహాలక్ష్మి అమ్మవారి అలంకరణ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ విజయ దుర్గాదేవి మహోత్సవాల కమిటీ ఆధ్వర్యంలో, 14 నెంబర్ బాయ్స్ యూత్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రామవరం, పంజాబీ గడ్డ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా 14 నెంబర్ బాయ్స్ యూత్ సభ్యులు మాట్లాడుతూ, అన్నదానం ఎంతో పవిత్రమైన సేవా కార్యక్రమమని తెలిపారు. శ్రీ విజయ దుర్గాదేవి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు ప్రారంభించిన నాటి నుంచి ప్రతి సంవత్సరం ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని, ప్రస్తుతం ఎనిమిదవ సంవత్సరంలోకి అడుగుపెట్టడం ఆనందంగా ఉందని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ఉత్సవాలను విజయవంతంగా కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం భక్తిభావంతో పాటు సేవా స్ఫూర్తిని చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో దూడపాక వికాస్, నూతన, శివ, గణేష్, మవిన్, నాగ, ప్రణీత్, రోహిత్, రాంబాబు, సంతోష్, రాజా, సదరపు లక్ష్మి, సరోజినమ్మ తదితరులు పాల్గొన్నారు.



మనం



# పాల్వంచ

పాల్వంచ సిటీ - పాల్వంచ మండలం

## అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ఉపాధి అధికారి
- విదేశాలలో ఉద్యోగాల కోసం రిజిస్ట్రేషన్ మేళా..




**పాల్వంచ, అక్టోబర్ 17(మనం న్యూస్):** ఉపాధి అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ అన్నారు. జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ, కెరియర్ గైడెన్స్, ప్లేస్మెంట్ సెల్ సంయుక్తంగా శనివారం నిర్వహించిన యువతీ, యువకులకు విదేశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్కామ్ ) ద్వారా విదేశీ ఉద్యోగాల కోసం రిక్రూట్‌మెంట్ కోసం రిజిస్ట్రేషన్ మేళా నిర్వహించారు. విదేశాలలో నర్సింగ్, నిర్మాణ కార్మికులు, స్టీల్ ఫిక్సర్లు, పైప్ వెల్డర్లు, ఆపరేటర్లు, ఎక్స్కవేటర్, బ్యాక్‌హో ఆపరేటర్లు, క్యాబ్ డ్రైవర్లు, ఈ-బైక్ రైడర్లు, జనరల్ హెల్పర్లు, వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాల కోసం నర్సింగ్, ఐటిఐ, ఇంటర్మీడియట్, ఎస్ఎస్సి, నైపుణ్యం కలిగిన యువతీ యువకుల కోసం ఈ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ మాట్లాడుతూ.. విదేశాలలో ఉద్యోగం చేయదలచిన యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 45 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కెరియర్ గైడెన్స్, ప్లేస్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ అరుణ కుమారి మాట్లాడుతూ.. ఈ నెలాఖరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మరొకసారి నిర్వహించడానికి జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కో- కన్వీనర్ కోటగిరి రాంబాబు, జిల్లా ఉపాధి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లంబాడా పురోభివృద్ధికి పాటుపడాలి : రమేష్ రాథోడ్

- కుశ నాయక్ కు ఘన సన్మానం



**పాల్వంచ, అక్టోబర్ 17 (మనం న్యూస్):** నంగార భేరి లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్పీఎస్) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన గుగులోత్ కుశ నాయక్ కు ఘన సత్కారం లభించింది. పాండురంగాపురంలో శనివారం ఎర్త్ గ్రీన్ వ్యవస్థాప అధ్యక్షులు రమేష్ రాథోడ్, సేవాలాల్ సేన యువజన అధ్యక్షుడు భరత్ నాయక్, తండా ప్రజలు శాలువా తో సన్మానించారు. రమేష్ రాథోడ్ మాట్లాడుతూ.. లంబాడీల ఐక్యత, సంక్షేమం, జాతి పురోభివృద్ధికి పాటుపడాలని పేర్కొన్నారు. సన్మాన గ్రహీత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గడియ కట్ట మైసమ్మతల్లి దేవాలయంలో మహా ఛండీ హోమం

- పూజల్లో పాల్గొన్న కొత్వాల దంపతులు

**పాల్వంచ, అక్టోబర్ 17(మనం న్యూస్):** పాత పాల్వంచ గడియ కట్ట లోని మైసమ్మతల్లి దేవాలయంలో ఘనంగా మహాఛండీ హోమం నిర్వహించారు. ప్రముఖ పూజారులు ఫణికుమార్, పవన్ శాస్త్రీల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఆయన సతీమణి కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో వంగా రమేష్, మసనం శరత్, కోసూరి కిరణ్, కరుకుల సతీష్, రౌతు మల్లేష్ బూసి శ్రీను, యాటా నాని తదితరులు పాల్గొన్నారు.

## ఆకలితీర్చే అన్నదానం ఎంతో పవిత్రమైనది

- డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల
- పలు మండపాల్లో అన్నదానం



**పాల్వంచ, అక్టోబర్ 17(మనం న్యూస్):** పేదల ఆకలితీర్చే అన్నదానం ఎంతో పవిత్రమైనదని డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్, పాల్వంచ సొసైటీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శ్రీదేవి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా పట్టణ పరిధి బొల్లోరిగూడెం లోని శ్రీలలితా కామేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం, గట్టాయిగూడెం విద్యుత్ ఎంప్లాయిస్ కాలనీ, శివనగర్ ఛత్రపతి శివాజీ మహారాజ్ దుర్గాసేవా సమితి (శివనగర్ యూత్ సర్కిల్) ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో కొత్వాలతో పాటు పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. అమ్మవారి సేవలో అన్నదానం ఎంతో ప్రీతికరమైనదని అన్నారు. ప్రజలు నియమనిష్టలతో అమ్మను పూజించాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు పైడిపల్లి జయలక్ష్మి, కొత్వాల విమలాదేవి, నాయకులు మహిపతి రామలింగం, వై వెంకటేశ్వరరావు, పైడిపల్లి మహేష్ శివలెంక అశ్విన్ కుమార్, గంధం పట్టాభి రామారావు, సంతోష్ రెడ్డి(బబ్లూ), వీరకుమార్, శనగా రామచందర్, ఫారెస్ట్ శంకర్, చావా శ్రీను, ముక్తేవి గిరీష్, కేశ బోయిన కోటేశ్వరరావు, చారుగుండ్ల వెంకటేశ్వర్లు, జలసూత్రం భాస్కరరావు, గంధమల్ల రాము, రోజా రాణి, బూసి శ్రీను, యాటా నాని తదితరులు పాల్గొన్నారు

# కిన్నెరసాని మింగేసింది..

- ఈతకెళ్లి యువకుల మృత్యువాత
- బ్యాచిలర్ పార్టీ వేడుకల్లో అపశృతి
- ఈతకెళ్లి నీట మునిగి మృతి
- కుటుంబాల్లో విషాదం



**పాల్వంచ, అక్టోబర్ 17(మనం న్యూస్):** బ్యాచిలర్ పార్టీ వేడుకల్లో అపసృతి చోటుచేసుకుంది. పార్టీ అనంతరం కరక వాగు కిన్నెరసాని కాలువకు ఈతకెళ్లిన ఇద్దరి యువకులు నీట మునిగి మృత్యువాత పడ్డారు. దీంతో బాధిత కుటుంబాల్లో విషాదం నెలకొంది. పట్టణ పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. చుంచుపల్లి మండలం రామవరం ప్రాంతానికి చెందిన తుడుం భరత్ (23), ఎస్‌కే సమీర్ (24) లు శనివారం తోటి మిత్రుడు పార్టీ ఇస్తా అనడంతో.. పాల్వంచకు చేరుకున్నారు. కరకవాగు కాలువ ప్రాంతంలో ఈతకు దిగారు. కాలువ ఉధృతిలో ఇద్దరి యువకులు కొట్టుకుపోయారు. ఈత రాకపోవడంతోనే మృత్యువాత పడ్డట్లు స్థానికులు తెలిపారు. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

### రక్షణ చర్యల మాటేమిటి?

కేటీపీఎస్ కిన్నెరసాని కాలువలో పడి ఇప్పటికే పలుమరణాలు చోటు చేసుకున్న నేపథ్యంలో కాలువ ప్రాంతంలో రక్షణ చర్యలు చేపట్టడంలో జన్కో, కీలక శాఖలు ప్రేక్షక పాత్రకు పరిమితమయ్యాయనే ప్రచారం జోరందుకుంది. కిన్నెరసాని పర్యాటక ప్రాంతం కావడంతో.. జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా పర్యాటకులు కిన్నెర ప్రాంతానికి వచ్చి, పర్యాటక అందాలను తిలకించడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో మద్యం సేవించి, ఈత కొట్టడం మరో సరదా. ఈ ప్రాంతంలో చోటు చేసుకున్న ప్రమాదాలన్నీ మద్యం మత్తులో చోటు చేసుకున్నవే. కట్టడిపై కీలక శాఖలు దృష్టి సారించాలి.

### మద్యం మత్తే ప్రాణం తీసిందా?

ఇద్దరు యువకులు కాలువ వద్దకు వెళ్లిన సమయంలో మద్యం సేవించినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, వారు మద్యం సేవించారా? అదే ప్రమాదానికి కారణమా? అనే అంశాలపై అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోవడంతో వారి కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. మృతులు ఇద్దరూ అవివాహితులే. కాగా, భరత్ తండ్రి కర్మగారంలో ఉద్యోగిగా తెలుస్తోంది. మృతదేహాలను శవ పంచనామాకు పాల్వంచ సిహెచ్సికి తరలించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు

# బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం

**– ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**



**అశ్వారావుపేట, అక్టోబర్ 17(మనం న్యూస్) :** అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని గుర్రాలచెరువులో కలపాల రామకృష్ణ కుమారుడు కలపాల ప్రవీణ్ దురదృష్టవశాత్తు చెరువులో పడి మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ గారు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడు ప్రవీణ్ కుటుంబ సభ్యులను కలిసి వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఈ కష్ట సమయంలో తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటానని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఈ సందర్భంగా తెలియజేశారు. యువకుడి మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోవడం పలువురిని కలచివేసింది. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో స్థానికులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రాంబాబు, జూపల్లి ప్రమోద్, ఆలా సత్తిబాబు, డాక్టర్ వెలుపుల సత్యనారాయణతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కోర్టు ఆవరణలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**దమ్మపేట, అక్టోబర్ 17:(మనం న్యూస్ ) :** దమ్మపేట మండల కేంద్రంలోని ప్రథమ శ్రేణి న్యాయస్థానం ఆవరణలో బతుకమ్మ సంబరాలు ఘనంగా, నిర్వహించారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పూల పండుగను కోర్టు సిబ్బంది, న్యాయవాదులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డాక్టర్ బి. భవాని పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగురంగుల తీరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను కోర్టు ప్రాంగణంలో కొలువుదీర్చి, మహిళా సిబ్బంది, న్యాయవాదులు బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా ఆడారు. ఈ సందర్భంగా జడ్జి డాక్టర్ బి. భవాని మాట్లాడుతూ.. తెలంగాణ సాంస్కృతిక వైభవానికి బతుకమ్మ పండుగ నిదర్శనమని, ప్రకృతిని పూజించే విశిష్టమైన సంప్రదాయం మన పండుగల్లో దాగి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సంధ్యారాణి, కోర్టు పరిపాలనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెడ్యాలపాడులో తెలంగాణ రక్షణసేన మేనిఫెస్టోపై ప్రచారం



**దమ్మపేట, అక్టోబర్ 17:(మనం న్యూస్ ) :** అశ్వారావుపేట నియోజకవర్గంలో తెలంగాణ రక్షణసేన మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ సోడెం వెంకట్ ఆధ్వర్యంలో దమ్మపేట మండలంలోని రెడ్యాలపాడులో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సోడెం వెంకట్, ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయం వంటి అంశాలతో పాటు మేనిఫెస్టోలోని భూలక్ష్మి పథకం గురించి ప్రజలకు వివరించారు. భూలక్ష్మి పథకం ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలతో పాటు మేనిఫెస్టోలోని పంచజన్య పథకాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకుంటూ, వాటికి అనుగుణంగా మేనిఫెస్టోలోని అంశాలను వివరించారు. ప్రతి కుటుంబానికి మేనిఫెస్టోలోని అంశాలు చేరేలా గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నామని సోడెం వెంకట్ తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారి అభిప్రాయాలను స్వీకరిస్తూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు

**– ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు**




**ములకలపల్లి, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కుంజా వినోద్ ని కలిసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుంజా వినోద్ తో కలిసి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. సొంత ఇల్లు ప్రతి పేద కుటుంబానికి ఎంతో ముఖ్యమని, ఇల్లు కల్పించడం ద్వారా పేదలకు భరోసా, ఆత్మగౌరవం లభిస్తాయని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభ్యున్నతికి మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేయాలని లబ్ధిదారులు ఆకాంక్షించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలని వారు కోరారు. సర్పంచ్ కుంజా వినోద్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి చివర బిల్లుకు కావలసినటువంటి వివరాల లబ్ధిదారుల నుండి తీసుకోవాలని సెక్రటరీ సునీష్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి మండల కాంగ్రెస్ బి.యల్.ఎ కోఆర్డినేటర్ సురభి రాజేష్, యన్.యస్.యు.ఐ మండల అధ్యక్షుడు గుంట్రు సాయి పంచాయతీ సూపర్ వైజర్ సురేష్ పాల్గొన్నారు.

మనం



## అశ్వారావుపేట

అశ్వారావుపేట - దమ్మపేట - అన్నపురెడ్డిపల్లి - చంద్రుగొండ - ములకలపల్లి

# చెరువు చిల్లగుంపులో తెలంగాణ రక్షణసేన మేనిఫెస్టోపై ప్రచారం



**దమ్మపేట, అక్టోబర్ 17: (మనం న్యూస్ ) :** అశ్వారావుపేట నియోజకవర్గంలో తెలంగాణ రక్షణసేన మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ సోడెం వెంకట్, ఆధ్వర్యంలో దమ్మపేట మండలం,లోని చెరువు చిల్లగుంపులో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సోడెం వెంకట్, ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయం వంటి అంశాలతో పాటు మేనిఫెస్టోలోని భూలక్ష్మి పథకం గురించి ప్రజలకు వివరించారు. భూలక్ష్మి పథకం ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలతో పాటు మేనిఫెస్టోలోని పంచజన్య పథకాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకుంటూ, వాటికి అనుగుణంగా మేనిఫెస్టోలోని అంశాలను వివరించారు. ప్రతి కుటుంబానికి మేనిఫెస్టోలోని అంశాలు చేరేలా గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నామని సోడెం వెంకట్, తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారి అభిప్రాయాలను స్వీకరిస్తూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత నివ్వాలి ఎమ్మెల్యే జారె



**దమ్మపేట,అక్టోబర్ 17(మనం న్యూస్) :** అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ (ఎస్ హెచ్ ఓ)గా బాధ్యతలు చేపట్టిన బి సాయి కిషోర్ రెడ్డి, గండుగులపల్లి,క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ,ని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# గ్రామంలో స్థానిక సమస్యలపై వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు




**దమ్మపేట, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** ప్రస్తుతం బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామాల్లో వీధి దీపాలు, విద్యుత్ లైటింగ్, పారిశుద్ధ్యం, మురుగు కాలువల శుభ్రత, చెత్త తొలగింపు, తాగునీటి సరఫరా తదితర సమస్యలను గుర్తించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతూ పంచాయతీ కార్యాలయాల్లో వినతి పత్రాలు ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, పిలుపు మేరకు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు,ఆదేశాల మేరకు శనివారం నాడు దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి కి బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు,మండల మాజీ ఉపాధ్యక్షులు గాజుబోయిన యేసు బాబు, నియోజకవర్గ యూత్ మాజీ కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, సాయి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

మనం



# భద్రాచలం

భద్రాచలం - దుమ్ముగూడెం

## బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో నేడు 'బతుకమ్మల అందాల పోటీలు'

**– విజేతలకు బహుమతులు, పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలు**

**– పట్టణ మహిళలకు నిర్వాహకుల ఆత్మీయ ఆహ్వానం**



భద్రాచలం, అక్టోబర్ 17 (మనం న్యూస్): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పే సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని భద్రాచలంలోని బ్రహ్మకుమారీస్ (సుఖధామ్) ఆధ్వర్యంలో నేడు "బతుకమ్మల అందాల పోటీ"లను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు సంబంధించి నిర్వాహకులు వివరాలు వెల్లడిస్తూ... పట్టణంలోని మహిళలందరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. ప్రకృతితో ముడిపడిన పూల పండుగలో మహిళలు తమ సృజనాత్మకతను చాటుతూ రంగురంగుల పూలతో ఆకర్షణీయంగా బతుకమ్మలను తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ పోటీల్లో ఉత్తమంగా నిలిచిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేయడంతో పాటు, పాల్గొన్న మహిళలందరికీ నిర్వాహకులు ప్రశంసా పత్రాలు బహూకరించనున్నారు. బతుకమ్మ పేర్చడం సంప్రదాయంతో పాటు ఆత్మీయ అనుబంధాలను బలపరిచే గొప్ప పండుగని, మహిళలంతా పెద్ద ఎత్తున తరలివచ్చి, ఈ సంబరాలను విజయవంతం చేయాలని బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు కోరారు.

## న్యాయ కళాశాల కోసం రిలే నిరాహార దీక్షలు...

**– 6వ రోజు రిలే నిరాహార దీక్షలు**



భద్రాచలం ,అక్టోబర్ 17 (మనం న్యూస్ ): గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో భద్రాచలం ఐటీడీఏ ఎదుట భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ, శనివారం నాటికి 6వ రోజు రిలే నిరాహార దీక్షలను గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొర ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయ కళాశాల తోనే భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. స్వతంత్రం వచ్చి 80 ఏళ్ల గడుస్తున్నప్పటికీ ఆదివాసి భూ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టుగా అధికారులు వ్యవహరిస్తున్నారని, ఆదివాసీల భూ సమస్యలు పరిష్కారానికి ఏకైక మార్గం భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఒకటే మార్గమని ఆయన అన్నారు. 5వ షెడ్యూల్ భూభాగంలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యాంగంలో ఆదివాసీలకు ప్రత్యేకంగా కల్పించబడిన ఆదివాసీల చట్టాన్ని రద్దు చేయాలని కొంతమంది గిరిజనేతరులు మాట్లాడుతుంటే, కనీసం కూడా ఆదివాసి ప్రజాప్రతినిధులు ఖండించడం లేదని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆదివాసి రిజర్వేషన్ తోనే ఆదివాసి ప్రజా ప్రతినిధులుగా చలామణి అవుతూనే ఆదివాసి చట్టాన్ని రద్దు చేయాలని గిరిజనేతర్లు మాట్లాడుతుంటే నోట్లో నాలుక లేనట్టుగా ఆదివాసి ప్రజా ప్రతినిధులు ఉంటున్నారని, ఎందుకు మౌనంగా ఉంటున్నారు ఆదివాసీలకు సమాధానం చెప్పాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఆరు రోజుల నుండి ఆదివాసి చట్టాలను ఆదివాసి భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జీవిఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షులు సోంది వీరయ్య రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ కనీసం కూడా ఐటీడీఏ అధికారులు స్పందించలేకపోవడం చాలా బాధాకరమని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు ఏజెన్సీ ప్రాంతంలో 1/70 పిసా చట్టాలను పటిష్టంగా అమలు చేసి ఆదివాసి భూములకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు కోసం దశలవారీగా ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ దీక్షలో జీవిస్పి వ్యవస్థాపక అధ్యక్షులు సోంది వీరయ్య జివిస్పి రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ జి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జనార్దన్. జీవస్పీ నాయకులు సన్నాసి సుబ్బయ్య కారం మల్లయ్య గుండి పుల్లయ్య సోడి కోటేశ్వరరావు సోయం గణేష్ పాల్గొన్నారు.

## పీవో క్యాంపు కార్యాలయంలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



భద్రాచలం, అక్టోబర్ 17 (మనం న్యూస్ ): నివాస గృహాలలో నివసిస్తున్న మహిళ ఉద్యోగులు, మహిళలతో కలిసి వేడుకల్లో పాల్గొన్న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ దంపతులుతెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు, పూల సౌందర్యానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు శుక్రవారం నాడు రాత్రి 12 గంటల వరకు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ దంపతులు పాల్గొని ఆడపడుచులతో కలిసి బతుకమ్మ సంబరాల్లో సందడి చేశారు. మహిళలతో మమేకమై పండుగ వేడుకల్లో పాల్గొని వారిలో ఉత్సాహాన్ని నింపారు.

**పూల పండుగతో పులకించిన ఐటీడీఏ పీవో క్యాంపు కార్యాలయం....**

వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు క్యాంపు కార్యాలయ ప్రాంగణానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. పూల పరిమళాలు, సంప్రదాయ బతుకమ్మ పాటలు, ఆడపడుచుల ఆటపాటలతో పరిసర ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. మహిళలందరూ సంప్రదాయ దుస్తుల్లో ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మలను అందంగా అలంకరించి, వాటి చుట్టూ చేరి పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు.తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ పండుగలో ఐటీడీఏ నివాస గృహ సముదాయంలోని మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను చాటిచెప్పారు.

**మహిళల ఆత్మీయతకు, ఐక్యతకు ప్రతీక బతుకమ్మ....**

బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు, కుటుంబ అనుబంధాలకు, ప్రకృతితో మానవ జీవనానికి ఉన్న విడదీయలేని సంబంధానికి ప్రతీకగా నిలుస్తుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ పేర్కొన్నారు. ప్రకృతిలో లభించే పూలను పూజిస్తూ, ప్రకృతి ప్రసాదించిన వనరుల పట్ల కృతజ్ఞతను చాటుకోవడం బతుకమ్మ పండుగ ప్రత్యేకత అని ఆయన తెలిపారు. ఇలాంటి పండుగలు సమాజంలో సోదరభావాన్ని, పరస్పర గౌరవాన్ని పెంపొందించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. తెలంగాణ పండుగల వైభవాన్ని కాపాడుకుంటూ, మన సంస్కృతీ సంప్రదాయాలను గర్వంగా కొనసాగించాలని ఆకాంక్షించారు.

**ఆడపడుచుల సంక్షేమం, సంతోషమే సమాజ అభివృద్ధికి పునాది....**

మహిళలు కుటుంబానికి, సమాజానికి వెన్నెముకగా నిలుస్తారని, వారి సంతోషం, సంక్షేమం సమాజ అభివృద్ధిలో కీలకమని ఈ సందర్భంగా తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. బతుకమ్మ వంటి సాంస్కృతిక వేడుకలు మహిళలందరినీ ఒకచోట చేర్చి ఆనందాన్ని పంచడంతో పాటు సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐ టి డి ఎ నివాస గృహ సముదాయంలోని మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ విద్యకు గిరిజన విద్యార్థినికి ఐటీడీఏ భద్రాచలం ఆర్థిక సహాయం

**– ఐపిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్**



భద్రాచలం ,అక్టోబర్ 17( మనం న్యూస్ ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం మండలంలోని సీతానగరం కాలనీకి చెందిన కుమారి తోడం కార్తిక ఎంబీబీఎస్ వైద్య విద్యను అభ్యసించేందుకు ఐటీడీఏ ద్వారా ఆర్థిక సహాయం మంజూరు చేయడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. శనివారం నాడు ఐటిడిఏ లోని క్యాంపు కార్యాలయంలో ఫాదర్ కొలంబో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, వరంగల్‌లో ఎంబీబీఎస్ కోర్సులో ప్రవేశం పొందిన కార్తిక, తన ఉన్నత విద్యను కొనసాగించేందుకు ఆర్థిక సహాయం కోరుతూ సమర్పించిన దరఖాస్తును పరిశీలించిన అనంతరం ఆమె చదువు కొనసాగడానికి ఆమె తల్లి సమక్షంలో విద్యార్థినికి రూ.50,000/- (రూపాయలు యాభై వేల మాత్రమే) ఆర్థిక సహాయం మంజూరు చేసి చెక్కును అందించారు. ఈ ఆర్థిక సహాయం ఆమె వైద్య విద్యను కొనసాగించి చేయడంకు తోడ్పడుతోందని, గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించి, తమ లక్ష్యాలను సాధించేలా అవసరమైన ప్రోత్సాహం అందించడం గిరిజన సంక్షేమ శాఖ లక్ష్యమని ఆయన అన్నారు.

## కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జయప్రదం చేయాలని పర్ణశాల పంచాయతీ పాలకవర్గం తీర్మానం



దుమ్ముగూడెం అక్టోబర్ 17 (మనం న్యూస్ ): దుమ్ముగూడెం మండలం ములకపాడు కొమరం భీమ్ జై జంక్షన్ లో ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆదివాసి పోరాట యోధుడు కొమరం భీం విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పర్ణశాల గ్రామపంచాయతీ సభ్యుల సమావేశంలో తీర్మానించారు. పర్ణశాల గ్రామపంచాయతీ సాధారణ సమావేశం శనివారం సర్పంచ్ వాగే ఖాదర్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ వాగే ఖాదర్ బాబు మాట్లాడుతూ కొమరం భీమ్ ఆనాడు ఆదివాసి హక్కుల కోసం పోరాడి న ఫలితంగానే నేడు ఆదివాసీలకు అనేక హక్కులు, ఎన్నికలలో అనేక రిజర్వేషన్లు కల్పించబడ్డాయని అన్నారు. కొమరం భీమ్ విగ్రహం ఏర్పాటు ద్వారా భావితరాలకు ఆయన పోరాట పటిమ, త్యాగాలు చిరకాలం నిలుస్తాయని అన్నారు. ములకపాడులో అక్టోబర్ 22వ తేదీన కొమరం భీం విగ్రహం ఆవిష్కరణ జరుగుతున్నందున పర్ణశాల గ్రామపంచాయతీలో ఉన్న ఆదివాసీ ప్రజలందరూ ఆ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించాలని తీర్మానాన్ని ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలు పలు అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మానాలు చేశారు. పెద్ద బండిరేవు గ్రామ ప్రజలకి రైతాంగానికి తీవ్ర ఇబ్బందిగా మారిన సోయం సతీష్ ఇంటి నుండి కోటిపల్లి వరకు కిలోమీటర్ నర గ్రావెల్ రోడ్డుని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని దీంతోపాటు మరికొన్ని రోడ్లను అత్యవసరంగా నిర్మాణం చేపట్టడానికి సమావేశంలో తీర్మానించారు. అనంతరం మహిళా వార్డు సభ్యులు, మహిళలు కలిసి గ్రామపంచాయతీ ఆవరణలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పూలతో పేర్చిన బతుకమ్మలతో ఆడి పాడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాగే శ్రీధర్, కార్యదర్శి సురేష్, వార్డు సభ్యులు గుగులోత్. ఉమా, సకినం. శిరీష, సకినం. సతీష్, సకినం. వెంకటరమణ,కుర్సం. ముత్యాలక్క,వాగే. అల్లేష్, సవలం. భద్రయ్య,మడకం. లక్ష్మి, పూనెం. కవిత, మట్టా. సమ్మక్కతదితరులు పాల్గొన్నారు.

# భగవద్గీత సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం

**– గీతా జయంతి బ్రోచర్ ఆవిర్కరణలో బివిఎస్ఎల్**



**చర్ల, అక్టోబర్ 17: (మనం న్యూస్)** భగవద్గీత బోధనలు మానవ జీవితానికి మార్గదర్శకమని, ధర్మం, కర్తవ్యం, ఆత్మవిశ్వాసం, నైతిక విలువలను పెంపొందించడంలో గీతా సందేశం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని విశ్రాంత ప్రదానోపాద్యాయులు బివిఎస్ఎల్ నరసింహారావు పేర్కొన్నారు. గీతా జయంతిని పురస్కరించుకుని శ్రీ వాణి విద్యానికేతన్ ప్రాంగణంలో త్వరలో నిర్వహించనున్న శ్రీ మద్భగవద్గీత జయంతి మహోత్సవంకు సంబంధించిన బ్రోచర్‌ను శనివారం ఘనంగా ఆవిష్కరించారు.బివిఎస్ఎల్ నరసింహారావు చేతుల మీదుగా బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భగవద్గీతలోని గొప్ప సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో గర్వకారణమని అన్నారు. నేటి సమాజంలో గీతా బోధనలు ప్రతి ఒక్కరికీ అవసరమని, ముఖ్యంగా యువత ధర్మం, కర్తవ్యం, మానవీయ విలువలను అలవర్చుకోవడానికి భగవద్గీత మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

**డిసెంబర్ 20న గీతా జయంతి మహోత్సవం**

బ్రోచర్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం, డిసెంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు గీతా జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు . డిసెంబర్ 20న ప్రధాన గీతా జయంతి మహోత్సవం జరగనున్నదని వెల్లడించారు. ఈ వేడుకలలో భాగంగా భగవద్గీత పారాయణం, ఆధ్యాత్మిక ప్రవచనాలు, ధార్మిక కార్యక్రమాలతో ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో వ్యాపారి శేశెట్టి సాంబశివరావు, శ్రీవాణి విద్యానికేతన్ కరస్పాండెంట్ మైనేని పద్మజ, వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు, చింతా నాగబాబు, వనవాసీ శబరి బాలికా నిలయ కార్యదర్శి బందా స్వరూపరాణి, ఇరసవడ్ల రాము, శివరాజు కిషోర్, వెంకట్రావు, వేములపల్లి ప్రవీణ్ బాబు, మీసాల శ్రీనివాస్, గుమ్మడి నవ భారతి లతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

# ఆదివాసీ చట్టాలను పటిష్ఠంగా అమలు చేయాలి

**– తహసీల్ కార్యాలయం ముట్టడించిన తుడుందెబ్బ**




**చర్ల, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** ఆదివాసీ హక్కులు, చట్టాలను పటిష్ఠంగా అమలు చేయాలని తుడుందెబ్బ డిమాండ్ చేసింది. ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) ఆధ్వర్యంలో శనివారం ఆదివాసులు తహసీల్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ముందుగా బస్టాండ్ సెంటర్ లోని తుడుందెబ్బ కార్యాలయం నుంచి తహసీల్ కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించి కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ పరిధిలో ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీల హక్కులు, చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో దీర్ఘకాలంగా పరిష్కారం కాకుండా ఉన్న భూ సమస్యలను పరిష్కరించి, అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేసారు. 1/70 భూ బదలాయింపు నియంత్రణ చట్టాన్ని, 1996 పీసా చట్టాన్ని ఏజెన్సీ ప్రాంతంలో సమర్ధవంతంగా అమలు చేయాలని అన్నారు. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం అర్హులైన ఆదివాసులకు పోడు భూముల హక్కు పత్రాలు మంజూరు చేయాలని, ఆదివాసీల సహజ వనరులు, సంపద, భూములను పరిరక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. గతంలో జారీ చేసిన నకిలీ ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలపై విచారించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివాసీ విద్యార్థులకు అవసరమైన ఆదాయ, ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలను సకాలంలో మంజూరు చేయాలని, మండల కేంద్రంలోని సర్వే నంబర్ 117లో ప్రభుత్వ భూమిని గుర్తించే రెవెన్యూ బోర్డులు ఏర్పాటు చేయాలని అదికారులకు విజ్ఞప్తి చేసారు. చర్ల గ్రామకంఠంలోని ప్రభుత్వ భూములను గుర్తించి, ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. గోదావరి లంక భూములు, రేగడి భూములపై జరిగినట్లు ఆరోపణలు ఉన్న ఆక్రమణలను విచారించి, బాధ్యులపై చట్ట ప్రకారం సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారానికి సంబంధించి చర్ల తహసీల్దార్ శ్రీనివాస్ క వినతిపత్రం అందజేశారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించి, తగిన చర్యలు తీసుకునేలా సిఫారసు చేయాలని కోరారు. ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రక్షణ చట్టాలు అమలుకాకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఆదివాసీ గొండ్వాన రాష్ట్రం ఏర్పాటు డిమాండ్‌పై కూడా పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు తాటి రామకృష్ణ, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇర్ప ప్రకాష్ దొర, మండల అధ్యక్షులు పూనెం రవికిరణ్, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు పర్శిక గోపాల్, ప్రధాన కార్యదర్శి కోరం బిక్షపతి, ఉపాధ్యక్షులు తుర్రం ఆదినారాయణ, పురిటి ప్రశాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ కలం శ్రీనివాస్, దబ్బా అనిల్ కుమార్, కణితి రామారావు, కుర్నపల్లి సర్పంచ్ శ్యామల తిరుపతి, సోడి రవీంద్ర, సోడి సందీప్, సరెం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి ఆలయంకు ఇత్తడి సామాగ్రి అందజేత





**చర్ల, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** భద్రకాళీ దేవీ శరన్నవ రాత్రిలో భాగంగా మండలంలోని తేగడ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి వారి దేవాలయానికి తెనాలి వాస్తవ్యులు తిరుమలపూడి నాగ దుర్గ, కుమారుడు విజయ్ వర్ధన్, కుమార్తె పూజశ్రీ రూ. 50 వేల విలువ చేసే ఇత్తడి సామగ్రిని అందజేశారు. ఏక హారతి, ద్విహారతి, త్రీ, చతుహు, పంచ హారతి, వ్యాఘ్ర హారతి, నక్షత్ర హారతి,ఇత్తడి తాంబూలాలతో పాటు ఇత్తడి బిందెలు, ఇత్తడి కుందులు, ఇత్తడి సెటారీ, పంచ పాత్రలు, స్వామి వారికి అభిషేకం చేయునపుడు జల్లెడ పట్టే అభిషేక ఇత్తడి పళ్ళెం, పెద్ద స్టీలు గిన్నె, నివేదన చేసే ఇత్తడి గిన్నెలను వీరభద్ర స్వామి వారి దేవస్థానమునకు అంద జేశారు. ఈ సందర్భంగా దాతలకు దేవాలయం తరుపున ఆలయ మర్యాదలు చేసి శాలువాతో సత్కరించారు. ఆలయ నిర్వాహకులు యల్లమందల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో అర్చకులు భాను ప్రకాష్ తెచ్చిన ఇత్తడి సామగ్రి కి సంప్రోక్షణ చేసి గణపతి పూజ, రుద్రాభిషేకం, భద్రకాళీ కుంకుమ పూజ చేసి ఆశీర్వచనాలను అజదచేసారు. ఈ కార్యక్రమంలో యల్లమందల జగదీష్, శివ ప్రతాప్, జ్యోత్స్న, రమణి, భావన, ప్రవీణ్ కుమార్, పేకేటి సుబ్బారావు, మాధురి, విద్య శ్రీ సాయి, శృతి మద్ది భాస్కర రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

మనం



# చర్ల

**చర్ల మేజర్ పంచాయతీ - చర్ల మండలం**

## సరస్వతీ దేవి అవతారంలో అమ్మవారు తేగడలో అకరాభ్యాసం







**చర్ల, అక్టోబర్ 16 (మనం న్యూస్):** శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఎనిమిదో రోజైన శుక్రవారం నాడు చర్ల దుర్గమ్మ ఆలయంలో అమ్మవారు శ్రీ సరస్వతీ దేవి అవతారంలో దర్శనమిచ్చారు.జ్ఞానానికి, విద్యకు, సంగీతానికి అధిదేవత అయిన సరస్వతీ దేవి అలంకరణలో అమ్మవారిని చూడటానికి భక్తులు తండోపతండాలుగా తర లివచ్చారు. తెల్లని చీరలో చేతిలో వీణ, వేదాలతో, అభయ హస్తంతో దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకుంటే బుద్ధి వికసిస్తుందని, విద్యార్థులకు విజయం చేకూరుతుందని పురోహితులు తెలిపారు. తేగడ ఆలయంలో సరస్వతీ దేవి సహ స్రనామార్చన, వేద పఠనం, అక్షర పూజలు ఘనంగా నిర్వహించారు. 25 మంది విద్యార్థులు తమ పుస్తకాలను అమ్మవారి వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేయించుకున్నారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

స్దానిక సమస్యలను పరిష్కరించాలి

## స్దానిక సమస్యలను పరిష్కరించాలి

### గ్రామ పంచాయతీలలో వినతిపత్రాల అందజేత




**చర్ల, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బిఆర్ఎస్ ఆద్వర్యంలో అన్ని గ్రామ పంచాయతీలలో ఆ పార్టీ శ్రేణులు శనివారం వినతి పత్రాలను అందచేసారు. పార్టీ పిలుపులో బాగంగా మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, కో కన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్ ఆద్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలోని సమస్యలతో పాటు వీధి దీపాలు, విద్యుత్ లైటింగ్, పారిశుద్ధ్యం, మురుగు కాలువల శుభ్రత, చెత్త తొలగింపు, తాగునీటి సరఫరా తదితర సమస్యలను గుర్తించి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని వినతిపత్రాలలో పేర్కొన్నారు. పార్టీ సీనియర్ నాయకులు కనుకు భద్రం, అలవాల కృష్ణ ఆద్వర్యంలో చర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి రాంబాబుకు వినతిపత్రం అందచేయగా,ఆర్ కొత్తగూడెం పంచాయతీలో గొర్ల రాజబాబు ఆధ్వర్యంలో, కలివేరులో ప్రసాద్ ఆధ్వర్యంలో, గొమ్ము గూడెంలో సంతపూరి సతీష్, లింగాపురంలో తడికల బుల్లేబ్బాయి, కిషోర్ గొంపల్లిలో రాట్నాల శ్రీరామ్మూర్తి, గోవర్ధన్, మొగళ్ళపల్లిలో యడ్ల రామదాసు, సుబ్బంపేటలో ఉబ్బా చంటి, తిప్పాపురంలో కారం కన్నారావు, తేగడలో సత్యనారాయణ రాజుల ఆద్వర్యంలో వినతిపత్రాలను అందచేసారు. కార్యక్రమంలో తోటపల్లి మాధవరావు, పంజా రాజు, కాకి అనిల్, గోరింట్ల వెంకటేశ్వరావు, తడికల బుల్లెబ్బాయి, పాసిగంటి సంతోష్, గాదంశెట్టి కిషోర్, కుకడపు సాయి, వంకాయల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మనం



# ఇల్లందు

ఇల్లందు మున్సిపాలిటీ - ఇల్లందు మండలం - టేకులపల్లి - కామేపల్లి

## టేకులపల్లిలో ఘనంగా మహాలక్ష్మీ దేవి అలంకరణ

### – 5 లక్షలతో అమ్మవారి విశేష పూజలు



**టేకులపల్లి,అక్టోబర్ 17(మనం న్యూస్):** టేకులపల్లి మండల కేంద్రంలోనీ బ్రహ్మంగారి వీధి నందు త్రిశూల్ యూత్ఆధ్వర్యంలో గత 5 సంవత్సరాలుగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా,విజయవంతంగా కొనసాగుతున్నాయిఇందులో భాగంగా శనివారం నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారు శ్రీ మహాలక్ష్మీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా త్రిశూల్ యూత్ కమిటీ సభ్యులు రూ. 5 లక్షల వేయంతో అమ్మవారికి అత్యంత శోభాయమానంగా విశేష అలంకరణ గావించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో ధూపదీప నైవేద్యాలు,ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రిశూల్ యూత్ కమిటీ ప్రతినిధులు రావూరి సతీష్,మోకాళ్ళ సునీల్,బొడ్డుపల్లి బ్రహ్మాచారి,నల్లమోతు వెంకటేశ్వర్లు,ఆకారపు ప్రవీణ్,రాయల అన్వేష్ రావు,గుమ్మడోజు తిరుపతి,థౌడోజు మణికంఠ,థౌడోజు టింకు,రాయల సంపత్,భూక్యా అనిల్,జాటోత్ శ్రీరాం,కనగాల సతీష్,సాయి తేజ,తనీష్,కౌశిక్ ఇతర యూత్ సభ్యులు,గ్రామ పెద్దలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఇల్లందు 23వ వార్డులో ఘనంగా సహస్ర పుష్పార్చన సామూహిక కుంకుమ పూజ...





**ఇల్లందు, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** ఇల్లందు 23వ వార్డు 24 ఏరియాలో ఏర్పాటుచేసిన శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం అమ్మవారు, శ్రీ మహాలక్ష్మి దేవి, అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా మహాలక్ష్మి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగాసాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఇది ఇలా ఉండగా శుక్రవారం రాత్రి అమ్మవారికి మహా సహస్ర పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చకులు ఉదయభాస్కర్,నేతృత్వంలోబృందం ఆధ్యాంతం సహస్ర పుష్పార్చన కుంకుమార్చన శాస్త్రోక్తంగావేదమంత్రోచ్చారణ తోకార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమంలో 23 వ వార్డు మహిళా మణులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## బతుకమ్మ సంబరాలు, ఫ్యామిలీ డే ఏర్పాట్లను పరిశీలించిన జీఎం వి. కృష్ణయ్య







**ఇల్లందు, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** ఇల్లందుఏరియాలోని జేకే కాలనీలో గల బ్లాక్ డైమండ్ స్టేడియంలో అక్టోబర్ 18న నిర్వహించనున్న బతుకమ్మ సంబరాలు, ఫ్యామిలీ డే వేడుకలకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను ఏరియా జనరల్ మేనేజర్, వి. కృష్ణయ్య, శనివారం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పర్సనల్, సివిల్, ఎలక్ట్రికల్ విభాగాలఅధికారులుసమన్వయంతో అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. బతుకమ్మ ఆడే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని, స్టేడియానికి వచ్చే ప్రతి ఒక్కరికీ తాగునీటిసౌకర్యంఅందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. అలాగేమైదానంలోని గడ్డినితొలగించి,పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, బతుకమ్మ నిమజ్జనం చేసే ప్రదేశంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొంటూ, మహిళలు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొనేలా వేడుకలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగానిర్వహించాలని జీఎం తెలిపారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు, ఫ్యామిలీ "డే" వేడుకల్లో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పట్టణ ప్రజలు, మహిళలందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జీఎం వి. కృష్ణయ్య కోరారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జి.యం జాకీర్ హుస్సేన్, డీజీఎం (పర్సనల్) అజ్మీర్ తుకారాం, డీజీఎం (ఏరియా వర్కషాప్) నాగరాజు నాయక్, డీవైఎస్ వినయ్ సాగర్, ఎన్విరాన్‌మెంట్ అధికారి నరసింహారావు, దేవేందర్ నాయక్, షాకిబ్ హుస్సన్, సంజయ్, జూనియర్ ఇన్స్పెక్టర్ రాజేష్, సీనియర్ పి.ఓ జి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు సమస్యల పరిష్కారానికి పంచాయతీ సెక్రెటరీకి వినతి పత్రం అందించిన టీఆర్ఎస్ నేతలు



**ఇల్లందు, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** బిఆర్ఎస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు రేగ కాంతారావు, ఆదేశాల మేరకు శనివారంఇల్లందుమండలబొజ్జాయిగూడెం గ్రామపంచాయతీ అధ్యక్షులు గంట నారాయణ, ఆధ్వర్యంలో పంచాయతీలో ఉన్న సమస్యలపై సెక్రెటరీ కి గ్రామపంచాయతీలో ఉన్న పలు సమస్యల పరిష్కారానికి వినతి పత్రం,అందించారుఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా పారిశుద్ధ్య, సమస్యలు త్రాగునీరు నీటి కొరత, దోమల నివారణ, వాటర్ ట్యాంక్ క్లీనింగ్, కరెంటు సమస్యలు, వీధిలైట్ల, సమస్యలు, రోడ్లపై లారీలు నిలపడం వల్ల ప్రమాదాలు, మిషన్ భగీరథ రాకముందు ఉన్న బోర్లవినియోగించుకోవడం గ్రామపంచాయతీలో ప్రతి గ్రామంలో ఉన్న బావులకు శుభ్రం చేయడం వంటి సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగిందిని వారు వివరించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గడ్డం వెంకన్న, ఒకటో వార్డు నెంబర్ బొర్రా సుభాష్, ఈసం హరీష్ చీమల శ్రీను, సిరిముల్లా సురేష్, చీమల విష్ణు, శివరాత్రి సురేష్, పెద్దవైన ప్రవీణ్, కొరస నాగేంద్రబాబు, మాదారం సతీష్, కల్తీ సాయి, మండల నాయకులు మూలగుండ్ల ఉపేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల వేతన బకాయిలపై.ఎల్.ఎస్.ఎన్.ఓబి కార్మికులు హెడ్ ఆఫీస్ ముందు ధర్నా..





**టేకులపల్లి,అక్టోబర్ 17(మనం న్యూస్):** కోయగూడెం ఎల్ ఎస్ ఎన్ ఓబి లో విధులు నిర్వహించిన కార్మికులకు రావాల్సిన వేతన బకాయిలపై శనివారం సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు .అనంతరం సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు ఎండి రాశుద్దీన్ అధ్యక్షతన జరిగిన ధర్నాకార్యక్రమంలో జేఏసీ నాయకులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్రనాయకులు వంగ వెంకట్ సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి,ఐ ఎఫ్ టి యు రాష్ట్ర, నాయకులు డి. ప్రసాద్ టి యు సి ఐ జిల్లా కార్యదర్శి ఎస్కే యాకూబ్ షావలి మాట్లాడుతూ సింగరేణి ఎల్ ఎస్ ఎన్ యాజమాన్యం నుండి కార్మికులకు రావాల్సిన బకాయిలను సింగరేణి యాజమాన్యం చొరవ తీసుకొని ఇప్పించాలని కోరారు. దసరా పండగ సమీపిస్తున్న ఈ సందర్భంలో సింగరేణి యాజమాన్యం కార్మికులకు రావాల్సిన బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియడల కార్మిక కుటుంబాలతో కలిసి హెడ్ ఆఫీస్ ముందు పికెటింగ్ నిర్వహిస్తామని తెలియజేశారు. కార్మికులకు వేతనం ఈపీఎఫ్ బోనస్ బకాయిలు సుమారు నాలుగు కోట్ల 50 లక్షలు రూపాయలు రావలసి ఉందని ఇట్టి బకాయిలపై ఎల్ ఎస్ యాజమాన్యం మొండి వైఖరిని విడనాడి తక్షణమే కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎల్ ఎస్ ఎన్ కంపెనీ యాజమాన్యం కార్మికుల బకాయిల విషయంపై స్థానిక ఎమ్మెల్యే పోలీసు ఉన్నతాధికారులకు ఇచ్చిన హామీలను కూడా విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోసిఐటియు నాయకులు యస్ ఎ నభి,భూక్యా రమేష్, ఏఐటీయూసీ నాయకులు దేవరకొండ శంకర్, జి వీరస్వామి, కిష్టాపర్, ఐ ఎఫ్ టి యు నాయకులు ఎన్ సంజీవ్ టి యు సి ఐ నాయకులు నాయకులు పాయం వెంకన్న,పెద్ద బోయిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# శేషగిరి నగర్‌లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటన..

## - ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు
## - పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, అక్టోబర్ 17(మనం న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు శనివారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శేషగిరి నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు, పారిశుధ్య నిర్వహణతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలిప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు. పథకాల అమలులో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకొని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలని పేర్కొన్నారు.పేదలకు ఇందిరమ్మ ఇళ్లతో భరోసా కాలనీలో సొంత ఇళ్లు లేని నిరుపేద కుటుంబాల వివరాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన కుటుంబాలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేస్తామని తెలిపారు. ఇళ్లులేక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా సంబంధిత అధికారులు చొరవ చూపాలని సూచించారు.సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టి శేషగిరి నగర్‌లో అంతర్గత రహదారుల పరిస్థితిని, డ్రైనేజీ సమస్యలను ఎమ్మెల్యే పరిశీలించారు. కాలనీలో అవసరమైన ప్రాంతాలను గుర్తించి సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తాగునీటి సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలికాలనీలో తాగునీటి సరఫరా పరిస్థితిపై ఎమ్మెల్యే స్థానికులను అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరాలో సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ప్రతిరోజూ స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

కాలనీలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచాలని, డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజారోగ్యానికి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు తెలిపారు. ప్రజలు





ఎదుర్కొంటున్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, వాటిని గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

**ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యత**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, సీసీ రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ వంటి ప్రజల నిత్యజీవితానికి అవసరమైన సదుపాయాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.శేషగిరి నగర్ పర్యటనలో ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు, మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, జిల్లా, మండల ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఉపకార వేతన చెక్కుల పంపిణీ

## - 8 మంది విద్యార్థులకు రూ.90 వేల విలువ కలిగిన చెక్కులను పంపిణీ
## - మణుగూరు కమ్మ మహాజన సేవా సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం

**మణుగూరు, అక్టోబర్ 17(మనం న్యూస్):** పేద విద్యార్థులను ప్రోత్సహించి, వారి ఉన్నత విద్యకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య సహకారంతో మణుగూరు కమ్మ మహాజన సేవా సంఘం ఆధ్వర్యంలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన పేద విద్యార్థులకు ఉపకార వేతన చెక్కులను పంపిణీ చేశారు.ఆర్థిక ఇబ్బందులు విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆటంకం కాకూడదనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితులు అనుకూలించక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు ఎంతో తోడ్పాటునందిస్తాయని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.విద్య అనేది వ్యక్తిగత అభివృద్ధికే కాకుండా కుటుంబ, సామాజిక అభ్యున్నతికి కూడా పునాది అని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో చదువుకోవాలని వారు సూచించారు. విద్యార్థులకు అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని తెలిపారు.సామాజిక సేవలో భాగంగా పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న తెలంగాణ కమ్మవారి సేవా సంఘాల సమాఖ్యకు మరియు కమ్మ వారి సేవా సంఘాల అధ్యక్షులు శేరిలింగంపల్లి శాశన సభ్యులు అరెక పూడి గాంధీ కి మణుగూరు కమ్మ మహాజన సేవా సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ అర్హులైన పేద విద్యార్థులను



గుర్తించి, వారి విద్యాభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సంఘాలు కృషి చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులు మాట్లాడుతూ తమ విద్యకోసం ఆర్థికంగా ప్రోత్సహిస్తున్న సంఘ సబ్యులకు రాష్ట్ర కమిటి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో ఆదర్శం గా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మ మహాజన సేవా సంఘం అధ్యక్షులు ఉప్పలపాటి వెంకట రాంబాబు, ప్రధాన కార్యదర్శి తోటకూరి సతిష్ కుమార్, కోశాధికారి మానుకొండ ఉమాకర్, దండా రాధాకృష్ణ ,పుచ్చకాయల శంకర్, పొశం భాస్కర్, యలమాటి పూర్ణ, కరివేద వెంకటేశ్వర రావు, కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మనం



# మణుగూరు

మణుగూరు మున్సిపాలిటీ - మణుగూరు మండలం - అశ్వాపురం - బూర్గంపాడు

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి



**అశ్వాపురం, అక్టోబర్ 17, ( మనం న్యూస్ ):** బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం అశ్వాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ సదర్ లాల్, ఉపసర్పంచ్ తుళ్లూరి ప్రకాష్ రావు, పంచాయతీ కార్యదర్శి యాకుబ్ లకు వినతిపత్రం అందజేశారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని గ్రామాల్లో వీధి దీపాలు, విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణ, మురుగు కాలువల శుభ్రత, చెత్త తొలగింపు, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. పండుగల సమయంలో ప్రజలు, మహిళలు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. చింతలచెరువు బతుకమ్మ గద్దెల వద్ద ఉన్న పలు సమస్యలను పరిష్కరించి, పండుగ నిర్వహణకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు భాగవతపు సతీష్, మడిపల్లి రమేష్, కొమ్ము రాంబాబు, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు అరసవెల్లి పవన్, సమ్మయ్య పాల్గొన్నారు.

## చింతిర్యాల కాలనీలో ముమ్మరంగా పారిశుధ్య పనులు



**అశ్వాపురం, అక్టోబర్ 17 ( మనం న్యూస్ ):** మండల పరిధిలోని చింతిర్యాలకాలనీ గ్రామపంచాయతీలో సర్పంచ్ కొర్సా అలివేలు ఆధ్వర్యంలో శనివారం మెయిన్ రోడ్డుకి ఇరువైపులా వున్న చెత్తను పంచాయతీ సిబ్బంది శుభ్రం చేశారు. గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా జరుగుతున్న వేళ సర్పంచ్, ఉపసర్పంచ్‌వెన్న అశోక్ కుమార్ దగ్గరుండి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలోని ప్రజలు మీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, మురుగునీటిని బయటికి వదలకుండా ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, వారానికి మూడుసార్లు పంచాయతీ ట్రాక్టర్ వస్తుందని, తడి చెత్త-పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని ప్రజలకు సూచించారు. మీ పశువులను రోడ్లపై కట్టేయకుండా మీ స్వంత స్థలాలలోనే ఉంచుకోవాలని తెలియజేశారు. గ్రామపంచాయతీకి ప్రజలు సహకరిస్తేనే పంచాయతీ అభివృద్ధి పథంలో ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జ్యోతి,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై గుంతలు పూడ్చివేత



**అశ్వాపురం, అక్టోబర్ 17 ( మనం న్యూస్):** మణుగూరు - కొత్తగూడెం ప్రధాన రహదారిపై మొండికుంటలో పలుచోట్ల పెద్ద పెద్ద గుంతలఏర్పడి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఆర్ అండ్ బి అధికారులు స్పందించి శనివారం రహదారిపై వున్న గుంతలను పూడ్చి రోలర్ తో చదును చేయించారు. గుంతలతో ప్రమాదాలు పొంచి ఉన్నాయని, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గతంలో వచ్చిన వార్త కథనాలు, ఫిర్యాదులు, ఆందోళనల నేపథ్యంలో అధికారులు మరమ్మతు చర్యలు చేపట్టారు. ప్రధాన రహదారిపై గుంతలు పూడ్చివేయడంతో వాహనదారులు ఊరట చెందారు. రహదారిపై మళ్లీ గుంతలు ఏర్పడకుండా నాణ్యమైన మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన చోట్ల పూర్తిస్థాయి రోడ్డు పునరుద్ధరణ పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

మనం



# పినపాక

మణుగూరు - అశ్వాపురం - పినపాక - కరకగూడెం - ఆళ్లపల్లి - గుండాల- బూర్గంపాడు

## మాట నిలపెట్టుకున్న పాయం వెంకటేశ్వర్లు, చిత్ర పటానికి పాలాభిషేకం

- పినపాక శాసనసభ్యులు, ఎస్టీ,సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు
- యం ఎల్ ఏ పాయం వెంకటేశ్వర్లు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గుండాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**గుండాల, అక్టోబర్ 17(మనం న్యూస్):** గుండాల మండలం లో వారం రోజుల్లో డాక్టర్ ని కేటాయిస్థానని హామీ ఇచ్చి , ఇచ్చిన మాట ప్రకారం వారం రోజుల్లోనే 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా పర్మనెంట్ డాక్టర్ ని కేటాయించడం జరిగింది.ఇచ్చిన మాట నిలపెట్టుకునందుకు గుండాల మండల కేంద్రం లో గ్రంధాలయం ఏర్పాటు చేస్తునందుకు గుండాల మండలంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊకె బుచ్చయ్య ఆధ్వర్యంలో గుండాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో పాయం వెంకటేశ్వర్లు చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి యస్ కె ఖదీర్ ఈ సందర్బంగా మాట్లాడుతూ గతంలో కూడా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాస్పిటల్ లో 108 మరమ్మతులకు గురి అయిన విషయం తెలుసుకుని వెంటనే డి యం హెచ్ వో తో మాట్లాడి కొత్త 108 వాహనాన్ని కేటాయించడం జరిగింది అని గ్రంధాలయం ఏర్పాటుతో గిరిజన ప్రాంతం అయినా గుండాల మండల ప్రజలకు ఉన్నత చదువుల ప్రభుత్వ ఉద్యోగాల కోసం, కష్టపడుతున్న విద్యార్థిని విద్యార్థుల కు ఎంతో ఉపయోగ కరం అని ఇలా మండల ప్రజలకు ఎలాంటి అవసరం ఉన్నా అంటే నేను ఉన్నా అని దైర్యం చెపుతూ మండల ప్రజలకు అన్ని వేలలా కాపాడుకుంటున్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కి మండల ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పొంబోయిన ముత్తయ్య,యస్ సి సెల్ మండల అధ్యక్షులు గుర్రం పుష్పరాజ్,మండల నాయకులు వాంకుడోత్ బీకోజీ, బొర్రా వెంకటేశ్వర్లు, యస్ కె అబ్దుల్ నభి, యస్ కె కాసీం, సూర్నబాక కిషన్, గుండాల గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాంకుడోత్ రమేష్, యువజన నాయకులుఎస్ కె ఇస్రార్,బొంగు చంద్రశేఖర్,అరెం నరసింహారావు, గడ్డం రాజేష్,వార్డు సభ్యులు ఈసం చంద్రయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి కుంకుమ పూజ ఘనంగా నిర్వహించారు



**గుండాల,అక్టోబర్ 17(మనం న్యూస్):** గుండాల మండల కేంద్రంలో ఘనంగా దేవీ శరన్నవారాత్రులలో భాగంగా శనివారం శ్రీ మహాలక్ష్మీ అవతారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మహిళలకు ఘనంగా కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

- ఎల్నినో ప్రభావాలను సమిష్టిగా ఎదుర్కొందాం.
- ఇందిరమ్మ లబ్ధిదారులను ఇసుక విషయంలో ఇబ్బంది పెట్టవద్దు.
- దసరా పండుగ తర్వాత ఇందిరమ్మ ఇండ్ల రెండో జాబితా.





**పినపాక, అక్టోబర్ 17(మనం న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని దీనిలో భాగంగా అన్ని వర్గాల వారికి ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ వారి అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే, ఎస్టి సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సన్న బియ్యం పథకం దేశానికి రోల్ మోడల్ గా నిలిచిందని, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు తలెత్తినా కూడా సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రేషన్ కార్డులు మంజూరయ్యాయని నేడు అదే కాంగ్రెస్ ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని బి.ఆర్.ఎస్ పాలనలో నూతన రేషన్ కార్డులను మంజూరు చేయలేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి,గృహలక్ష్మి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, గ్యాస్ సబ్సిడీ, రుణమాఫీ తదితర పథకాలకు అనేక వేల కోట్ల రూపాయలను కేటాయించి సంక్షేమ పథకాలను నిరంతరాయంగా అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతి ఒక్క ఓటరు మద్దతు పలకాలని కోరారు.

**- ప్రతి కుటుంబానికి స్మార్ట్ కార్డు ప్రయోజనాలు :**

ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ కార్డు ప్రయోజనాలను ప్రతి కుటుంబం పొందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు. మండల వ్యాప్తంగా 11265 రేషన్ కార్డులు ఉన్నాయని, వీటికి అదనంగా 1242 కొత్త రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేస్తామని అన్నారు.అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని, సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరమైన సహకారం అందించాలని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. మండలంలోని అధికారుల పనితీరు సంతృప్తికరంగా ఉందని మరికొంత మెరుగుపరుచుకుంటే సత్ఫలితాలు అభివృద్ధి రూపంలో సాధించుకునే అవకాశం ఉంటుందని సూచించారు.

**- ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కష్టాలు తొలగించాలి :**

పినపాక మండలంలో మొత్తం 663 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని కానీ కేవలం 171 మాత్రమే ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవడం జరిగిందని, అసంపూర్తిగా వివిధ దశలో ఉన్న మిగతా ఇండ్లను పూర్తి చేయించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జరుగుతున్న ఆలస్యానికి ఇసుక కొరత కారణమని మా దృష్టికి వచ్చిందని,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టే లబ్ధిదారులను ఇసుక విషయంలో ఇబ్బందులకు గురిచేయవద్దని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సూచించారు. పేద కుటుంబాలు సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని, నిర్మాణ పనులు సజావుగా సాగేందుకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ఇసుక సరఫరా విషయంలో లబ్ధిదారులకు అనవసరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఫారెస్ట్, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని పేర్కొన్నారు.

**- ఎల్నినో ప్రభావాలను సమిష్టిగా ఎదుర్కొందాం :**

వాతావరణ మార్పులు, ఎల్నినో ప్రభావాల నేపథ్యంలో వ్యవసాయ రంగం ఎదుర్కొనే సవాళ్లపై రైతులు, అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడనున్న నేపథ్యంలో నీటి లభ్యతను అంచనా వేయాలని, సాగు ప్రణాళికను జాగ్రత్తగా రూపొందించుకోవాలని ఈ క్రమంలో వాణిజ్య పంటల వైపు రైతు దృష్టి సారించడం మూలాన ఆర్థిక అభివృద్ధి సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. అందుబాటులో ఉన్న వాతావరణ, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను అనుసరించి రైతులు నిర్ణయాలు తీసుకోవాలని, మండలంలోని రైతులు వరి సాగు చేయవద్దని మునగ,మినుములు, పెసలు, కందులు, నువ్వులు తదితర వాణిజ్య పంటలను సాగు చేస్తే ప్రభుత్వం అందించే సబ్సిడీలకు అర్హులవుతారని కోరారు.

**- దసరా తర్వాత ఇందిరమ్మ ఇళ్ల రెండో జాబితా :**

ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ఆశలు పెట్టుకున్న అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. దసరా పండుగ అనంతరం ఇందిరమ్మ ఇళ్ల రెండో జాబితా విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. నిర్మాణం మొదలు పెట్టని, అసంపూర్తి నిర్మాణాలతో ఆగిన ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తిచేసే విధంగా అధికారులు చొరవ చూపాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల అమలులో నిజమైన లబ్ధిదారులను గుర్తించడమే కాకుండా ఎంపికలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, ఏవో వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై డిటి ప్రభాకర్ రావు, వెటర్నరీ వైద్యురాలు శిరీష, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రవీణ్, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రామనాథం, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీలు శ్రీనివాసరెడ్డి,బోడ రమేష్, ఆత్మ కమిటీ జిల్లా అధ్యక్షులు మద్దెల సమ్మయ్య, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు పూనెం వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షులు అచ్చా నవీన్,ఉప సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు రాజేష్, గ్రామపంచాయతీ సర్పంచులు,ఉప సర్పంచులు స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ గృహాలు : ఎమ్మెల్యే పాయం.



**పినపాక, అక్టోబర్ 17 ( మనం న్యూస్ ) :** అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేస్తామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టుల సేవలు అభినందనీయమన్నారు. సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఇల్లు లేని అర్హులైన జర్నలిస్టులను గుర్తించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అవకాశం కల్పించే అంశంపై కృషి చేస్తామని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, అర్హులకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.జర్నలిస్టులు తమ వృత్తిపరమైన బాధ్యతలను నిర్వర్తించడంతో పాటు కుటుంబ పోషణ, పిల్లల చదువులు, నివాసం వంటి అనేక అంశాల్లో ఆర్థిక ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారని,ఈ నేపథ్యంలో అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అవకాశం కల్పిస్తే వారి జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు కుటుంబాలకు భద్రత కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ బృహస్పతి, నిమ్మలింగారెడ్డి, కొంపెల్లి సంతోష్, కట్టా శ్రీను, నిట్ట వెంకటేశ్వర్లు, దొడ్డ శ్రీనివాసరావు, సత్రపల్లి సారయ్య పాల్గొన్నారు.

## ఆలయాల వద్ద అన్నదాన వితరణ



**చర్ల, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** గణపతి నవరాత్రులు ముగింపు సందర్భంగా చర్ల పోలీస్ స్టేషన్ సమీపంలోని ముత్యాలమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మరోవైపు శ్రీ దేవి శరన్నవ రాత్రుల సందర్భంగా అంబేద్కర్ సెంటర్ లోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రెండు కార్యక్రమంలోనూ భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి, అమ్మవార్ల అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## వెన్నముద్దల బతుకమ్మ సంబరాల్లో మహిళల సందడి





**చర్ల, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** బతుకమ్మ సంబరాలలో భాగంగా 8వ రోజైన శనివారం చర్ల మండల వ్యాప్తంగా వెన్నముద్దల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు.వెన్న, బెల్లం, నెయ్యితో చేసిన ముద్దలను బతుకమ్మకు నైవేద్యంగా సమర్పించి, మహిళలు పెద్ద బతుకమ్మలు పేర్చారు. సాయంత్రం గ్రామ కూడలిలో ఒకచోట చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఆడిపాడారు. శ్రీకృష్ణుడికి ఇష్టమైన వెన్నముద్దలను బతుకమ్మకు నైవేద్యంగా పెడతారు. ఈ రోజు బతుకమ్మను కొలిస్తే పిల్లలకు ఆరోగ్యం, కుటుంబంలో ఆనందం కలుగుతుందని భక్తుల నమ్మకం.చర్ల మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామ పంచాయతీల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. నేడు చివరి రోజు సద్దుల బతుకమ్మను ఘనంగా జరుపుకునేందుకు మహిళలు ఏర్పాట్లు చేస్తున్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల వేదిక డివిజన్ అధ్యక్షునిగా పటేల్



**చర్ల, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక భద్రాచలం డివిజన్ అధ్యక్షుడిగా చర్లకు చెందిన పటేల్ వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బట్టు రాజేందర్ నాయక్ ఉత్తర్వులను జారీ చేసారు. ఈ సందర్భంగా పటేల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డివిజన్ లోని ప్రతి ఉద్యమకారుడికి ప్రభుత్వం తలపెట్టిన సంక్షేమ ఫలాలు అందే విదంగా చర్యలు తీసుకొని ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ఆన్ లైన్ రిజిస్టర్ చేయించుకునే విదంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. డివిజన్ లోని అన్ని మండలాలలో నూతన కమిటీలను నియమించి ప్రతి ఉద్యమకారునికి న్యాయం జరిగేలా చేస్తామని వెల్లడించారు. తనపై నమ్మకం ఉంచి పదవిని కట్టబెట్టిన జిల్లా అధ్యక్షుడికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ









**చర్ల, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా చర్లలోని శ్రీ కనకదుర్గమ్మ, త్రికూట దేవాలయం, బందాలమ్మతల్లి ఆలయం, శివాలయం, అంబేద్కర్ సెంటర్, లారీ ఓనర్స్ అసోసియేషన్, సాలె బజార్, మొగల్లపల్లి రామాలయం, తేగడ, కుదుబూరు ఆలయాలలో అమ్మవారు శనివారం శ్రీ మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఐశ్వర్యానికి, సంపదకు, సౌభాగ్యానికి ప్రతీక అయిన మహాలక్ష్మి రూపంలో అమ్మవారిని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుండే భక్తులు ఆలయాల వద్దకు పోటెత్తారు. బంగారు వర్ణపు చీరలో, చేతుల్లో బంగారు పతకాలు, పద్మాలతో, వరద హస్తంతో దర్శనమిస్తున్న అమ్మవారిని చూసి భక్తులు పులకించిపోయారు.మహాలక్ష్మి దేవిని దర్శించుకుంటే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని, ఆర్థిక ఇబ్బందులు తొలగిపోయి, వ్యాపారాల్లో లాభాలు వస్తాయని, ఇంటిలో సుఖ సంతోషాలు వెల్లివిరుస్తాయని పురోహితులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయాలలో ఉదయం నుండి మహాలక్ష్మి అష్టోత్తర పూజ, కుంకుమార్చన, శ్రీ సూక్త పారాయణం, లలితా సహస్రనామ పారాయణం వైభవంగా నిర్వహించారు. పలు ఆలయాలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక కుంకుమ పూజలు చేశారు.అనంతరం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేసారు.

## గుండాల పి హెచ్ సి కి రెగ్యులర్ డాక్టర్ నియామకం పట్ల హర్షం వ్యక్తం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వాంకుడోత్ అజయ్ (భీకోజి)



**గుండాల, అక్టోబర్ 17(మనం న్యూస్):** గుండాల మండల పరిధిలోని ఏకైక గుండాల పి హెచ్ సి కి నెలల తరబడి రెగ్యులర్ డాక్టర్ లేక మండలంలోని ఆదివాసి, గిరిజన ,గిరిజనేతర పేదలు వైద్య సదుపాయం అందుబాటులో లేక అనేక ఇబ్బందులు ఎదుర్కున్నారని అన్నారు.ఇట్టి విషయాన్ని గౌరవ పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు దృష్టికి కాంగ్రెస్ పార్టీ తీసుకెళ్లగా తను వెంటనే జిల్లా వైద్యాధికారులతో మాట్లాడి రెగ్యులర్ డాక్టర్ ను నియమించడం హర్షించదగిన విషయమని వారన్నారు. మారుమూల ఏజెన్సీ మండలంపై పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఎంతో మక్కువతో పనిచేస్తున్నారని వారన్నారు. అలాగే గిరిజన ప్రాంతంలోని డయాలసిస్ సెంటర్ లేక డయాలసిస్ పేషెంట్ల ఇబ్బందులను మంచి మనసుతో అర్థం చేసుకొని మండల సెంటర్ కు డయాసిస్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేయుటకు ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. విస్తీర్ణంలో అతిపెద్ద మండలం అయినా గుండాల ప్రాంతంలో ప్రైవేటు వైద్యశాలలు అందుబాటులో లేకపోవడం ఈ మండలంలో మెజారిటీ ప్రజానీకం నిరుపేదలుగా ఉండడము తో, ప్రభుత్వ వైద్యశాలపై ఎక్కువగా ఆధారపడుతుంటారని కొత్తగా నియామకమైన డాక్టర్ నాగష్ మండలం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి నిరుపేదలకు వైద్య సౌకర్యాలు అందజేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.గుండాల పీహెచ్సీ సెంటర్ కు రెగ్యులర్ డాక్టర్ ను నియమించడంలో ఎంతో శ్రమించినా పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్వయం సహాయక సంఘాల సభ్యులు వ్యక్తిగత రుణాలను సద్వినియోగం చేసుకోవాలి..

### – వ్యాపారాభివృద్ధికి రూ.2 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు రుణాలు

**కరకగూడెం, అక్టోబర్ 17(మనం న్యూస్):** స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రభుత్వం కల్పిస్తున్న వ్యక్తిగత రుణాల అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సెర్ప్ జిల్లా రిసోర్స్ పర్సన్ కె. సునీల్ కుమార్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం వీవోఏలకు వ్యక్తిగత రుణాలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ.. సెర్ప్ ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులు తమకు ఆసక్తి ఉన్న వ్యాపారాలను ప్రారంభించడంతో పాటు, ఇప్పటికే నిర్వహిస్తున్న వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసుకునేందుకు రూ.2 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు వ్యక్తిగత రుణాలు పొందే అవకాశాన్ని వివరించారు. మహిళలు తమకు నచ్చిన వ్యాపార యూనిట్‌ను ఎంపిక చేసుకొని, ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకోవాలని తెలిపారు. ఆసక్తి ఉన్న సభ్యులు తమకు అనువైన వ్యాపార యూనిట్ వివరాల కోసం స్థానిక సెర్ప్ కార్యాలయాన్ని సంప్రదించాలని దిశానిర్దేశం చేశారు. రుణాలను సద్వినియోగం చేసుకుంటూ స్వయం ఉపాధి ద్వారా స్థిరమైన ఆదాయం పొందాలని సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ కె. సునీల్ కుమార్, అధ్యక్షురాలు సరస్వతి, సీసీ విజయలక్ష్మి, సత్యనారాయణ, వీవోఏలు పాల్గొన్నారు. ఏపిఎం బండి వినోద్ క్రాంతి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.



# వలసదారులకు జేఎస్‌పీడబ్ల్యూ ఆధ్వర్యంలో అన్నదానం

### చిన్నారి పుట్టినరోజు వేడుకల్లో సేవా స్ఫూర్తి..

### 200 మంది వలసదారులకు అన్నదానం

**ఖమ్మం, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** జస్టిస్ ఫర్ సోషల్ పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ (జేఎస్‌పీడబ్ల్యూ) ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ వలసదారులకు అన్నదానం నిర్వహించారు . విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ మేనేజర్ దాట్ల రవితేజ, దివ్య దంపతుల కుమార్తె హద్విత పుట్టినరోజు సందర్భంగా ఈ




కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సుమారు 200 మంది వలసదారులకు అన్నదానం నిర్వహించారు. సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పెదపాక రమేష్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నామా వినోద్ కుమార్, ఉపాధ్యక్షుడు వేముల సీతారామారావు , సంయుక్త కార్యదర్శి మహమ్మద్ అస్గర్, కోశాధికారి మామిళ్లపల్లి నాగయ్యతో పాటు ఈసీ మెంబర్స్ చెన్నబోయి లక్ష్మీనారాయణ , మురికిపూడి బాబురావు , పులిపాటి నరసింహారావు , బత్తుల గోపాలరావు , గడదాస్ అప్పారావు , ఎర్ర నాగరాజు రెడ్డి, పలువురు సభ్యులు హాజరయ్యారు . ఈ సేవా కార్యక్రమంపై స్థానికులు, వలసదారులు హర్షం వ్యక్తం చేశారు .

# వేణుగోపాల్ కుటుంబానికి సిపిఐ నేతల పరామర్శ

**ఖమ్మం, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** టియుడబ్ల్యూజె ఐజెయు రాష్ట్ర నాయకులు, నమస్తే తెలంగాణ బ్యూరో చీఫ్ మాటేటి వేణుగోపాల్ కుటుంబాన్ని శనివారం సిపిఐ నేతలు పరామర్శించారు. ఇటీవల వేణుగోపాల్ తండ్రి మాటేటి శ్రీరాంరావు మరణించిన విషయం విధితమే. శ్రీరాంరావు చిత్ర పటానికి సిపిఐ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు శ్రీరాంరావు కుటుంబానికి ప్రగాఢ –సానుభూతి తెలిపారు. నివాళుర్పించిన వారిలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, నాయకులు తోట రామాంజనేయులు, గాదె లక్ష్మి నారాయణ ఉన్నారు.



# యువత పోరాట పంథాలో ముందుండాలి

- మడుపల్లి గోపాలరావు- కామ్రేడ్ల వర్ధంతి సభలో కీలక వ్యాఖ్యలు
- తలసేమియా బాధిత చిన్నారుల కోసం రక్తదాన శిబిరం
- బండి నారాయణ-ధనమ్మ, లక్ష్మి వర్ధంతి సందర్భంగా నిర్వహణ

**ముదిగొండ అక్టోబర్ 17 (మనం న్యూస్) :** తలసేమియా బాధిత చిన్నారులకు అండగా నిలిచేందుకు సీపీఎం చిరుమర్రి గ్రామశాఖ ఆధ్వర్యంలో బండి రమేష్ నేతృత్వంలో రక్త దాన శిబిరం నిర్వహించారు.కామ్రేడ్ బండి నారాయణ--ధనమ్మ, కేతినేని లక్ష్మి వర్ధంతి సందర్భంగా వర్ధంతి సభ నిర్వహించి వారికి ఘనంగా నివాళులర్పించారు.

**యువత పోరాట పంథాలో ముందుండాలి**

వర్ధంతి సభలో మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ భారతదేశ యువత పోరాట పంథాలో ముందుకు సాగుతోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై యువత దృష్టి సారించి, సంఘటితంగా ఉద్యమాల రూపంలో పోరాడుతోందని పేర్కొన్నారు. యువత ఇదే స్ఫూర్తితో ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటే మతతత్వ రాజకీయ పార్టీల విజయావకాశాలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. యువత సామాజిక సమస్యలపై అవగాహన పెంచుకుని ప్రజల



హక్కుల సాధన కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**కామ్రేడ్ల ఆశయాలకు రక్తదాన నివాళి**

కామ్రేడ్ల ప్రజా ఉద్యమాలు, సమాజ సేవ, వారు అనుసరించిన ఆశయాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. వారి స్ఫూర్తిని కొనసాగిస్తూ తలసేమియా బాధిత చిన్నారులకు అవసరమైన రక్తాన్ని అందించాలనే లక్ష్యంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ, సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు, సీపీఎం మండల నాయకులు కోలేటి ఉపేందర్, సామినేని రామారావు, ముదిగొండ సర్పంచ్ కట్టకూరు ఉపేందర్, మల్లన్నపాలెం సర్పంచ్ కోలేటి వెంకటేశ్వర్లు, చిరుమర్రి సర్పంచ్ సామినేని రాంబాబు, సీఐటీయూ మండల కన్వీనర్ టీఎస్ కళ్యాణ్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వీరభద్రం, బీఆర్ఎస్ నాయకులు మేధా ఎల్లారావు, గాలి రాము, బండి నారాయణ కుటుంబ సభ్యులు, సీపీఎం మండల, గ్రామశాఖ కార్యకర్తలు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్డులు రాక, వైద్యం అందక పెన్షనర్ల పాట్లు

- పెన్షనర్ల బకాయిలు చెల్లింపులు ఎప్పుడు
- పెన్షనర్లు ఉద్యమాలకు సిద్ధంకండి
- ఎస్జిపిఏటి జిల్లా నేత పరిశ పుల్లయ్య

**ఖమ్మం, అక్టోబర్ 17(మనం న్యూస్) :** సమస్యల వలయంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ఉద్యమాలకు సిద్ధం కావాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం, ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య పెన్షనర్లను కోరారు. శనివారం ఎస్జిపిఏటి జిల్లా కార్యనిర్వహకవర్గ సమావేశం కృషిభవన్ లో జరిగింది. సమావేశంలో జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య మాట్లాడారు. ఐదు నెలలుగా పెన్షనర్లు, ఉద్యోగులు నుండి హెల్త్ స్కీమ్ ప్రీమియం మినహాయిస్తున్నప్పటికీ లబ్దిదారులకు ప్రకటించిన విధంగా హెల్త్ కార్డులు ఇవ్వటంలో, అస్వస్థత కు గురైన పెన్షనర్లు, ఉద్యోగులకు వైద్యం అందించటంలో ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందినదని ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య విమర్శించారు. హెల్త్ కార్డులలో సవరణ, మార్పులు, తొలగింపుల కు ఆప్షన్ ఇస్తే వేలాది పెన్షనర్ల కు హెల్త్ కార్డులు వస్తాయని, పెన్షనర్లకు ఈ సౌకర్యం కల్పించటానికి రాష్ట్ర అధికారులు అలసత్వం వహిస్తున్నారని పెన్షనర్ల నేత పుల్లయ్య పేర్కొన్నారు. 2024 మార్చి తరువాత



ఉద్యోగవిరమణ చేసిన పెన్షనర్ల బకాయిలు చెల్లింపులు లో విపరీత జాప్యం నివారించాలని,బకాయపడ్డ మూడువిడతల డిఆర్ మంజూరు చేయాలని, పిఆర్సి నివేదికను బహిర్గతం చేసి తక్షణం దానిని అమలు చేయాలని,అదే విధంగా 2024 తరువాత ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్లు ప్రతి నెలా డిఆర్ బిల్లులు ఉద్యోగ విరమణ చేసిన చోట చేయించడం చాలా కష్టతరమౌతున్నదని, డిఆర్ ఏరియర్ బిల్లులు ట్రజరీలో చేసే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని, పెన్షనర్ల కోసం ప్రత్యేక డైరెక్టరేటు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోను, అన్ని జిల్లా కేంద్రాలలో పెన్షనర్ల కోసంపెన్షనర్ల భవన్ లు నిర్మించాలని, డిసెంబర్ 17 పెన్షనర్ల దినోత్సవం జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించాలని ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పెన్షనర్ల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందన సరిగాలేదని రాష్ట్ర కార్యదర్శి వి మేరిఏసుపాదం విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్ పిలుపిచ్చారు. సమావేశంలో సంయుక్త అధ్యక్షులు కనపర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పెదమళ్ళ సత్యనారాయణ, కొలికొండ శరత్ బాబు, ఊడుగు వెంకటేశ్వర్లు,కెశ్యామ్ సుందర్,జిల్లా కార్యదర్శులు తాడి అంజలి, బోజెడ్ల కృష్ణ కుమారి, బెల్లం రాధాకృష్ణ మూర్తి, కనపర్తి నాగప్రసాద్, ఊడుగు సుధాకర్ రావు, పివిఆర్కేప్రసాదరావు, మహ్మద్ హుస్సేన్, చాపలమడుగు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో మాదకద్రవ్యాల (డ్రగ్స్) నిర్మూలనకు విస్తృత చర్యలు

- కలెక్టర్ దివాకర టిఎస్
- పటిష్ట నిఘా పెట్టాలి...
- శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- మాదక ద్రవ్యాల నిర్మూలనపై అధికారితో సమీక్షించిన కలెక్టర్

**ఖమ్మం, అక్టోబర్ 17(మనం బ్యూరో) :** జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా, వినియోగం, విక్రయాలను అరికట్టడానికి పోలీసు, ఎన్‌ఫోర్స్‌మెంట్, వైద్య–ఆరోగ్య, విద్య శాఖలు సమన్వయంతో కఠిన చర్య లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శనివారం కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి ఎన్‌కార్డ్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహిం చారు. సంబంధిత అధికారుల నివేదిక ఆధారంగా జిల్లా లోని పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యువత, విద్యార్థులు మాదక ద్ర వ్యాల వినియోగంతో చదువులో వెనుకబడి, భవిష్యత్తును కోల్పోతున్నారన్నారు. మత్తు కోసం డబ్బుకోసం నేరాలకు, దొంగతనాలకు పాల్పడే అవకాశం పెరుగు తుందని, కుటుంబాల్లో గొడవలు, మానసిక ఒత్తిడి, బం ధాలు దెబ్బతింటాయని అన్నారు. మంచి సమాజం కొం కు మాదక ద్రవ్యాల నిర్మూలనపై దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 55 గంజాయి/డ్రగ్స్ కేసులు నమోదు చేయగా, 137 మంది నిందితులను అరెస్టు చేశారన్నారు. ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు మార్గాలు, జిల్లాలోని అంతర్రాష్ట్ర రవాణా మార్గాలపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. కేసులలో మూలాలు, సరఫరాదారులు, కొనుగోలుదారులను పూర్తి స్థాయిలో గుర్తించి, ఎన్.డి.పి.ఎస్ చట్టం కింద కఠిన చర్యలు చేపట్టాలన్నారు. మెడికల్ కళాశాల వద్ద ప్రత్యేక పెట్రోలింగ్ చేపట్టాలన్నారు. స్కూల్స్ వద్ద చాక్లెట్ల అమ్మకాలపై నిఘా పెట్టాలని, తరచు దాడులు నిర్వహించాలని అన్నారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా జిల్లాలోని పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ఇప్పటివరకు 57 అవగాహన సదస్సులు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని విద్యాసంస్థల్లో యాంటీ-డ్రగ్ క్లబ్‌ల ఏర్పాటు,



నిర్వహణను నిర్బంధం చేయాలన్నారు. కళాశాలల నుండి హై స్కూల్ ల వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. డ్రగ్స్ బారిన పడిన వారికి కౌన్సెలింగ్, వైద్య చికిత్స, పునరావాసం కల్పించేందుకు జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ప్రత్యేక డీ–అడిక్షన్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా షెడ్యూల్డ్ మత్తు బిళ్ళలు, ప్రిస్క్రిప్షన్ మందులు విక్రయించే మెడికల్ షాపులపై డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలు, తల్లిదండ్రులు పూర్తి స్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా గురించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1908 కి సమాచారం అందించవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సమావేశంలో శిక్షణా సహాయ కలెక్టర్ పారస్ కుమార్, జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రామారావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం. ఫిరంగి, జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు దేవేందర్ రెడ్డి, అనిల్, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. జి. వీరన్న, పోలీస్ ఇన్స్పెక్టర్ వి. విజయ రాంకుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కరువు మండలాల జాబితాలో మూడు మండలాలను చేర్చాలి

**– వైరా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలి: సీపీఐ(ఎం)**



**వైరా, అక్టోబర్ 17 (మనం న్యూస్):** జిల్లా అధికార యంత్రాంగం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో ఏన్కూరు, కొణిజర్ల, వైరా మండలాలను చేర్చాలని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వైరాలోని బోడేపూడి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైరా నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. కరువు పరిస్థితులతో ఇబ్బందులు పడుతున్న రైతులకు నష్టపరిహారం అందించి, తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని నాయకులు కోరారు. కారేపల్లి, కామేపల్లి, ఏన్కూరు మండలాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. పోడు భూములకు హక్కు పత్రాలు కలిగిన గిరిజన రైతులు తీసుకున్న పంట రుణాలను ప్రభుత్వం మాఫీ చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో రాజకీయ పక్షపాతాన్ని విడనాడి, అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్లు మంజూరు చేయాలని సూచించారు. గ్రామపంచాయతీలకు రావాల్సిన నిధులను వెంటన విడుదల చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆదివారం ఏన్కూరు మండలానికి రానున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు సంబంధిత మంత్రులు వైరా నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుపల్లి కుటుంబరావు పాల్గొన్నారు.

# పిఆర్టీయు రాష్ట్ర కార్యదర్శిగా నిమ్మతోట జాన్

**– రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పాటి రామచంద్రయ్య ఎన్నిక**



**వైరా, అక్టోబర్ 17 (మనం న్యూస్):** పిఆర్టీయు రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో వైరా మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులకు కీలక పదవులు లభించాయి. నల్గొండలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో గొల్లపూడి పాఠశాలలో పనిచేస్తున్న నిమ్మతోట జాన్ రాష్ట్ర కార్యదర్శిగా, తాటిపూడి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న పాటి రామచంద్రయ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పిఆర్టీయు వైరా మండల అధ్యక్షుడు వెలిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ, పాటి రామచంద్రయ్య రెండు దశాబ్దాలకు పైగా మండల ప్రధాన కార్యదర్శిగా, ఎనిమిదేళ్లపాటు జిల్లా కార్యదర్శిగా పనిచేసి ప్రస్తుతం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్ని క కావడం సంతోషకరమన్నారు. సంఘం పట్ల అంకితభావంతో పనిచేస్తూ దాని బలోపేతానికి నిరంతరం కృషి చేసిన ఆయనకు రాష్ట్రస్థాయి పదవి దక్కడం అభినందనీయమని పేర్కొన్నారు. మండల ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగంలో చేరినప్పటి నుంచి నిమ్మతోట జాన్ పిఆర్టీయు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు సహకరిస్తూ, ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కావడం హర్షణీయమన్నారు. ఈ ఎన్నికల పట్ల పిఆర్టీయు జిల్లా కార్యవర్గ సభ్యులు జి. సుజాత, జి. భారతి, కారుమంచి దయాకర్ రావు, సీనియర్ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, చిలుకూరి ఐజాక్, గూడపాటి శ్రీనివాసరావు, సూర్యదేవర సురేష్, ముజీబ్, శ్రీనివాసరెడ్డి, యాకోబ్‌తో పాటు మండల కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# హక్కుల సాధనకు ఐక్య పోరాటాలు అవసరం

**– ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సలాం పిలుపు**



**వైరా, అక్టోబర్ 17 (మనం న్యూస్):** ముస్లిం మైనార్టీలు తమ హక్కుల సాధన కోసం పార్టీలకు అతీతంగా ఐక్యంగా పోరాడాలని తంజిమ్-ఏ-ఇన్సాఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సలాం పిలుపునిచ్చారు. హక్కుల కోసం గొంతు విప్పకపోతే అణచివేతకు గురయ్యే ప్రమాదం ఉందని అన్నారు.

శనివారం వైరాలోని సీపీఐ కార్యాలయంలో ఇన్సాఫ్ మండల కార్యదర్శి ఎస్కే షరీఫ్ అధ్యక్షతన నిర్వహించిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ముస్లిం మైనార్టీల విద్య, ఉపాధి, రిజర్వేషన్లు, సంక్షేమం కోసం ప్రభుత్వాలు తగిన నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. మైనార్టీ సంక్షేమ పథకాలు ప్రకటనలకే పరిమితమవుతున్నాయని ఆరోపించారు. వక్ఫ్, ఇనాం భూములు, ఈద్గాలు, శ్మశాన వాటికల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. మైనార్టీలకు ఇళ్ల స్థలాలు, గృహ వసతి కల్పించడంతో పాటు విద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ముస్లింల సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీ ఎన్నిక ఈ సమావేశంలో ఇన్సాఫ్ వైరా మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఎస్కే ఇబ్రహీం, కార్యదర్శిగా ఎస్కే జానీ, కోశాధికారిగా ఎస్కే యాకూబ్ అలీ, ఉపాధ్యక్షుడిగా ఎస్కే సుభానీ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు, షేక్ రహీం, మూటకొండ, కొండా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బల్లి పెద్ద వీరయ్యకు సర్పంచ్, సీపీఎం నాయకుల నివాళులు

**మధిర, అక్టోబర్ 17 (మనం న్యూస్):** చింతకాని మండలం తిరుమలాపురం గ్రామానికి చెందిన బల్లి పెద్ద వీరయ్య గత రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. వీరయ్య మృతి విషయం తెలుసుకున్న తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబుతో పాటు సీపీఎం మండల నాయకులు ఓబీనబోయిన అచ్చయ్య, పాతర్లపాడు ఉపసర్పంచ్ దారెల్లి సురేష్, మాజీ సీపీఎం ఉపసర్పంచ్ నెల్లూరి వెంకటేశ్వర్లు, సీపీఎం నాయకులు యడవల్లి వెంకటేశ్వర్లు, సామినేని కన్నయ్య, మాజీ వార్డ్ మెంబెర్ ఉసికల నారాయణ, కర్రి బాబు తదితరులు శనివారం ఉదయం మృతుడి నివాసానికి చేరుకున్నారు. వీరయ్య భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరయ్య మృతి పట్ల గ్రామ ప్రజలు, బంధువులు, పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

# వాసంశెట్టి అనసూర్యమ్మ కి నివాళులర్పించిన మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరావు, వైరా ఏసిపి సారంగపాణి



**మధిర, అక్టోబర్ 17 (మనం న్యూస్):** మధిర పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది వాస ంశెట్టి కోటేశ్వరరావు తల్లి వాసంశెట్టి అనసూయమ్మ పెద్దకర్మ కార్యక్రమానికి హాజరైనా మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరావు, వైరా ఏసిపి సారంగపాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోన ధని కుమార్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ అల్లాడి గోపాలరావు, కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు రంగ శ్రీనివాసరావు, తన్నీరు రామకృష్ణ, రామారావు, షేక్ జాకీర్ హుస్సేన్, కనకపూడి రాము, సాయి, చక్రి తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులలో అక్రమాలు, సిఎంఆర్ బియ్యం బకాయిలపై పౌరసరఫరాల శాఖ కఠిన చర్యలు..

**– జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్**

**– బియ్యం త్వరగా డెలివరీ చేయాలని మిల్లుల యజమానులకు ఆదేశం**

**– నిబంధనలు ఉల్లంఘించిన మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు**

**ఖమ్మం, అక్టోబర్ 17 (మనం న్యూస్):** రైస్ మిల్లులలో అక్రమాలు, సిఎంఆర్ బియ్యం బకాయిలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ (పౌరసరఫరాలు) ఆదేశాల మేరకు జిల్లాలోని పలు రైస్ మిల్లులపై విస్తృత తనిఖీలు చేపట్టినట్లు అన్నారు. నేలకొండపల్లి మండలంలోని రైస్ మిల్లులపై ఇటీవల వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా దుర్గాభవాని రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు, తనిఖీల్లో సీఎంఆర్ డెలివరీ చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నట్లు గుర్తించామన్నారు. వెంటనే స్పందించి, నిర్దేశిత గడువులోగా సీఎంఆర్ బియ్యాన్ని పూర్తిస్థాయిలో డెలివరీ చేయాలని మిల్లు యజమానిని కఠినంగా ఆదేశించామన్నారు. ఆదేశాలను పాటించని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు తెలిపారు. గత రెండు నెలల కాలంలో జిల్లాలోని 15 రైస్ మిల్లులపై విజిలెన్స్ విభాగానికి చెందిన అధికారులు దాడులు నిర్వహించారని, ఈ దాడుల్లో గుర్తించిన ధాన్యం కొరతకు సంబంధించి ఆయా మిల్లర్లకు నోటీసులు జారీ చేసినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి తెలిపారు. విజిలెన్స్ తనిఖీల ఆధారంగా మిల్లర్లు మొత్తం రూ. 64.63 కోట్లు చెల్లించాల్సి ఉండగా, ఇప్పటి వరకు రూ. 47.81 కోట్లు రికవరీ చేయడం జరిగిందని అన్నారు. మిగిలిన బాకీ పడిన మొత్తాన్ని చెల్లించని ఇద్దరు మిల్లర్లకు పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించకపోవడంతో, నిబంధనల ప్రకారం వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. సాధారణ క్షేత్రస్థాయి తనిఖీలలో స్టాక్ కొరత ఉన్నట్లు తేలడంతో మరో 3 మిల్లులపై నోటీసుల అనంతరం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని జిల్లా పౌరసరఫరాల అధికారి తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి వారం బుధవారం రోజున పౌరసరఫరాల కమిషనర్ పివియాప్ ద్వారా జిల్లాలోని రైస్ మిల్లులలో భౌతిక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ తనిఖీల విశ్వసనీయత కోసం కమిషనర్ కార్యాలయ ప్రత్యేక బృందం ద్వారా సూపర్ చెక్ కూడా చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో స్టాక్ వ్యత్యాసాలు లేదా కొరత ఉన్నట్లు తేలితే సదరు మిల్లులపై కఠిన చర్యలు ఉంటాయని పౌరసరఫరాల అధికారి ఆ ప్రకటనలో హెచ్చరించారు.

# పోలీస్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**ఖమ్మం, అక్టోబర్ 17 (మనం న్యూస్):** పోలీస్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో శనివారం పోలీ స్ పరేడ్ మైదానంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేడుకల సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆయన సతీమణి నిష్టాశర్మ గౌరమ్మకు పూజ చేసి ప్రారంభించారు. పోలీస్ కుటుంబాలు బతుకమ్మలను వివిధ రకాల పూలతో పేర్చి రంగు రంగుల బతుకమ్మలుగా సుందరంగా పేర్చారు. పెద్ద ఎత్తున బతుకమ్మలను మహిళలు తీసుకొచ్చి ఒకే చోట ఉంచి పాటలు పాడుతూ చప్పట్లను వేస్తూ, కోలాటాలు ఆడి ఆహ్లాదకర వాతావరణంలో ఆనందంగా జరుపుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో రావడంతో పరేడ్ గ్రౌండ్స్ కోలాహలంగా మారింది. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీలు సుశీల్ సింగ్, నర్సయ్య, అర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, నాగుల్ మీరా పాల్గొన్నారు.

# మండలంలోని అటవీ ప్రాంతాల్లో నాటుసారా బట్టీలు...?

## – ఎక్సైజ్ అధికారులు స్పందించి అరికట్టాలి అంటున్న మండల ప్రజలు.



**పినపాక, అక్టోబర్ 17 ( మనం న్యూస్) :** పినపాక మండల పరిధిలోని అటవీ ప్రాంతాల్లో నాటుసారా తయారీ జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అటవీ ప్రాంతాల్లో నాటుసారా బట్టీలు నిర్వహిస్తున్నారనే సమాచారంపై ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. నాటుసారా తయారీ, విక్రయాల వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు అటవీ ప్రాంతాల్లో సమగ్ర తనిఖీలు నిర్వహించి, నాటుసారా తయారీ కేంద్రాలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి, నాటుసారా తయారీని పూర్తిగా అరికట్టి, మండలంలో నాటుసారా రహిత వాతావరణం కల్పించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మౌలిక వసతులు కల్పించలేని రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. బిఆర్ఎస్ ఆరోపణ



**దుమ్ముగూడెం అక్టోబర్ (మనం న్యూస్) :** గ్రామీణ ప్రాంతాల్లో బతుకమ్మ వేడుకల కోసం తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలని బిఆర్ఎస్ మండల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం వివిధ గ్రామ పంచాయతీల్లో అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ కణితి రాముడు, కో-కన్వీనర్ ఎండీ జానీ పాషా మాట్లాడుతూ.. పంచాయతీలకు నిధులు రాక గ్రామాలు సమస్యలతో అల్లాడుతున్నాయని, గత ప్రభుత్వం బతుకమ్మను ఎంతో వైభవంగా నిర్వహిస్తే, ప్రస్తుత ప్రభుత్వం కనీస వసతులు కూడా కల్పించలేకపోతోందని విమర్శించారు. బతుకమ్మ ఘాట్ల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, మురుగు కాలువలు శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లాలని, తాగునీరు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ బొల్లి వెంకటరావు, సర్పంచ్‌లు గుండి రవి, శీలం కమల, నాయకులు శీలం చలపతి, మడకం భూపతిరావు, వాగే కృష్ణ, జిలకర గంగరాజు, జన్నూరి జయసింహ, తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ గ్యాస్ ఏజెన్సీలో వివాదం....

## – ఉద్యోగి లేఖ కలకలం

## – తప్పుడు ఆరోపణలతో వేధిస్తున్నారంటూ ఆవేదన

## – నిజాయితీగా పనిచేస్తున్నందుకు కుట్ర పన్నారని ఆరోపణ



**భద్రాచలం, అక్టోబర్ 17 (మనం న్యూస్ ):** పాల్వంచ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగి రాసినట్లుగా భావిస్తున్న ఒక లేఖ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తనపై కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు మోపుతూ తీవ్ర మానసిక క్షోభకు గురిచేస్తున్నారని బాధితుడు ఆ లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. లేఖలో పేర్కొన్న వివరాల ప్రకారం.. కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న రజిత అనే మహిళ, వినియోగదారుల నుంచి అదనంగా డబ్బులు వసూలు చేసుకునే అవకాశం ఇవ్వాలంటూ తనపై ఒత్తిడి తెచ్చినట్లు బాధితుడు పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించేందుకు తాను నిరాకరించడంతో, ఆమె తన భర్త నాయని రాజేష్‌తో పాటు మరికొందరిని కార్యాలయానికి రప్పించి సిబ్బంది, డెలివరీ బాయ్స్ సమక్షంలో దూషించి బెదిరింపులకు పాల్పడినట్లు తెలిపారు. అంతేకాకుండా, తనపై కక్ష సాధింపు చర్యగా జిల్లా కలెక్టర్‌కు లైంగిక వేధింపులంటూ ,తప్పుడు ఫిర్యాదు చేశారని, దీనిపై అంతర్గత విచారణ కమిటీ విచారణ కూడా చేపట్టిందని వివరించారు. ఈ వ్యవహారంపై సంబంధిత ఉన్నతాధికారులు, పోలీసు యంత్రాంగం సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెలికితీయాలని స్థానికులు కోరుతున్నారు.

# గిరిజన యువకుడి హత్య కేసులో సమగ్ర దర్యాప్తు జరపాలి.

## – నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి..

### – ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల ప్రాణాలకు రక్షణ కల్పించాలి.. ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ డిమాండ్



**కరకగూడెం, అక్టోబర్ 17(మనం న్యూస్):** కరకగూడెం మండలం కలువల నాగారం గ్రామానికి చెందిన గిరిజన యువకుడు బాదావత్ రవిచంద్ర హత్య కేసులో నిష్పక్షపాతంగా, సమగ్రంగా దర్యాప్తు జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఎస్టీ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర సమన్వయకర్త రాజేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మణుగూరు డీఎస్పీకి ఎల్‌హెచ్‌పీఎస్ బృందం మెమోరాండం అందజేసింది. అక్టోబర్ 11వ తేదీ రాత్రి 9.45 గంటల సమయంలో బాదావత్ రవిచంద్ర (27) దారుణ హత్యకు గురయ్యాడని, ఈ ఘటనపై కరకగూడెం పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నంబర్ 112/2026 కింద కేసు నమోదైందని మెమోరాండంలో పేర్కొన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా పేర్కొన్న మహమ్మద్ ఇమ్రాన్‌ను ఇప్పటికే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. హత్యకు మరికొందరు సహకరించారనే అనుమానాలు ఉన్నందున, ఆ కోణంలోనూ సమగ్ర విచారణ జరిపించాలని రాజేష్ నాయక్ కోరారు. అనుమానితులుగా పేర్కొన్న అహ్మద్, ఎస్కే రహమత్, ఎస్కే రియాజ్ పాత్రపై ఆధారాల ఆధారంగా దర్యాప్తు జరిపి, నేరం రుజువైతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బాధితుడు గిరిజన సామాజిక వర్గానికి చెందినవాడు కావడంతో, వర్తించే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీల నిరోధక చట్టంలోని నిబంధనలను కూడా పరిశీలించి అమలు చేయాలని కోరారు.

**సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టాలి..**

హత్య జరిగిన రోజు మృతుడు రవిచంద్ర, నిందితుడు మహమ్మద్ ఇమ్రాన్‌ల ఫోన్ కాల్ రికార్డులు, వారు ఎవరెవరితో మాట్లాడారు, ఎవరిని కలిశారు అనే వివరాలను సేకరించి పరిశీలించాలని మెమోరాండంలో కోరారు. సంఘటన స్థలంలో సీసీటీవీ కెమెరాలు ఉంటే వాటి దృశ్యాలను పరిశీలించాలని, అందుబాటులో ఉన్న చట్టబద్ధమైన సాంకేతిక ఆధారాల సహాయంతో సంఘటనకు సంబంధించిన వాస్తవాలను వెలికితీయాలని విజ్ఞప్తి చేశారు. సంఘటన జరిగిన సమయంలో సెల్‌ఫోన్ టవర్ వివరాలు, సంబంధిత ఫోన్ నంబర్ల స్థానం వంటి సమాచారాన్ని చట్టపరమైన విధానాల్లో సేకరించి దర్యాప్తు చేయాలని పేర్కొన్నారు. బాధిత తల్లికి పరిహారం అందించాలి. రవిచంద్ర తల్లి బాదావత్ విజయ (42) తన ఏకైక కుమారుడిని కోల్పోయి తీవ్ర దుఃఖంలో ఉందని, ఆమెకు కుటుంబ పోషణకు అండగా నిలిచేవారు ఎవరూ లేరని రాజేష్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితురాలి దీనస్థితి, మనోవేదనను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం నుంచి నిబంధనల ప్రకారం తగిన పరిహారం అందించాలని కోరారు. ఆమెకు అవసరమైన సహాయ సహకారాలు కల్పించి, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం ద్వారా బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, రాజ్యాంగం, చట్టాలు కల్పించిన హక్కులకు అనుగుణంగా బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ మహిళా అధ్యక్షురాలు సుజాత భాయ్, రాందాస్ నాయక్, మంజుల భాయ్, అర్జున్ నాయక్, సాగర్ నాయక్ తదితరులు, మృతుడి తల్లి విజయ్ బాయ్ పాల్గొన్నారు.

# జానంపేట శివారులో తాగునీటి కష్టాలు....!

## -- సుమారు 70 కుటుంబాలకు తప్పని మంచినీటి ఇబ్బందులు.

## -- పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేత.



**పినపాక, అక్టోబర్ 17( మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం,జానంపేట గ్రామంలో మంచినీటి సౌకర్యం కోసం పబ్లిక్ నల్లాలు ఏర్పాటు చేస్తున్న తరుణంలో, జానంపేట శివారు ప్రాంతంలోని కొత్తగుంపు బార్డర్ వరకు నివసిస్తున్న సుమారు 60 నుంచి 70 కుటుంబాలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రాంతంలో మంచినీటి సమస్యను గుర్తించి పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శి షేక్ ఖాజా హుస్సేన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధర్మరాజుల శంకర్ మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే కుటుంబాలు, రోజంతా కష్టపడి ఇంటికి చేరిన తర్వాత కూడా తాగునీటి కోసం అవస్థలు పడాల్సి వస్తోందని తెలిపారు. దూర ప్రాంతాలకు వెళ్లి మంచినీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వివరించారు. పంచాయతీ పరిధిలో పబ్లిక్ నల్లాలు ఏర్పాటు చేస్తున్నప్పుడు తమ ప్రాంతాన్ని కూడా గుర్తించి తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేదరమెట్ల శ్రీనివాసరావు, గట్టి కుమార్ పాల్గొన్నారు.

# సరస్వతీ దేవిగా అమ్మవారి అలంకరణ...చిన్నారులతో సరస్వతీ పూజలు




**ఖమ్మం, అక్టోబర్ 17( మనం న్యూస్) :** ఖమ్మం నగరంలోనిశ్ర క్రవరపేటలో శ్రీనిమిషాంబికా దేవి ఆలయంలోశరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో నిర్వహిస్తారు. ఈ 9 రోజులు ఆలయ పరిసరాలన్నీ విద్యుత్ దీపాలు, రంగురంగుల పుష్పాలతో శోభాయమానంగా జరుగుతాయి. .శరన్నవరాత్రిలో భాగంగా శనివారం నిమిషాంబికాదేవి ఆలయంలో సరస్వతీ దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 500 మంది చిన్నారులతో సరస్వతీ దేవి పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విద్యకు అధిదేవత అయిన సరస్వతీ దేవిని పూజించడం ద్వారా చిన్నారులకు విద్యాబుద్ధులు, జ్ఞానం, విజ్ఞానం కలగాలని ఆలయ ఛైర్మన్ నామేపల్లి మోహన్ రావు ఆకాంక్షించారు. చిన్నారులు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ అర్చకులు రామ చంద్రమూర్తి భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. మహిళా భక్తులు ఆధ్వర్యంలో జరుగుతున్న దసరా ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి.

# ఇల్లందులపాడు కాళీమాత కాలనీలో అక్టోబర్ 18న ఘనంగా బతుకమ్మ పోటీలు

**– విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు!**

**– 1వ, 2వ వార్డుల మహిళలకు మాత్రమే పోటీల్లో పాల్గొనే అవకాశం..**




**ఇల్లందు, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** ఇల్లందుమున్సిపాలిటీ పరిధిలోని, రెండో వార్డు ఇల్లందులపాడు కాళీమాత, ఆలయం, ఎదుట ఈ నెల 18వ తేదీన బతుకమ్మ పండుగ సందర్భంగా ఘనంగా బతుకమ్మ పోటీలు, సంబరాలు నిర్వహించనున్నారు.స్థానిక యువత, పెద్దల ఆధ్వర్యంలో, ఈ కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నారు.ఇల్లందు ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్, కోరం కనకయ్య, సహకారంతో, ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్, దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, నాయకత్వంలో ఈవేడుకలునిర్వహించనున్నాం. బతుకమ్మ,పోటీల్లో,విజేతలకు ప్రత్యేక బహుమతులుపోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు ఆకర్షణీయమైన బహుమతులుఅందజేయనున్నారు.మొదటి బహుమతి: డ్రెస్సింగ్ టేబుల్, రెండో బహుమతి: మిక్సర్ గ్రైండర్, మూడో బహుమతి: పట్టు చీరఈ బహుమతులను స్థానికులు అందే భరత్, అందించే ఆర్థిక సహాయంతో, కొనుగోలు చేసి, ఆయన చేతుల మీదుగావిజేతలకుఅందజేయనున్నారు.1వ, 2వ వార్డుల మహిళలకు మాత్రమే అవకాశం ఈ నెల 18న నిర్వహించే బతుకమ్మ పోటీల్లో, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు, 2వ వార్డులకు చెందిన మహిళలు మాత్రమే పాల్గొనాలి.ఈ రెండు వార్డుల మహిళల్లో పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మాత్రమే బహుమతులు అందజేయబడతాయి.విజేతల ఎంపికకుప్రత్యేకకమిటీబహుమతుల విజేతలను ఎంపిక చేసేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటుచేయనున్నారు. ఈ కమిటీలోమున్సిపల్,చైర్‌పర్సన్ , ఇతర పెద్దలు, ప్రభుత్వ అధికారుల సతీమణులు సభ్యులుగా వ్యవహరిస్తారు. 1వ, 2వ వార్డులకు చెందిన సాధారణ వ్యక్తులకు ఈ ఎంపిక కమిటీలో స్థానం ఉండదు. విజేతలఎంపికనుప్రత్యేకకమిటీద్వారానిర్వహించనున్నారు .మహిళలు పెద్ద సంఖ్యలో, ఉత్సాహంగా పాల్గొని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయా లకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతోజరుపుకోవాలని నిర్వాహకులు కోరారు.మహిళల ఐక్యతను చాటుతూ, ఈ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పేద కుటుంబాలకు అండగా ప్రజా ప్రభుత్వం..

**వైద్య చికిత్స కోసం రూ.5 లక్షల ఎల్ఓసీ అందజేత**



**మణుగూరు, అక్టోబర్ 17(మనం న్యూస్):** పేద, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుస్తూ, అవసరమైన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు తన వంతు సహకారం అందిస్తున్నారు. ఇందులో భాగంగా అశ్వాపురం మండలం, అశ్వాపురం గ్రామానికి చెందిన రాంపూడి నాగమణికి వైద్య చికిత్స నిమిత్తం రూ.5 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పేద ప్రజలకు అండగా నిలవడం, ఆపద సమయంలో వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఎవరికీ వైద్య చికిత్సకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో అర్హులైన వారికి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పేద కుటుంబాలకు వైద్యపరమైన ఆర్థిక భరోసా కల్పించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని, అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఇల్లందు మండల పరిషత్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు.

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కోరం**



**ఇల్లందు, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** ఇల్లందు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో ధన్సింగ్ ఆధ్వర్యంలో కార్యాలయ మహిళా సిబ్బంది తోపాటు గ్రామీణ ప్రాంతంలోని మహిళా సర్పంచులు పాల్గొని మండల పరిషత్ కార్యాలయంలో బతుకమ్మ ,సంబరాల నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని మహిళా మణులతో బతుకమ్మ వేడుకల్లో చిందేశారు మహిళా అమలులను ఉత్తేజ పరుస్తూ ఎమ్మెల్యే కొరం కనకయ్య వారితోపాటు చిందేశారు కార్యాలయంలోని సిబ్బంది ఎమ్మెల్యేతో చిందేసి ఆనంద ఉత్సవాల నడుమ బతుకమ్మ వేడుకలను సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని సర్పంచులు ఇల్లందు మండల పరిషత్తు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణం వందే జగద్గురుం కోలాట బృందానికి జాతీయ పురస్కారం

**– సారపాక కోలాట కళాకారులకు అరుదైన గౌరవం గురువు తోకల రమేష్‌కు అభినందనల వెల్లువ**



**బూర్గంపహాడ్ అక్టోబర్ 17 (మనం న్యూస్ ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాక ప్రాంతానికి చెందిన ప్రముఖ శ్రీకృష్ణం వందే జగద్గురుం కోలాట బృందం' జాతీయ స్థాయిలో విశిష్ట గుర్తింపు పొందింది. భారతీయ సంప్రదాయ జానపద కళ అయిన కోలాటానికి విశేష సేవలందిస్తూ, కళా వైభవాన్ని నలుదిశలా చాటుతున్న ఈ బృందానికి "భారతీయ కోలాట కళా రత్న జాతీయ పురస్కారం" -- 2026 ప్రకటించారు.

బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నవంబర్ 15న న్యూఢిల్లీలో జరగనున్న ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. దీనికి సంబంధించిన ఎంపిక పత్రాలను నిన్న హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ కార్యాలయంలో, అకాడమీ అంతర్జాతీయ అధ్యక్షులు శ్రీ నల్ల రాధాకృష్ణ చేతులమీదుగా బృంద సభ్యులు అందుకున్నారు.

**కోలాట కళకు దక్కిన జాతీయ గుర్తింపు**

తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు మరియు జానపద కళలకు కోలాటం ఒక మకుటాయమానమైన ప్రతీకగా నిలుస్తోంది. తరతరాలుగా వస్తున్న ఈ ప్రాచీన కళను నేటి సమాజానికి, యువతకు చేరువ చేయడంతో పాటు, మహిళా కళాకారులను విశేషంగా ప్రోత్సహిస్తూ ఈ బృందం ప్రదర్శనలు ఇస్తోంది. సంస్కృతికా పరిరక్షణకు శ్రీకృష్ణం వందే జగద్గురుం కోలాట బృందం అందిస్తున్న సేవలకు గానూ ఈ జాతీయ పురస్కారం తగిన గుర్తింపుగా నిలిచింది.

**గురువు తోకల రమేష్ మార్గదర్శకత్వంలో మహోజ్వల ప్రస్థానం**

ఈ బృంద విజయాల వెనుక గురువు తోకల రమేష్ పాత్ర అత్యంత కీలకమైనది. కోలాట కళపై అపారమైన అభిరుచి, అంకితభావం, క్రమశిక్షణతో ఆయన కళాకారులకు నైపుణ్యంతో కూడిన శిక్షణ ఇస్తున్నారు. సంప్రదాయ కళను భవిష్యత్ తరాలకు అందించడమే ధ్యేయంగా, స్థానిక కళాకారులలోని ప్రతిభను వెలికితీస్తూ బృందాన్ని జాతీయ వేదికల వైపు నడిపించడంలో ఆయన కృషి అభినందనీయం.

**కళాభిమానుల హర్షం**

దేశ రాజధాని న్యూఢిల్లీ వేదికగా సారపాక బృందం ఈ జాతీయ పురస్కారాన్ని అందుకోనుండటంతో సారపాకతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కళాభిమానులు, ప్రజలు తీవ్ర ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ పురస్కారం స్థానిక జానపద కళాకారులకు ఎంతో స్ఫూర్తినిస్తుందని, కోలాట కళకు మరింత ప్రాచుర్యం కల్పిస్తుందని పలువురు విశ్వాసం వ్యక్తం చేశారు.సంప్రదాయ కళకు గౌరవం... కళాకారుల ప్రతిభకు గుర్తింపు... కోలాట కళా వైభవానికి జాతీయ వేదికపై లభించిన ఈ గౌరవం పట్ల శ్రీకృష్ణం వందే జగద్గురుం కోలాట బృందానికి మరియు గురువు తోకల రమేష్‌కు పలువురు ప్రముఖులు, కళాకారులు, అభిమానులు ఘనంగా అభినందనలు తెలియజేస్తున్నారు.

# సారపాక సమస్యలు పరిష్కరించాలి

**– పంచాయతీ ఈవోకు బీఆర్ఎస్ నాయకుల వినతిపత్రం**

**– బతుకమ్మ పండుగ వేళ పారిశుద్ధ్యం, వీధి దీపాల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి**



**బూర్గంపహాడ్ అక్టోబర్ 17 (మనం న్యూస్ ) :** సారపాక గ్రామంలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించి, ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ బీఆర్ఎస్ సారపాక టౌన్ అధ్యక్షుడు కొనకంచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు గ్రామపంచాయతీ ఈవో గుగులోతు రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, తాగునీటి సరఫరాలో ఇబ్బందులను తొలగించాలని నాయకులు కోరారు. మురుగు కాలువల శుభ్రత, చెత్త తొలగింపు, దోమల నివారణ చర్యలు చేపట్టడంతో పాటు అంతర్గత రహదారులకు మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ్య నిర్వహణలో లోపాల కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కోరారు.ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వంతో పాటు సంబంధిత అధికారుల బాధ్యతని నాయకులు పేర్కొన్నారు. ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, అవసరమైన నిధులు కేటాయించి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కేవలం హామీలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**బతుకమ్మ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

ప్రస్తుతం బతుకమ్మ పండుగ నేపథ్యంలో గ్రామంలోని బతుకమ్మ గద్దెల పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. గద్దెల వద్ద చెత్త తొలగింపు, మురుగు కాలువల శుభ్రత, వీధి దీపాలు, విద్యుత్ లైటింగ్ ఏర్పాట్లు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు, యువతులు, గ్రామ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగ వేడుకల్లో పాల్గొనేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు.పండుగ సమయంలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా పంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలతో పాటు బతుకమ్మ పండుగ ఏర్పాట్లను ప్రాధాన్యతగా తీసుకొని తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని వినతిపత్రం ద్వారా కోరారు.

**కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు**

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సారపాక టౌన్ అధ్యక్షుడు కొనకంచి శ్రీనివాసరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, కనకా చారి, భూక్య శ్రీను, దారం కృష్ణారెడ్డి, ఆంజనేయులు, కర్రీ నాగేశ్వరరావు, పంగి సురేష్, మోహన్, గుల్ మహమ్మద్, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## శివలింగాపురంలో పట్టభద్రుల ఓటు నమోదు శిబిరం

**– రేగా కాంతారావు ఆదేశాలతో ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించిన బీఆర్ఎస్ శ్రేణులు**



**మణుగూరు, అక్టోబర్ 17(మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురం వార్డులో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పట్టభద్రుల ఓటరు నమోదు శిబిరాన్ని నిర్వహించారు.త్వరలో జరగనున్న ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్, ఇతర వెనుకబడిన తరగతుల నాయకులు రామకోటి, మండల యువజన అధ్యక్షులు బోశెట్టి రవిప్రసాద్, సామాజిక మాధ్యమాల ప్రతినిధి బానోత్ అనూష, తురక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యం

**కెఎంసీ కార్మికులకు డా. కె.వి. నారాయణ దంపతుల ఘన సత్కారం**





**ఖమ్మం, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి. ఎండైనా, వానైనా, పండుగైనా, సెలవు దినమైనా ప్రజల కోసం నిరంతరం శ్రమించే వారు నిజమైన సేవామూర్తులు. వారు అందిస్తున్న సేవలు కేవలం విధి నిర్వహణ మాత్రమే కాదు, సమాజ ఆరోగ్యానికి, పరిశుభ్రతకు చేస్తున్న మహోన్నత సేవ. ఈ సందర్భంగా విద్యానగర్ 1వ డివిజన్‌లో డా. కె.వి. నారాయణ దంపతులు కే ఎంసీ పారిశుద్ధ్య కార్మికుల కాళ్లు కడిగి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారి నిస్వార్థ సేవలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, కార్మికుల కృషిని అభినందించారు. ప్రజలు ఆరోగ్యంగా, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలంటే పారిశుద్ధ్య కార్మికుల కృషి ఎంతో అవసరం. వారి శ్రమను గుర్తించి గౌరవించడం, వారికి తగిన ప్రోత్సాహం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత. సమాజం సురక్షితంగా, ఆరోగ్యంగా ఉండటానికి తెర వెనుక నిరంతరం కష్టపడుతున్న ఈ కార్మికుల సేవలను మనమందరం అభినందించాలి. "పరిశుభ్రమైన సమాజ నిర్మాణంలో కార్మికులే నిజమైన శ్రమవీరులు. వారి సేవలకు వెలకట్టలేం; వారి కృషికి మన హృదయపూర్వక గౌరవం ఎప్పటికీ ఉండాలి." కెఎంసీ కార్మికుల సేవలను గుర్తించి, వారి కాళ్లు కడిగి శాలువాలతో సత్కరించిన డా. కె.వి. నారాయణ దంపతుల కార్యక్రమం సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

# ఐక్యతతోనే కమ్యూనిస్టుల బలోపేతం

- ఎర్రజెండాలతోనే ప్రజలకు రక్ష
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
- కమ్యూనిస్టు సిద్ధాంతాల వైపు యువత: తమ్మినేని వీరభద్రం
- ప్రజా ఉద్యమాల నిర్మాణమే అమరులకు నిజమైన నివాళి
- కర్నాటి కృష్ణయ్య సంస్మరణ సభలో వామపక్ష నేతలు





**నేలకొండపల్లి, అక్టోబర్ 17(మనం న్యూస్) :** కమ్యూనిస్టులు ఐక్య కార్యాచరణతో ప్రజల ముందుకు వచ్చినప్పుడే ఉద్యమం బలోపేతం కావడంతో పాటు రాజకీయ అధికారం సాధ్యమవుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. విడివిడిగా పనిచేయడం వల్ల ఆశించిన ఫలితాలు సాధించలేకపోతున్నామని, ప్రజా సమస్యలపై ఐక్యంగా పోరాడుతూ ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని పిలుపునిచ్చారు. సీపీఐ నాయకుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే కర్నాటి కృష్ణయ్య 28వ వర్ధంతి సభ శనివారం నేలకొండపల్లిలోని స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద నిర్వహించారు. సభకు ముందు సీపీఐ, సీపీఎం, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు, కార్యకర్తలు కర్నాటి కృష్ణయ్య స్మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. దండి సురేష్ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని అన్నారు. దేశం ప్రస్తుతం సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోందని, బూర్జువా పార్టీలు చేయలేని పనులను కమ్యూనిస్టులు చేయగలరన్న విశ్వాసం ప్రజల్లో పెరుగుతోందని పేర్కొన్నారు. ఇటీవల ఆర్టీసీ ఎన్నికల్లో కమ్యూనిస్టులు సాధించిన విజయమే ఇందుకు నిదర్శనమని గుర్తుచేశారు. కమ్యూనిస్టు ఉద్యమం బలోపేతం కావాలంటే ఐక్యత అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలమయ్యారని, ప్రధాని మోదీ పాలన ప్రజల కోసం కాకుండా సంపన్నుల ప్రయోజనాల కోసమే సాగుతోందని విమర్శించారు. దేశంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని, ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోని పరిస్థితుల్లో పోరాటమే మార్గమని తెలిపారు.

**కర్నాటి కృష్ణయ్య కీలక పాత్ర: పోటు రంగారావు**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతో పాటు ఆనాటి ఆంధ్ర మహాసభ ఉద్యమాల్లోనూ కర్నాటి కృష్ణయ్య కీలక పాత్ర పోషించారని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు తెలిపారు. సాయుధ పోరాటంలో ఎన్నో చిరస్మరణీయ ఘట్టాలు ఉన్నాయని, నిజాం పాలనను అంతం చేసేందుకు ఎందరో యోధులు అపార త్యాగాలు చేశారని పేర్కొన్నారు. అలాంటి పోరాట యోధుల్లో కర్నాటి కృష్ణయ్య ఒకరని కొనియాడారు. నాటి ప్రజా ఉద్యమాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకుని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడం, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడటమే అమరులకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ సభలో సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు, సీపీఐ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భానుప్రసాద్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బత్తినేని నీరజ, ఏపూరి లతాదేవి, మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి సీవై పుల్లయ్య, సీపీఐ జిల్లా నాయకుడు కనకబండి సీతారాములు, సీపీఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్‌తో పాటు వివిధ పార్టీల నాయకులు రామారావు, గుడవర్తి నాగేశ్వరరావు, కేవీ రెడ్డి, పగిడికత్తుల రాందాస్ పాల్గొన్నారు.

# చంద్రుతండా రైతుల విద్యుత్ సమస్యకు పరిష్కారం

- రైతుల విజ్ఞప్తికి స్పందించి 100 కేవీ నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి చొరవతో రైతులకు ఊరట



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలంలోని చంద్రుతండా సమీపంలో విద్యుత్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఎట్టకేలకు ఊరట లభించింది. విద్యుత్ సరఫరాలో అంతరాయాల కారణంగా వ్యవసాయ పనులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు తమ సమస్యను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. రైతుల విజ్ఞప్తిపై తక్షణమే స్పందించిన నరేష్ రెడ్డి సంబంధిత విద్యుత్ అధికారులతో మాట్లాడి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 100 కేవీ సామర్థ్యం గల నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను హుటాహుటిన ఏర్పాటు చేయించారు. దీంతో విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించడంతో స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక రైతుల ఆధ్వర్యంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను రామసహాయం నరేష్ రెడ్డి ప్రారంభించారు. రైతుల సమస్యలను గుర్తించి, తక్షణమే స్పందించి పరిష్కారానికి కృషి చేసిన ఆయనకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడి కోక్య నాయక్, ఏఈ షేక్ మునీర్ పాషా గడ్డంనరేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ బోడ భారతి చంద్రు నాయక్ హీరోలు సర్పంచ్ గుమ్మడి దేవ బిక్షం మండల కాంగ్రెస్ నాయకులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి రామ్ రెడ్డి రవి బోడ మోహన్ బోడ నారాయణ భాను వీర కుమార్ బానోత్ నగేష్ వేల్పుల మహేష్ లైన్మెన్ ప్రసాద్ బోడ లాలు బోడ రాందాస్ పాటు పలువురు రైతులు పాల్గొన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరా మెరుగుపడేలా చొరవ చూపడం పట్ల స్థానిక రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# నిర్ణీత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓలు), సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు (ఏఈఆర్ఓలు), ఎన్నికల విభాగం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, ఏఈఆర్ఓలు తమ పరిధిలోని బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), సూపర్‌వైజర్లతో సమన్వయం చేసుకుంటూ ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేందుకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని, ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా కొనసాగేందుకు సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీని ప్రామాణికంగా తీసుకుని 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని, అనర్హుల వివరాలు జాబితాలో లేకుండా ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏఈఆర్ఓలు, సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి అధికారుల సమన్వయంతో ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఓటర్ల నుంచి సేకరించిన ధ్రువపత్రాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, తదనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించి, ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, పరిష్కార ప్రక్రియను చేపడుతున్నట్లు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా, ఓటరు జాబితాలో వివరాల సవరణలు నిబంధనల ప్రకారం జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే పండుగ బతుకమ్మ

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 17 ( మనంప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో శనివారం బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. గ్రామీణాభివృద్ధి శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ శాఖ, మున్సిపాలిటీలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, మెప్మా, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళా అధికారులు, ఉద్యోగులు బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ, కోలాటాలతో సందడి చేశారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వేడుకలు పండుగ వాతావరణాన్ని నింపాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రకృతిని, పూలను, మహిళలను గౌరవించే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు . మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగ విధుల ఒత్తిడి నుంచి ఉపశమనం పొందడంతో పాటు, పరస్పర స్నేహభావం, ఐక్యతను పెంపొందించేందుకు ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. పండుగ రోజుల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా యంత్రాంగం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతి, జిల్లా పంచాయతీ అధికారి అనూష, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట పుల్లయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

